Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 85 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ బుధవారం 26-3-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్లగా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9398191920.

# రేసులో ఉన్నదెవరు..?

## ఆ నలుగురు ఎవరు..?

## కేబినెట్ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్..



**ఎప్పుడెప్పుడా అని ఆశావహులు ఎదురుచూస్తోన్న తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహుర్తం దగ్గరపడింది. ఉగాది కానుకగా తెలంగాణ మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నాలుగు మంత్రి పదవులు, డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ పదవుల భర్తీకి ఆమోద ముద్ర పడింది. ఐతే కేబినెట్‌లో రెండు బెర్త్‌లను పెండింగ్‌లో పెట్టాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది.**

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్, కేసీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో తెలంగాణ సీఎం, కాంగ్రెస్ కీలక నేతలతో ఢిల్లీలో సోమవారం సుదీర్ఘ సమావేశం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్.. అధిష్టానంతో భేటీ అయ్యారు. తెలంగాణలో ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరించారు. పార్టీ బలోపేతంపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. అన్ని విషయాలతో పాటు కేబినెట్ విస్తరణపై కూడా చర్చ జరిగిందని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు.మార్పు నినాదంతో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టి ఏడాదిన్నరయింది. అదిగో ఇదిగో అంటూ కేబినెట్ విస్తరణ ఆశవహులను ఊరిస్తూనే ఉంది. ప్రస్తుతం సీఎం సహా 12 మంత్రులు వున్నారు. లెక్క ప్రకారం కేబినెట్‌లో మరో ఆరుగురికి చోటు వుంటుంది. రెండు పెండింగ్‌లో పెట్టాలనే నిర్ణయం జరిగినట్టు చర్చజరుగుతోంది.ఆ లెక్కన మంత్రి పదవి దక్కనున్న ఆ నలుగురు ఎవరన్నది ఆసక్తికరంగా మారిందిప్పుడు. సామాజిక సమీకరణాల ప్రకారం ఎస్టీ లంబాడకోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్ తన ఆవాజ్ విన్పించడం సహా సీనియర్ నేత జానారెడ్డి అండదండలతో గట్టిగా ప్రయత్నాలు చేశారనేది టాక్..అల్రెడీ నల్లగొండ జిల్లా నుంచి కేబినెట్‌లో రెడ్డి సామాజిక వర్గం నుంచి ఇద్దరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

ఫిర్‌బీ తనకు చాన్స్ పక్కా అనే ధీమాతో ఉన్నారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మరోవైపు వివేక్ వెంకటస్వామి, పెద్దల సభ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతికి అవకాశం వుండొచ్చనే ప్రచారం తెరపైకి రానే వచ్చింది. ప్రొఫెసర్ కోదండరామ్ పేరు కూడా పరిశీలనలో ఉందనే ప్రచారం జరిగింది. ఇక మంత్రి పదవి లేకపోవడం వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరుగుతుందంటూ తనకు కేబినెట్‌లో చోటివ్వాలని చెప్పకనే చెప్పారు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి .తనకు చాన్స్ ఇవ్వకపోతే రాజీనామా చేస్తానంటూ అలకాస్త్రం కూడా ప్రయోగించారు.. ఇక మైనార్టీ కోటా నుంచి కూడా కాంపిటేషన్ ఎక్కువగానే ఉంది.లైన్‌లో అలా ఎందరో ఆశవహులు ఉన్నారు.

మరి వారిలో కేబినెట్ బెర్త్ చేజిక్కించుకునే ఆ నలుగురు ఎవరు? ఉగాది తెలంగాణ కేబినెట్ విస్తరణ ఖాయమనే సంకేతాలయితే వచ్చేశాయి. మరోవైపు ఏప్రిల్ 8,9న గుజరాత్‌లో జరిగే ఏఐసీసీ సమావేశాల కోసం రణదీప్ సూర్జేవాల నేతృత్వంలో 15 మందితో కమిటీ నియమించారు. అందులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు చోటు దక్కింది. మరి ఉగాది వేళ మంత్రిగిరికి సంబంధించి తీపి కబురు ఎవరికి? టఫ్ కాంపిటేషన్ నేపథ్యంలో రాజపూజ్యం-అవమానాలు.. అసంతృప్తులు ఏ రేంజ్‌లో ఉంటాయోననే దానిపై కాంగ్రెస్ పార్టీలో చర్చ మొదలైంది.

# నిర్ణయం స్పీకర్‌దే



**-ఎంఎల్ఎల ఫిరాయింపుపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**

**గతంలో ఉన్నత ధర్మాసనాల తీర్పులను ఎలా తిరిగి రాయగలమని ప్రశ్న పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం పూర్తి అయిందంటూ దెప్పిపొడుపు**

**-తదుపరి విచారణ ఏప్రిల్ 2 వ తేదీకి వాయిదా**

హైదరాబాద్ : పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంలో స్పీకర్ నిర్ణయాన్ని కాదని ముందుకు వెళ్లలేమంటూ సుప్రీంకోర్టు ధర్మాస నం స్పష్టం చేసింది. ఈ అంశంలో ఉన్నత ధర్మాసనాల తీర్పులను మేము ఎలా తిరిగి రాయగలం? అని సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తెలంగాణలో బీఆర్ఎ స్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయించడం పై అనర్హత వేటు వేయాలని దాఖలైన పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టు లో జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం %-% విచారణ చేపట్టింది. తదుపరి విచారణను ఏప్రిల్ 2 వ తేదికి వాయిదా వేసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది సుందరం వాదనలు వినిపించారు. ముగ్గురు ఎమ్మెల్యేలపై వేర్వేరుగా ఫిర్యాదు చేసినా స్పీకర్ స్పందించలేదన్నారు. నోటీసు కూడా ఇవ్వలేదని చెప్పారు. ఒక ఎమ్మెల్యే కాంగ్రెస్ తరఫున లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి ఓడారని, ఆ తర్వాత కూడా బీఆర్ఎస్‌లోనే ఉన్నామంటున్నారని చెప్పారు. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు ఫిర్యాదులపై ఏం చేస్తారో నాలుగు వారాల్లో షెడ్యూల్ చేయాలని హైకోర్టు ఆదేశించిందని తెలిపారు. అయినప్పటికీ పార్టీ మారిన ఎమ్మెల్యేలకు స్పీకర్

మిగతా 2లో



# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

**ముగ్గురు మావోయిస్టులు హతం**

**మృతుల్లో అగ్రనేత సుధాకర్ అలియాస్ సుధీర్ ఆయన స్వస్థలం వరంగల్ జిల్లాలోని తర్లపల్లి గ్రామం**

దుమ్ముగూడెం: చత్తీస్‌గఢ్ రా ష్ట్రం, బీజాపూర్, దంతెవాడ జిల్లా ల సరిహద్దు ల్లో మంగళవారం ఉదయం ఎన్‌కౌంటర్ చో టు చేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టుల హతమయ్యారు. మృతుల్లో మా వోయిస్టుల సౌత్ జోన్ సెంట్రల్ కమిటీ సభ్యు డు (ఎస్‌జడ్‌సిఎం), మా వోల అగ్రనేత అంకేసరపు సారయ్య అలియాస్ సుధాకర్ అలియాస్ సుధీర్ అలియా స్ అలియాస్ సోన్నాయి అలియాస్ మురళి (58)కూఏడా ఉన్నారు. తెలంగాణలోని వరంగల్ జిల్లాలోని తర్లపల్లికి చెందిన సుధాకర్‌పై రూ.25 లక్షల రివార్డు ఉంది. నిఘా వర్గాల పక్కా స మాచారం మేరకు ఇంద్రావతి నది తీరాన భా రీ సంఖ్యలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో రెండుజిల్లాలకు చెందిన సిఆర్‌పిఎఫ్, డిఆర్‌జి సంయుక్త బలగాలు 500 మందితో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ సందర్భంగా మావోల మృతదేహాలతో పాటు ఐఎన్‌ఎస్‌ఎఎస్ రైఫిల్స్, భారీఎత్తున పేలుడు పదార్థాలను భద్రతా బలగాలు

మిగతా 2లో

# రైతుల ఆత్మహత్యల వేళ అందాల పోటీలా?



హైదరాబాద్ : రాష్ట్రంలో 480 మంది రైతులు అత్మహత్యలకు పాల్పడ్డారని, వేసవి సమయంలో నీటి ఎద్దడి నివారణపై చర్య లు చేపట్టకుండా అందాల పోటీలు నిర్వహిస్తారా? అని మాజీ మంత్రి కేటీఆర్ ఎక్సయిజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లిని ప్రశ్నించారు. ఫా ర్ములా ఈ కార్ రేస్ ద్వారా రూ. 700కోట్ల ఆదాయం వచ్చిందని, రూ.46 కోట్ల ఖర్చు చేస్తే రాద్ధాంతం చేసి రేస్ నిర్వహణ జరగకుండా చే శారని, ఇప్పుడు రూ.54 కోట్లతో మిస్ వరల్డ్ పోటీలు ఎలా నిర్వహిస్తార ని ప్రశ్నించారు. మిస్ వరల్డ్ పోటీల ద్వారా ఆదాయం ఎలా వస్తుందో, కొలువులు ఎలా వస్తాయో పర్యాటక శాఖ మంత్రి వివరించాలన్నారు.

# విపత్తు నిర్వహణ (సవరణ) బిల్లుకు పార్లమెంట్ ఆమోదం



2



# అసెంబ్లీలో లిక్కర్ లొల్లి

**-మంత్రి శ్రీధర్‌బాబు, మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి మధ్య వాగ్యుద్ధం**

**- బెల్టుతీయాలన్న ప్రశాంత్‌రెడ్డి ఆదాయం కోసం అడ్డగోలుగా లిక్కర్ ధరలు పెంచుతున్నారని ఆరోపణ రేషన్**

**-షాపుల్లో లిక్కర్ విక్రయించిన చరిత్ర మీదని మంత్రి శ్రీధర్‌బాబు ఫైర్**

**-బెల్టు షాపులను పెట్టిందే నాటి బిఆర్ఎస్ ప్రభుత్వమని ప్రత్యారోపణ**

2లో

# ఎగుమతులను కాపాడుకునేందుకే అమెరికా దిగుమతులపై సుంకం తగ్గింపు



సుంకాల విషయంలో మోదీ ప్రభుత్వం ఆచీ తూచీ వ్యవహరిస్తోంది. 66 బిలియన్ అమెరికా డాలర్ల ఎగుమతులను కాపాడుకునేందుకే 23 బిలియన్ డాలర్ల విలువైన యుఎస్ దిగుమతులపై సుంకాలను తగ్గించాలని భారత ప్రభుత్వం భావిస్తోంది. అమెరికా ప్రెసిడెంట్ గా డోనాల్డ్ ట్రంప్రెండోసారి బాధ్యతలు చేపట్టగానే భారత ప్రధాని మోదీ ఆయనకు అభినందనలు తెలిపారు. కానీ ట్రంప్ భారతదేశాన్ని టారిఫ్ కింగ్, అంటూ,విపరీతంగా సుంకాలను విధించే దేశంగా దుమ్మెత్తి పోస్తూ, టారిఫ్ లను పెంచివేస్తూ, ఏ దేశాన్ని కూడా సుంకాలు విధించకుండా విడిచి పెట్టబోనని ప్రకటిస్తూ వచ్చారు.భారత %-% అమెరికా లమధ్య ప్రస్తుతం వాణిజ్య ఒప్పందంపై సంప్రదింపులు జరుగుతున్నాయి. తొలి దశలో భారతదేశం యుఎస్ దిగుమతులలో సగానికి సగం సుంకాలను తగ్గించేందుకు సిద్ధమైంది. 23 బిలియన్ డాలర్ల విలువైన దిగుమతులపై సుంకాలను భారీగ తగ్గించేందుకు అంగీకరించింది. ఈ సంవత్సరంలో ఇంత పెద్దఎత్తున సుంకాలను తగ్గించడం ఇదే ప్రథమం.ప్రెసిడెంట్ ట్రంప్ ప్రపంచవాప్తంగా పరస్పర సుంకాలను తీవ్రంగా పెంచుతున్నట్లు ప్రకటించారు. ఏప్రిల్ 2నుంచి సుంకాల పెంపు అమలులోకి వస్తుంది.దీంతో ఆ ప్రభావాన్ని తగ్గించాలనిమనదేశం భావిస్తోంది. విపరీతంగా సుంకాల పెంపువల్ల అంతర్జాతీయ మార్కెట్లు కుదేలయ్యే ప్రమాదం ఉంది. అలాగే పశ్చిమ దేశాల లోని మిత్ర దేశాల విధాన రూపకర్తలు ఇబ్బందుల పాలవుతారు. ఇండియా అమెరికాకు 66 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులను ఎగుమతిచేస్తోంది. పరస్పర సుంకాల వల్ల అమెరికాకు చేసే మొత్తం ఎగుమతుల్లో 87 శాతం పై ప్రభావం ఉంటుందని అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. సంప్రదింపులలో ఉన్న ఒప్పందం ప్రకారం భారతదేశం దిగుమతి చేసుకునే అమెరికా వస్తువులపై సుంకాలను దాదాపు 55 శాతం తగ్గించేందుకుసిద్ధమయింది. భారతదేశం అమెరికాకు చేసే ఎగుమతుల్లో ముత్యాలు, ఖనిజ ఇంధనాలు, యంత్రాలు, బాయిలర్లు, విద్యుత్ పరికరాల వంటి వస్తువులో సగం వరకూ ఉన్నాయి. పరస్పర సుంకాల విధానం కారణంగా ఈ వస్తువుల పై సుంకాలు, 6 నుంచి 10శాతం పెరుగుతాయి.11 బిలియన్ అమెరికా డాలర్ల విలువైన ఔషధాలు, అటో మోటివ్ ఎగుమతులపై ఈ సంకాల ప్రభావం తీవ్రంగా ఉండవచ్చు.



# బెల్టు షాపులు పెంచిన ఘనత బిఆర్ఎస్ దే

**-మంత్రి జూపల్లి కృష్ణారావు**

బెల్టు షాపులు పెంచిన ఘనత బిఆర్ఎస్ దేనని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. మంగళంవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ నాయకులపై మంత్రి జూపల్లి మండిపడ్డారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అడిగిన మద్యం అమ్మకాలపై ప్రశ్నకు జూపల్లి సమాధానం ఇస్తూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 2014లో రూ. 9,000 కోట్లు ఉన్న మద్యం ఆదాయాన్ని 2023 వరకు రూ. 34,000 కోట్లకు ఎలా పెంచిందో అందరికీ తెలుసన్నారు. చట్టవిరుద్ధంగా బెల్ట్ షాపులను పెంచి వాటి ద్వారా అక్రమంగా మద్యం అమ్మించారని ఆరోపించారు

# అసెంబ్లీలో లిక్కర్ లొల్లి

/హైదరాబాద్:కొత్త మద్యం పాల సీ, బెల్టు షాపుల నిర్వహణపై అసెంబ్లీలో వాడీవేడి చర్చ జరిగింది. దీనిపై మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెం చుకునేందుకు లిక్కర్ రేట్లు అడ్డగోలుగా పెంచుతోందని, కొత్త మద్యం పాలసీని వెంటనే విత్ డ్రా చేసుకోవాలని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం కొత్త బ్రాండ్లు.. కొత్త బీర్లు, కొత్త బార్లు, కొత్త పబ్‌లు ఇదేనా ప్రభుత్వ పాలసీ అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా బెల్టు షాపులు తీసేయాలని డిమాండ్ చేశారు. ఆదాయ మార్గా న్ని పెంచేందుకు బెల్టు షాపులను పెంచే ప్రయ త్నం చేస్తున్నారన్నారు. దీనికి శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలోనే అడ్డగోలుగా.. ఇష్టానుసారంగామద్యం అమ్మకాలు జరిపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరికి రేషన్ షాపుల్లో కూడా లిక్కర్ సేల్స్‌కు పర్మిషన్ ఇచ్చిన చరిత్ర బీఆర్ఎస్‌కు ఉందన్నారు. బెల్టుషాపులపై వారి తీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందన్నారు. 'బెల్టు షాపులు తామే తెచ్చామని ప్రశాంత్ రెడ్డి ఒప్పుకోవడం సంతోషకరమన్నారు. బెల్టు షాపులు తాము పెంచలేదని, అలాంటి వాటిని తాము ప్రోత్సహించమని స్పష్టం చేశారు. ప్రభుత్వంలో లీకేజెస్ ఉండొద్దు అనే ఆదాయం పెంచుతామన్నామని, బీఆర్ఎస్ హయాంలో అడ్డగోలుగా ఇష్టారాజ్యాంగా చౌక షాపుల్లో మద్యం అమ్మకాలు జరిగాయని ఆరోపించారు. ఎక్సైజ్ శాఖలో లీకేజెస్ లేకుండా సర్కార్ చేపడుతుందని, అడ్మినిస్ట్రేషన్ లో మార్పులు తీసుకువచ్చి రెవెన్యూ పెంచుకుంటామని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు.

బెల్టు షాపులు పెంచిన ఘనత బిఆర్ఎస్ దేనని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. మంగళంవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ నాయకులపై మంత్రి జూపల్లి మండిపడ్డారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అడిగిన మద్యం అమ్మకాలపై ప్రశ్నకు జూపల్లి సమాధానం ఇస్తూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 2014లో రూ. 9,000 కోట్లు ఉన్న మద్యం ఆదాయాన్ని 2023 వరకు రూ. 34,000 కోట్లకు ఎలా పెంచిందో అందరికీ తెలుసన్నారు. చట్టవిరుద్ధంగా బెల్ట్ షాపులను పెంచి వాటి ద్వారా అక్రమంగా మద్యం అమ్మించారని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మద్యం స్మగ్లింగ్ ఆపడానికి దాడులు చేస్తోందని, ఫామ్ హౌస్‌లలో మద్యం తాగడాన్ని నిషేధించిందని సమాధానమిచ్చారు. ప్రశాంత్ రెడ్డి అడిగిన మరో ప్రశ్నకు రోడ్డు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమాధానం ఇస్తూ ఆర్ఆర్ఆర్ పనుల కోసం భూసేకరణ పనులకు అనుమతి వచ్చిందని, నిధుల విడుదలకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని త్వరలోనే కలుస్తున్నామని చెప్పారు. విపక్ష నేతల నియోజకవర్గాల్లో రోడ్ల మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేయడం లేదనేది అబద్ధం అని, హరీష్ రావు, కేటీఆర్ నియోజకవర్గాల్లో రోడ్ల మరమ్మత్తుల కోసం, నూతన రోడ్లకు సరిపడా నిధులు కేటాయిస్తున్నామని వెంకటరెడ్డి సమాధానమిచ్చారు. కెసిఆర్‌ను తాను ఎప్పుడూ కించపరచలేదు, ఇకపైన కూడా కించపరచను అని మంత్రి జూపల్లి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్ అంటే ఉద్యమం నుంచి గౌరవం ఉందని, ఉద్యమాన్ని ముందుండి నడిపిన నాయకుడు అని అన్నారు. 1969లో 360 మంది చనిపోయినా తెలంగాణ రాలేదన్నారు. బిజెపి పాలనలో 3 రాష్ట్రాలు ఇచ్చారు. కానీ తెలంగాణ ఇవ్వలేదని వెల్లడించారు. సోనియాగాంధీ ఇవ్వడం వల్లే తెలంగాణ వచ్చిందని స్పష్టం చేశారు. రాజకీయంగా దెబ్బతిన్నా సోనియాగాంధీయే తెలంగాణ ఇచ్చారు అని మంత్రి జూపల్లి అన్నారు. మరోవైపు రాష్ట్రంలో బెల్టు షాపులు పెంచిన ఘనత బిఆర్ఎస్‌దేనని విమర్శించారు.

# రాజీవ్ యువ వికాసం మార్గదర్శకాలు జారీ

హైదరాబాద్ : రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, ఆర్థికంగా వె నుకబడిన వర్గాల (ఇబిసి) యువతకు రా జీవ్ యువ వికాసం పథకం కింద స్వ యం ఉపాధి రుణాలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చే సింది. ఈ పథకంలో భాగంగా రాష్ట్రంలో ని నిరుద్యోగ యువతకు రూ.4 లక్షల వ రకు ప్రభుత్వం రుణాలు ఇవ్వనున్నది. రూ.6వేల కోట్లతో రాజీవ్ యువ వికా సం పథకం ప్రారంభం కాగా.. ఈనెల 17వ తేదీన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రి య ప్రారంభమైంది. దరఖాస్తుల స్వీకరణ కు ఏప్రిల్ 5 చివరి తేదీ. ఈ పథకం ద్వా రా రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మంది నిరుద్యోగులు లబ్ధిపొందనున్నారు. చిరు వ్యా పారాలు చేసుకునే వారికి ప్రభుత్వం ప్ర త్యేకంగా రూ.50 వేల రుణాన్ని అందిస్తుంది. వీరు ఒక్క రూపాయి కూడా తిరిగి కట్టాల్సిన పని లేదు. అలాంటి వ్యాపారులకు నూరుశాతం రాయితీతో రుణాలను మంజూరు చేయనున్నది. అలాగే మైనర్ ఇరిగేషన్‌కు 100 శాతం రాయితీతో ప్రభుత్వం రుణాలు ఇవ్వనున్నది. అలాగే రూ.లక్ష లోపు రుణం తీసుకుంటే 90 వేలు (10 శాతం) రాయితీ ఉంటుంది. రూ. లక్షల నుంచి రూ.2 లక్షల లోపు లోన్ తీసుకుంటే రూ.60 వేలు (20 శాతం) రాయితీ, రూ. 2 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు రుణం తీసుకుంటే (70 శాతం) రాయితీ ఉంటుంది.

వీరు అర్హులురాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకోవడానికి గ్రామీణ ప్రాంతాలలో రూ.1.50 వార్షికాదాయం, పట్టణ ప్రాంతాలలో రూ.2 లక్షల వార్షికాదాయం ఉన్న వారు అర్హులు. నాన్ అగ్రికల్చర్ యూనిట్లకు 21 నుంచి -55 ఏండ్ల లోపు వయసు గల వారు, వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు 60 ఏళ్ల వరకు వయసు ఉన్నవారు అర్హులుగా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రం, తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత తీసుకున్న కుల ధృవీకరణ పత్రం, రవాణా రంగానికి చెందినవారికి డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ రంగ పథకాలకు పట్టాదార్ పాసు పుస్తకం, వికలాంగులకు సదరం సర్టిఫికెట్, పాస్‌పోర్టు సైజు ఫొటో ఉండాలి. రేషన్ కార్డు లేని వారు ఆదాయ ధృవీకరణ పత్రంతో దరఖాస్తు చేసుకోవచ్చు. స్వయం ఉపాధి కింద ఐదేళ్లలో ఒక కుటుంబానికి ఒక పథకం మాత్రమే లభిస్తుంది. అర్హులైన అభ్యర్థులు %ష్ట్రజూం://స్త్రశీఎఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ%/ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలి. గ్రామీణ ప్రాంతాలలో ఎంపిడిఒ కార్యాలయంలోని మండల ప్రజా పాలన సేవా కేంద్రాలలో, పట్టణ ప్రాంతాలలో మున్సిపల్ కమిషనర్, జోనల్ కమిషనర్ కార్యాలయాలలో డౌన్‌లోడ్ చేసుకున్న దరఖాస్తు ఫారం, అవసరమైన పత్రాలు సమర్పించాలి.

రాజీవ్ యువ వికాసం మార్గదర్శకాలు

రూ.50 వేల లోపు రుణం తీసుకుంటే 100 శాతం రాయితీ
రూ.లక్ష రుణం తీసుకుంటే 90 వేలు (10 శాతం) రాయితీ
రూ.2 లక్షల రుణం తీసుకుంటే రూ.60 వేలు (20 శాతం) రాయితీ
రూ.4 లక్షల రుణం తీసుకుంటే 70 శాతం రాయితీ
గ్రామీణ ప్రాంతాలలో వార్షికాదాయం రూ.1.50 లక్షలు
పట్టణ ప్రాంతాలలో వార్షికాదాయం రూ.2 లక్షలు
నాన్ అగ్రికల్చర్ యూనిట్లకు 21 నుంచి -55 ఏళ్ల లోపు వారు అర్హులు
అగ్రికల్చర్ దరఖాస్తుదారులకు 60 ఏళ్ల వరకు వయోపరిమితి
జూన్ 2 నుంచి 9 వరకు లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేతఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకుని, ఎంపిడిఒ కార్యాలయం, మున్సిపల్ డౌన్‌లోడ్ చేసుకున్న దరఖాస్తు ఫారం అందజేయాలి. ఏప్రిల్ 6 నుంచి 20 వరకు మండల స్థాయిలో బ్యాంకు లింకేజీతో లబ్ధిదారుల్లో అర్హులను ఎంపిక చేస్తారు. మే 21 నుంచి 31 వరకు జిల్లా స్థాయిలో పరిశీలనతో పాటు మంజూరు చేస్తారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2వ తేదీన రాయితీ రుణాలకు సంబంధించిన మంజూరు పత్రాలు ప్రభుత్వం ఇవ్వనుంది. జూన్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తారు.

# కొత్త ఇన్‌కమ్ టాక్స్ బిల్లుపై వచ్చే సెషన్‌లో చర్చ:మంత్రి సీతారామన్

కొత్త ఆదాయపు పన్ను (ఐటి) బిల్లును పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో చర్చకు చేపట్టనున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రకటించారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025పై చర్చలకు నిర్మలా సీతారామన్ సమాధానంఇస్తూ, ఫిబ్రవరి 13న సభలో ప్రవేశపెట్టిన కొత్త ఆదాయపు పన్ను బిల్లును ప్రస్తుతం సెలెక్ట్ కమిటీ పరిశీలిస్తోందని తెలియజేశారు. సెలెక్ట్ కమిటీ తన నివేదికను పార్లమెంట్ తదుపరి సమావేశాల మొదటి రోజు సమర్పించవలసి ఉంది. 'మేము దానిని (కొత్త ఆదాయపు పన్ను బిల్లును) వర్షాకాల సమావేశాల్లో చేపడతాం' అని మంత్రి తెలిపారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సాధారణంగా జూలైలో మొదలై ఆగస్టు వరకు సాగుతుంటాయి.

కొత్త ఆదాయపు పన్ను బిల్లు ఆమోదం పొందిన తరువాత డిజిటల్ రికార్డును కూడా మదింపునకు పరిగణనలోకి తీసుకోనున్నట్లు సీతారామన్ చెప్పారు. 1961 ఆదాయపు పన్ను చట్టం ఆదాయ వ్యయాన్ని సూచించే అకౌంట్ పుస్తకాలను,భౌతికంగా ఉంచిన లేదా ప్రతి మాన్యువల్ రికార్డును పరిశీలించేందుకు అనుమతిస్తున్నది. అయితే, 1961 చట్టంలో డిజిటల్ ప్రస్తావన లేనందున అది తరచు వివాదాస్పదం అవుతోందని, జనం కోర్టును ఆశ్రయించి, పాస్‌కోడ్‌ను పంచుకోకుండా రక్షణ కోరుతున్నారని ఆమె తెలిపాను.

'అందువల్ల డిజిటల్ ఒక వివాదంగా మారుతోంది. ఇప్పుడు ఉన్న ఆ లోటును కొత్త ఆదాయపు పన్ను బిల్లులో భర్తీ చేస్తున్నాం. బిల్లు సెలెక్ట్ కమిటీ ముందు ఉంది' అని ఆమె చెప్పారు. తనిఖీ, స్వాధీనం కేసుల్లో



ఆన్‌లైన్ ట్రేడింగ్, పెట్టుబడి ఖతాలు సహా వర్చువల్ డిజిటల్ స్పేస్, కంప్యూటర్ సిస్టమ్‌ల అందుబాటు కోడ్‌ను అధిగమించే అధికారాలను పన్ను అధికారులకు కొత్త బిల్లు దత్తం చేస్తుంది. 1961 ఆదాయపు పన్ను చట్టం పరిమాణంలో సగం ఉన్న సరళీకృత ఆదాయపు పన్ను బిల్లు దావా అవకాశాన్ని, కొత్త అన్వయాన్ని కనిష్ఠ స్థాయికి చేర్చడం ద్వారా పన్నును కచ్చితత్వం చేస్తుందని ఆదాయపు పన్ను శాఖ ఇంతకు ముందు తెలియజేసింది.

# జెకెలో ఆక్రమించిన ప్రాంతాన్ని ఖాళీ చేయాల్సిందే..పాక్‌కు భారత్ హెచ్చరిక

%అంతర్జాతీయ వేదికలపై భారత్‌ను నిందించాలని ప్రయత్నించిన ప్రతిసారీ పాకిస్తాన్‌కు భంగపాటు తప్పడం లేదు. తాజాగా పాకిస్తాన్‌పై భారత్ మరొకసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. పాకిస్తాన్ ఆక్రమించుకున్న ప్రాంతం ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని, చట్టవిరుద్ధంగా పాకిస్తాన్ ఆక్రమించిన కాశ్మీర్ భూభాగాలనే ఖాళీ చేయవలసిందేనని భారత్ సుస్పష్టం చేసింది. శాంతి పరిరక్షణ సంస్కరణలపై ఐక్యరాజ్య సమితి (యుఎన్) భద్రతా మండలిలో చర్చ సందర్భంగా పాకిస్తాన్ ప్రతినిధి మాట్లాడుతూ, కాశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. దీనితో ఐక్యరాజ్య సమితిలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీష్ మాట్లాడుతూ, పాకిస్తాన్ అనవసర అంశాలను లేవనెత్తుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాశ్మీర్‌పై మరొకసారి అనవసర వ్యాఖ్యలు చేశారని ఆయన ఆరోపించారు. పదే పదే ఈ అంశాన్ని లేవనెత్తడం వల్ల వారు చేసే చట్టవిరుద్ధ వాదనలు నిజమైపోవని హరీష్ అన్నారు.

ఇటువంటి ప్రయత్నాలతో సీమాంతర ఉగ్రవాదాన్ని సమర్థించుకోలేరని ఆయన అన్నారు.'తమ ప్రాంతీయవాద, విభజనవాద అజెండాపై ముందుకు సాగేందుకు ఈ వేదిక దృష్టిని మళ్లించే ప్రయత్నం చేయవద్దని పాకిస్తాన్‌కు సలహా ఇస్తాం' అని హరీష్ చెప్పారు. మరింత విస్తృతంగా సమాధానం ఇచ్చే హక్కును వినియోగించుకోకుండా భారత్ సంయమనం పాటిస్తుందని ఆయన స్పష్టం చేశారు. కాశ్మీర్‌లోని కొంత ప్రాంతం ఇప్పటికీ పాకిస్తాన్ ఆక్రమణలోనే ఉందని, దానిని పాకిస్తాన్ ఖాళీ చేయవలసిందేనని హరీష్ స్పష్టం చేశారు. పాకిస్తాన్ కుతంత్రాలు మానుకుంటే మంచిదని హరీష్ హితవు పలికారు. జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక హోదాను ఉపసంహరిస్తూ, రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజిస్తూ భారత్ 2019 ఆగస్టు 5న రాజ్యాంగం 370 అధికరణాన్ని రద్దు చేసిన తరువాత భారత్, పాకిస్తాన్ మధ్య సంబంధాలు క్షీణించాయి. ఉగ్రవాద, సంఘర్షణ, దౌర్జన్యకాండ రహిత వాతావరణంలో పాకిస్తాన్‌తో సాధారణ సంబంధాలను తాము వాంఛిస్తున్నట్లు భారత్ పదే పదే తెలియజేసింది.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

స్వాధీనం చేసుకున్నాయి. ఎదురుకాల్పులు జరిగిన ప్రాంతంలో సెర్చింగ్ ఆపరేషన్ కొనసాగుతోందని దంతెవాడ ఎస్‌పి గౌరవ్ రాయ్, ఏఎస్‌పి ఆర్‌కె బర్మాన్ తెలిపారు. సెర్చింగ్ ఆపరేషన్ ముగిసిన అనంతరం చనిపోయిన మావోయిస్టుల మృతదేహాల గుర్తింపు ప్రక్రియ చేపడతామని డిఐజి కమ్లోచన్ కశ్యప్ తెలిపారు. ఇదిలావుండగా, ఈ నెల 20న భారీ ఎన్‌కౌంటర్‌లో బీజాపూర్ కాంకేర్ జిల్లాలోని 30 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఏడాది ఇప్పటివరకు చోటుచేసుకున్న పలు ఎన్‌కౌంటర్లలో 90 మందికి పైగా నక్సల్స్ మృతి చెందారు.

## నిర్ణయం స్పీకర్‌దే

నోటీసులు ఇవ్వలేదన్నారు. ఈ అంశం పై సుప్రీంకోర్టు ధర్మాసనం కొన్ని వ్యాఖ్యలు చేసిన తర్వాతే వారికి నోటీసు ఇచ్చారని పేర్కొన్నారు. దీనిపై 3 వారాలలో సమాధానం ఇవ్వాలని ఫిబ్రవరి 13న స్పీకర్ నోటీసులు ఇచ్చారని గుర్తు చేసారు. ఆ గడువు కూడా పూర్తి అయింది కానీ, ఆ నోటీసులు ఎటు వెళ్లాయో తెలియదని న్యాయవాది సుందరం పేర్కొన్నారు. మేము ఫిర్యాదు చేసి ఏడాది గడిచినా స్పీకర్ ఇంతవరకు షెడ్యూల్ చేయలేదని వాపోయారు. ఈ క్రమంలో జడ్జి జస్టిస్ గవాయ్ స్పందిస్తూ, పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం అయ్యిందా? అని వ్యాఖ్యానించారు. ఇలాంటి వ్యవహారాల్లో రాజ్యాంగ ధర్మాసనాల తీర్పులు ఉన్నాయని జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం పేర్కొంది. ఎప్పటిలోగా తేల్చాలనే విషయంలో గత తీర్పులు స్పష్టంగా చెప్పలేదని అన్నారు. అలాంటప్పుడు ఆ తీర్పును కాదని ఎలా ముందుకు వెళ్లగలమని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి ఎలా రాయగలమని ప్రశ్నించింది. అనంతరం పిటిషనర్ల వాదనలు ముగియడంతో విచారణను సుప్రీంకోర్టు ఏప్రిల్ 2 వ తేదికి వాయిదా వేసినట్టు ప్రకటించింది.

## విపత్తు నిర్వహణ (సవరణ) బిల్లుకు పార్లమెంట్ ఆమోదం

%జాతీయ, రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థలు మరింత సమర్థంగా వ్యవహరించేందుకు దోహదం చేసే విపత్తు నిర్వహణ (సవరణ) బిల్లు 2024ను పార్లమెంట్ మంగళవారం ఆమోదించింది. విపత్తుల సమయంల మెరుగైన రీతిలో వ్యవహరించడంలో రాష్ట్రాలకు ఈ శాసనం దోహదం చేస్తుందని కూడా ప్రభుత్వం ఉద్ఘాటించింది. 2005 నాటి విపత్తు నిర్వహణచట్టాన్ని సవరించే విపత్తు నిర్వహణ (సవరణ) బిల్లు 2024ను రాజ్యసభ మూజువాణి వోటుతో ఆమోదించింది. ప్రతిపక్షాలు ప్రతిపాదించిన పలు సవరణలను సభ తిరస్కరించింది.

2005 నాటి విపత్తు నిర్వహణ చట్టం అమలులో రాష్ట్రాలు ఇబ్బందులు ఎదుర్కొన్నాయని ప్రభుత్వం తెలియజేసింది. ప్రతిపాదిత సవరణలకు ప్రాతిపదిక రాష్ట్రాలు ప్రస్తావించిన ఇబ్బందులు, అవి చేసిన సూచనలు అని ప్రభుత్వం తెలిపింది. విపత్తు సమయాల్లో సహాయ కార్యక్రమాల్లో పాల్గొనే వివిధ సంస్థల పాత్రలు, బాధ్యతలను బిల్లు నిర్దేశిస్తోంది. బిల్లుపై చర్చలో వయనాడ్‌లో విపత్తు సమయంలో ప్రభుత్వ స్పందనపై చెప్పుకోదగిన విధంగా దృష్టి కేంద్రీకరించడమైంది. కేంద్రం స్పందన తగిన విధంగా లేదని ప్రతిపక్ష సభ్యులు పలువురు ఆరోపించారు. అయితే, ఆ ఆరోపణలను కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా తన సమాధానంలో తోసిపుచ్చారు.

## ఫైనాన్స్ బిల్లు 2025 కు లోక్ సభ పచ్చజెండా



%ఆన్ లైన్ ప్రకటనలపై 6 శాతం డిజిటల్ పన్నును రద్దు చేశారు. దీనితో పాటు 35 ప్రభుత్వ సవరణలతో లోక్ సభ ఫైనాన్స్ బిల్లు 2025ను లోక్ సభ ఆమోదించింది. దీంతో బడ్జెట్ ఆమోదం ప్రక్రియ లోక్ సభ పూర్తయింది.ఇక రాజ్యసభలో ఫైనాన్స్ బిల్లు పై చర్చ జరగనున్నది. రాజ్యసభ కూడా ఆమోదిస్తే 2025-26 బడ్జెట్ ఆమోదం ప్రక్రియ పూర్తయినట్లే..2025 ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరానికి కేంద్రం స్పాన్సర్ చేస్తున్న పథకాలకు రూ 5,31,850.21 కేటాయించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ కేటాయింపు రూ. 4,15,356.25 కోట్లుమాత్రమే. కేంద్ర ప్రభుత్వ రంగ పథకాలకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 16.29 లక్షల కోట్లు కేటాయించారు.కొత్త ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాల వాటా, గ్రాంట్లు, రుణాలు, కేంద్రం ప్రాయోజిత పథకాల కింద విడుదల చేసే మొత్తంతో సహా రాష్ట్రాలకు బదిలీ అయ్యే నిధులు రూ. 25,01,284 కోట్లు. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు 4.4శాతంగా అంచనా వేస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు 4.8 శాతంగా అంచనావేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో

స్థూల జాతీయ ఉత్పత్తి (జిడిపి) రూ. 3,56,97,923 కోట్లుగా అంచనా వేశారు. జాతీయ గణాంక సంస్థ విడుదల చేసిన ఈ ఆర్థిక సంవత్సరానికి సవరించిన అంచనాల ప్రకారం జిడీపీ రూ. 3,24,11,406 కోట్లు. అంటే కొత్త ఆర్థిక సంవత్సరంలో జిడిపీ 10.1 శాతం ఎక్కువగా ఉంటుందని అంచనా.

## అప్పుడు అబద్ధాలు అల్లారు:ఆదిత్య థాక్రే

%దిశా శాలియన్ మృతి కేసులో మహారాష్ట్ర మాజీ మంత్రి శివసేన (యూబీటీ) నేత ఆదిత్యథాక్రే పై మంగళవారం ముంబై పోలీసులకు ఫిర్యాదు అందింది. ఆయనతోపాటు నటులు సూరజ్ పంచోలి, డినోమోరియా, నటి రియాచక్రవర్తి, పోలీస్‌శాఖ మాజీ ఉన్నతాధికారి పరంభీర్ సింగ్, విధుల నుంచి తొలగింపునకు గురైన ముంబై పోలీస్ అధికారి సచిన్ వాజె పేర్లు అందులో ఉన్నాయి. ఈ విషయాన్ని శాలియన్ తరపు న్యాయవాది నీలేశ్ ఓఝూ మీడియాకు వెల్లడించారు. దిశ మృతి కేసులో పరంబీర్ సింగ్ ప్రధాన సూత్రధారి అని పేర్కొన్నారు. " ఆదిత్యథాక్రేను రక్షించేందుకు ఆయన మీడియా సమావేశం నిర్వహించి అబద్ధాలు అల్లారు. డ్రగ్స్ వ్యాపారాల్లో థాక్రే ప్రమేయం ఉందని, ఎన్‌సీబీ ( నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరో ) దర్యాప్తు పేపర్లను బట్టి వెల్లడవుతోంది. " అని తెలిపారు. ఫిర్యాదులో అన్ని వివరాలు పొందుపరిచి ఉన్నాయని వెల్లడించారు.బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మాజీ మేనేజర్ దిశా శాలియన్ తండ్రి సతీశ్ శాలియన్ ఇటీవల ముంబై హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఆదిత్య థాక్రేపై కేసు నమోదు చేయాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో తాజా పరిణామం చోటు చేసుకుంది. ఐదేళ్ల క్రితం బాలీవుడ్ నటుడు సుశాంత్ రాజ్‌పుత్ ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. నటుడి మరణానికి వారం రోజుల ముందు అతడి మాజీ మేనేజర్ దిశా శాలియన్ అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించారు. 2020 జూన్ 8న ముంబై లోని ఓ భవనంపై నుంచి దూకి ఆమె ఆత్మహత్య చేసుకున్నారు. దిశా చనిపోయిన రోజుల వ్యవధి లోనే నటుడు సుశాంత్ తన ఫ్లాట్‌లో శవమై కనిపించారు. ఈ కేసు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపింది. ఆ సమయంలో అధికారంలో ఉన్న ఉద్ధవ్ థాక్రే ప్రభుత్వం ఈ కేసును కప్పిపుచ్చుకునేందుకు యత్నించిందనే ఆరోపణలు వచ్చాయి.హత్య అత్యాచారంతో పాటు సుశాంత్ మృతి తోనూ ముడిపెడుతూ ప్రచారం సాగింది.నాడు తన కుమార్తె మృతికి సంబంధించి సతీశ్ శాలియన్ ఎవరిపైనా అనుమానాలు వ్యక్తం చేయలేదు. కానీ 2020 జూన్ 8న తన కుమార్తె ఇంట్లో పార్టీ ఏర్పాటు చేసిందని, దానికి ఆదిత్య థాక్రేతోపాటు అతని బాడీ గార్డులు , నటులు సూరజ్ పంచోలి, డినోమోరియా , మరికొందరు హాజరయ్యారని ఇటీవల కోర్టులో వేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు. వారు ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడినట్టు తమ వద్ద సాక్షాధారాలున్నాయని ఆ సమయంలో నే లాయర్ చేసిన వ్యాఖ్యలు మహారాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి.

సత్యమేవ జయతే



## బిర్యానీ సెంటర్‌లో భారీ పేలుడు..

## నల్లగొండలో అర్ధరాత్రి అలజడి!




సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : నల్లగొండలోని ఓ బిర్యాని సెంటర్‌లో పేలుడు కలకలం సృష్టించింది. మంగళవారం తెల్లవారుజాము హైదరాబాద్ రోడ్డులోని పూజిత అపార్ట్మెంట్ ఎదురుగా ఉన్న హాట్ బకెట్ బిర్యాని సెంటర్‌లో భారీ పేలుడు సంభవించింది. దీంతో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. పేలుడు ధాటికి షెటర్ గేటుతోసహా లోపల ఉన్న సామాన్లు రోడ్డుపై చెల్లా చెదురుగా పడ్డాయి. అర్ధరాత్రి సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరుగలేదు.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. పేలుడుకు గల కారణాలు తెలియరాలేదు. అయితే గ్యాస్ సిలిండర్ పేలిందా లేదా షార్ట్ సర్క్యూట్ అయ్యిందా అనే కోణంలో పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు. రంజాన్ మాసం సందర్భంగా అర్ధరాత్రి వరకు షాప్ తెరిచే ఉన్నదని, షాప్ బంద్‌చేసిన 15 నిమిషాలకు ఈ పేలుడు జరిగినట్లు పోలీసులు తెలిపారు. గ్యాస్ సిలిండర్ అయితే ఏమీ పేలలేదని, మరేదైనా కుట్ర కోణం దాగి ఉందా అని పోలీసులు ఆరాతీస్తున్నారు.

## దౌర్జన్యంగా జైలుకు పంపిండు.. పోలీస్ అధికారి నుంచి మా అమ్మానాన్నల్ని కాపాడండి

### - కరీంనగర్ కలెక్టర్‌కు ఇద్దరు చిన్నారుల గోడు



సత్యమేవ జయతే – కరీంనగర్ కరీంనగర్ : 'మా నానమ్మ కష్టార్జితంతో ఆరు గుంటల భూమి కొనుగోలు చేసింది. దానిని ఓ పోలీసు అధికారి దౌర్జన్యంగా ఆక్రమించి, నిర్మాణాలు చేపడుతున్నా డు. దీనిని అడ్డుకోబోతే మా అమ్మానాన్నలపై కేసులు పెట్టి, జైలుకు పంపాడు' అంటూ కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన చిన్నారులు కాటిపల్లి శ్వాస, సృష్టిసాయి కలెక్టర్ పమేలా సత్పతికి తమ గోడు వెళ్లబోసుకున్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ఆ చిన్నారులు కలెక్టర్‌కు అర్జీ పెట్టుకున్నారు. 'చట్ట ప్రకారం అన్ని డాక్యుమెంట్లు ఉన్నా అధికార బలంతో మా పేద కుటుంబంపై పోలీసులతో అక్రమ కేసులు బనాయిస్తున్నాడు. రెవెన్యూ, పోలీస్ అధికారులు కుమ్మక్కై మా భూమిని ఆక్రమిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, మాకు న్యాయం చేయాలి. దాడులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి.' అంటూ దీనంగా వేడుకున్నారు.

## అందుబాటులోకి రాని ఫుట్ ఓవర్ బ్రిడ్జి..



హైదరాబాద్ : చిన్నపిల్లలు, ప్రసూతి దవఖానగా పేరొందిన నీలోఫర్ దవఖాన భవనాలను అనుసంధానం చేస్తూ జీహెచ్ఎంసీ నిర్మించిన ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిరుపయోగంగా మారాయి. నీలోఫర్ పాతభవనం నుండి ఇంటెన్సివ్‌కేర్ యూనిట్ భవనంలోకి రోగులు, వారి సహాయకులు, ఉద్యోగులు ఆయా పనుల నిమిత్తం రాకపోకలు సాగించాలంటే ఆ భవనాల మధ్యన ఇరుకైన రోడ్డు మార్గంలో తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాల నివారణతో పాటు దవఖానాకు వచ్చే వారికి సౌకర్యవంతంగా ఉండేలా గత రెండు సంవత్సరాల క్రితం జీహెచ్ఎంసీ తన సొంత ఖర్చులతో రెండు భవనాలను కలుపుతూ ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మించింది. మెట్ల మార్గం ద్వారా పైకి వెళ్ళి రాకపోకలు సాగించడంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఇరువైపులా లిఫ్ట్‌లను ఏర్పాటు చేశారు. కానీ వాటి నిర్వహణ మాత్రం ఓ కాంట్రాక్టర్‌కు అప్పజెప్పి చేతులు దులుపుకున్నారు. అలంకార ప్రాయంగా మారిన లిఫ్ట్‌లను ఆపరేట్ చేసే విషయంలో పర్యవేక్షణ లేకపోగా అవి నామమాత్రంగా మిగిలిపోయాయి. ఆపసోపాలు పడుతూ మెట్లపై నుండి ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. వైద్యం కోసం వచ్చేవారు తొందరలో రోడ్డు దాటుతూ రద్దీగా ఉండే దారిలో ప్రమాదాలకు గురవుతున్నారు. జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు స్పందించి ఫుట్‌ఓవర్ బ్రిడ్జికి అనుసంధానంగా ఉన్న లిఫ్ట్‌లను పునరుద్దరించాలని రోగులు, వారి సహాయకులు కోరుతున్నారు.

లిఫ్ట్‌లను పునరుద్ధరించాలని ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు : సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్ రవికుమార్

నీలోఫర్ పాత భవనం, ఇంటెన్సివ్ కేర్ యూనిట్ భవనాలను అనుసంధానం చేస్తూ రోగులు, వారి సహాయకులు, దవఖానా ఉద్యోగులు, సిబ్బంది ప్రమాదాల బారిన పడకుండా జీహెచ్ఎంసీ ఫుట్‌ఓవర్ బ్రిడ్జితో పాటు లిఫ్ట్‌లను ఏర్పాటు చేయడం మంచి పరిణామమే. కానీ నిర్వహణను గాలికి వదిలేయడం మాత్రం మంచి పద్ధతి కాదు. సంబంధిత శాఖ అధికారులకు, సిబ్బందికి ఫిర్యాదులు చేస్తూనే ఉన్నాను. వారు స్పందించడం లేదు. వెంటనే ఫుట్‌ఓవర్ బ్రిడ్జికి అనుసంధానంగా ప్రజల అవసరాల కోసం ఏర్పాటు చేసిన లిఫ్ట్‌లను పనిచేసేలా కాంట్రాక్టర్ చర్యలు చేపట్టేల జిహెచ్ఎంసీ చర్యలు తీసుకోవాలి.

## అక్రమ అరెస్టులు చేయడం సరికాదు అందుకు నిరసనగా తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

సత్యమేవ జయతే/హత్నూర:తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24 చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వీర్యం చేస్తూ ఎక్కడివారిని అక్కడే అరెస్టు చేయడం సరైనది కాదని అందుకు నిరసనగా సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన హత్నూర తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు మాట్లాడుతూ గత ఎన్నికల్లో వచ్చిన హామీలను అమలు చేయాలని 18000 ఫిక్స్ వేతనం చెల్లించాలని ఈఎస్ఐ పీఎఫ్ ఇన్సూరెన్స్ లాంటి సదుపాయాలు ఉద్యోగ భద్రత వంటి సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు స్రవంతి, ఆశ వర్కర్లు లక్ష్మీ నరసమ్మ, లావణ్య, ప్రసన్నరాణి, భాషమ్మ, లక్ష్మి, లావణ్య, శైలజ, పోచమ్మ, ప్రసన్నకుమారి, సంగీత, తదితరులు పాల్గొన్నారు.



## మార్చి 26న, తానంచర్ల లో ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాన్ని ఉపయోగించుకోండి

### - ప్రగతి సేవా సమితి జిల్లా కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు

సత్యమేవ జయతే – మహబూబాబాద్ మహబూబాబాద్ : ఈనెల మార్చి 26న, తానంచర్ల గ్రామంలో ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాన్ని ఉపయోగించుకోవాలని ప్రగతి సేవా సమితి మహబూబాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు కోరారు. ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ ఆదేశానుసారం మండల నలుమూలల ఉచిత కంటి ఆపరేషన్ ప్రోగ్రాంకు గత వారం రోజులుగా మండల కో ఆర్డినేటర్ జినక సువార్త తన సిబ్బందితో క్యాంపియన్ చేస్తున్న సందర్భంగా సోమవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని తానంచర్ల గ్రామపంచయతీ ఆవరణలో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఐనాల పరశురాములు మాట్లాడుతూ ఈనెల 26న, బుధవారం రోజున స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో పూర్తి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శంకర కంటి ఆసుపత్రి నందు ఉచితంగా కంటి ఆపరేషన్ లు చేయిస్తామని తెలిపారు. ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి వచ్చే రోగులు ఆధార్ కార్డు జీరాక్స్ మరియు ఫోన్ నెంబర్, వారు వివిధ జబ్బులకు రెగ్యులర్ గా వాడే మందులు తప్పని సరిగా వెంట తెచ్చుకోవాలని తెలిపారు. వినికిడి లోపం ఉన్నవారు మాత్రమే వెంట సహాయకులను తీసుకొని రావాలని , వెంట ఒక జత బట్టలు అవసరమైన సామాగ్రి తెచ్చుకోవలని కోరారు. కార్యక్రమంలో ప్రగతి సేవా సమితి మరిపెడ మండల కో ఆర్డినేటర్ జినక సువార్త, తానంచర్ల ఏరియా కో ఆర్డినేటర్ తప్పేట్ల సతీష్ , అబ్బాయిపాలెం కో ఆర్డినేటర్ జినక కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## రైతుల జీవితాలతో చెలగాటలొద్దు.. సీఎం రేవంత్‌కు శ్రీనివాస్ గౌడ్



సత్యమేవ జయతే – మహబూబ్ నగర్ మహబూబ్ నగర్ : రైతుల జీవితాలతో చెలగాటం ఆడొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ వార్నింగ్ ఇచ్చారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హన్వాడ మండల పరిధిలోని నాయినోనిపల్లి గ్రామంలో వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. రైతులకు ఇస్తామని చెప్పిన రైతు బంధు ఇవ్వండి.. రుణమాఫీ చేయండి. వడగండ్ల వానతో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి.. వాటికీ నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు నష్టపోకుండా మొలకెత్తినా వడ్లను కూడా కొనుగోలు చేశామని గుర్తు చేశారు. వానకు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 40 వేల సహాయం అందించాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.రైతు రుణమాఫీ అయిందని అసెంబ్లీలో మాట్లాడుతున్న మంత్రులు క్షేత్ర స్థాయిలోకి వస్తే వాస్తవాలు తెలుస్తాయి. ప్రభుత్వం రైతుల పాలిట నిర్లక్ష్యం వహిస్తే మరో పోరాటానికి రైతులు సిద్ధమవుతారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేస్తుంది. కాంగ్రెస్ అసమర్ధ పాలన వల్ల నీళ్లులేక పంటలు ఎండిపోతున్నాయి. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు. వడగండ్ల వాన వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలి. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి. పంట నష్టపోయిన రైతుల వివరాలని ప్రభుత్వానికి పంపించాలి. మహబూబ్ నగర్ మండల పరిధిలోని చాలా గ్రామాల్లో పంట దెబ్బతిన్నదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ గారి వెంట మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ గౌడ్, రైతు కమిటీ అధ్యక్షులు కొండయ్య, సీనియర్ నాయకులు నెత్తికొప్పుల శ్రీను, చెన్నయ్య, జంబులయ్య, పెద్ద చెన్నయ్య, రాజుయాదవ్, అనంత రెడ్డి, బాలకిష్టయ్య, హరీష్ చందర్, వెంకన్న, మాధవులు, శ్రీనివాసులు, వెంకటయ్య, తిరుపతయ్య, బలవర్ధన్, రామకృష్ణ ఉన్నారు.

## స్పీకర్ వ్యాఖ్యలు నాకు బాధ కలిగించాయి: ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : స్పీకర్ ప్రసాద్‌కుమార్ వ్యాఖ్యలు తనకు బాధ కలిగించాయని నారాయణఖేడ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. స్పీకర్ స్థానంలో ఉన్న మీరు అలా మాట్లాడటం బాధకరమన్నారు. తాను ఏం తప్పు చేశానని, మీకు ఎందుకు అలా వినాలనిపించలేదని స్పీకర్‌ను ప్రశ్నించారు. విషయంపైనే మాట్లాడానుతప్ప ఎక్కడా పరిధి దాటలేదన్నారు. అయినా తనను అలా వినబుద్ధికావడం లేదని ఎలా అంటారన్నారు. తనపై వ్యాఖ్యలను స్పీకర్ ఉపసంహరించుకోవాలన్నారు. శాసనసభలో సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. "సభ్యుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత స్పీకర్‌పైనే ఉంటుంది. నిన్న మీరు అన్నటువంటి మాటలు చాలా బాధాకరం. తాను మాట్లాడుతున్న సందర్భంలో సబ్జెక్టునుంచి ఎక్కడా డీవియేట్ కాలేదు. మహిళలు, శిశు సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ సమస్యలపై మాట్లాడుతానని ముందే సమాచారం ఇచ్చాను. అవకాశం కోసం సాయంత్రం వరకు నిరీక్షించా. రాత్రి 8 గంటలకు మాట్లాడేందుకు తనకు అవకాశం కల్పించారు. రెండు నిమిషాల్లో పూర్తిచేయాలన్నారు.

తాను మాట్లాడుతుండగా.. నాకే వినబుద్ధి అవడలేదని, మీరంతా ఎలా వింటున్నారో అని మీరు అనడం నాకు చాలా బాధకలిగించింది. ఒక మహిళగా, సీనియర్ సభ్యురాలినైనా తాను



ఎక్కడా అన్‌పార్లమెంటరీ మాట్లాడలేదు. ఎందుకంటే సభలో ముఖ్యమంత్రి, మంత్రులు, సభ్యులు అంతా మాట్లాడినప్పటికీ.. జీరో అవర్‌లో ఒకటే సబ్జెక్ట్ మాట్లాడాలని, అసభ్య పదజాలం మనం ఉపయోగించకూడదని కొత్తగా వచ్చిన మా సభ్యులకు చెబుతాను. ఒకరికి చెప్పగలిగిన స్థాయిలో ఉన్న తనను మీరు మాట్లాడిన మాటలు చాలా బాధ కలిగించాయి. సబ్జెక్టును మించి ఒక విషయం కూడా బయటకు జరుగలేదు. అలాంటి సమయంలో మీరు మాట్లాడిన మాటలు నాకు బాధ కలించాయి. సభలో నిరసనల మధ్య తనకు సరిగా వినపడలేదని, వాకౌట్ చేసి బయటకు వెళ్లిన తర్వాత మా సభ్యులు చెప్పారు. నేను ఎప్పుడూ కూడా ఒకరితో మాటపడలేదు, ఎక్కడున్నా క్రమశిక్షణతో ఉన్నాను. తాను తప్పేంమాట్లాడానో చెప్పండి. నా నియోజకవర్గానికి సంబంధించిన సమస్యల గురించి మాట్లాడానే తప్ప మరో విషయం కాదు. మీ వ్యాఖ్యలు మంచిగనిపిస్తే రికార్డుల్లో కొనసాగించండి. లేదంటే ఉపసంహరించుకోవాలి. సభాపతిగా మా హక్కులు కాపాడాల్సిన బాధ్యత స్పీకర్‌ది. అధికార పక్షానికి నచ్చకపోతే బాగాలేదని చెప్పాలి. గతంలో కూడా మహిళలను ఉద్దేశించి ముఖ్యమంత్రి అభ్యంతరకరంగా మాట్లాడారని, అయినప్పటికీ నిలుచుని మానంగా నిరసన తెలిపాం. ఇలాంటివి మరోసారి జరగకూడదని, సభా సంప్రదాయాలకు మంచిదికాదు' అని స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు లక్ష్మారెడ్డి సూచించారు.

కాగా, స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. మహిళలంటే తనకు ఎనేలని గౌరవం ఉందన్నారు. తనకు 8 మంది సోదరీమణులు ఉన్నారని, మహిళలను గౌరవిస్తానని చెప్పారు. 'మిమ్మల్ని ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేయలేదు. తాను ఈ సీటు మీద ఉండి తమను అన్నానని అనుకోవడం చాలా పొరపాటు. మీరు మాట్లాడేటప్పుడు ఇరువైపుల నుంచీ రన్నింగ్ కామెంట్ వస్తున్నది. దీంతో వారు మాట్లాడేది నాకే వినబుద్ధి అవుతలేదు. మీకు వినబడుతున్నదా అని అన్నాను. మిమ్మల్ని ఉద్దేశించి అలా అనలేదు. మీ మనసు కష్టపడితే ఆ వ్యాఖ్యలను విత్‌డ్రా చేసుకుంటున్నాను.' అని చెప్పారు.

## ఎల్లమ్మ జాతర లో పాల్గొన్న వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి..

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా... వికారాబాద్ మున్సిపల్ లోని ధన్నారం వార్డులో నిర్వహించిన శ్రీ ఎల్లమ్మ తల్లి జాతర కార్యక్రమంలో గ్రామస్తుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్న వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్. అర్ధ. సుధాకర్ రెడ్డి మరియు శ్రీనివాస్ ముదిరాజ్ ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు వారిని శాలువాలతో



సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ %ఎ% సెల్ జిల్లా కార్యదర్శి జంగయ్య, వెంకట్ రామ్ రెడ్డి, ఆనంద్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..

# మొరాయిస్తున్న దేవాదుల పంపులు.. ఆయకట్టు రైతుల్లో ఆందోళన



**డ్రై రన్‌తో ఆగిన పరిస్థితి**

**- పరిష్కారం కాని స్టార్టింగ్ సమస్య**

**- రేపు.. మాపు అంటూ ప్రభుత్వ ప్రకటనలు**

సత్యమేవ జయతే - వరంగల్

వరంగల్ : దేవాదుల ఎత్తిపోతల మూడో దశలోని దేవన్నపేట పంప్‌హౌస్‌లోని మోటర్లను ఆన్ చేసే ప్రక్రియ ఎంతకీ కొలిక్కి రావడంలేదు. ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలకు, సాగునీటి సరఫరా తీరులోని వైఫల్యాలకు ఎక్కడా పొంతన కుదరడంలేదు. ఎండల తీవ్రతతో యాసంగి పంటలకు ఇబ్బందికరంగా ఉంటున్నది. ఈ తరుణంలో దేవాదుల ప్రాజెక్టు నుంచి సరిపడా సాగునీటిని సరఫరా చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. ఆదివారం సాయంత్రం లేదా సోమవారం ఉదయం దేవనన్నపేటలోని మోటర్లను ఆన్ చేస్తామని సాగునీటి శాఖ ఉన్నతాధికారులు మూడు రోజుల క్రితం ప్రకటించారు. ఇప్పటికీ మోటర్లు ఆన్ కాలేదు. ప్రయోగాత్మకంగా నీరు లేకుండా(డ్రై రన్) మోటర్లను ఆన్ చేశామని, నీటిని పంపింగ్ చేసే విషయంలో సాంకేతిక సమస్యలు వస్తున్నాయని ఓ ఉన్నతాధికారి చెప్పారు. ఆస్ట్రియా కంపెనీ ప్రతినిధులు పర్యవేక్షిస్తున్నార ని, మంగళవారం ఆన్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. పంపుహౌస్‌లోని మోటర్లతో పంపింగ్ విషయంలో సాగునీటి శాఖ అధికారుల ప్రకటనలు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.

– 24గంటల్లో పంపులు ఆన్ చేయాలి: ఎర్రబెల్లి

దేవరుప్పుల: 24గంటల్లో దేవన్నపేట పంప్‌హౌస్ మోటర్లు ఆన్ చేసి దేవాదుల నీటిని వదలకపోతే ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా రైతులతో కలిసి ఆందోళనలు చేపడతామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హెచ్చరించారు. సోమవారం ఆయన హనుమకొండలోని తన నివాసంలో మాట్లాడుతూ.. సోమవారంలోగా నీళ్లిస్తామని అధికారులు హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. మంత్రులు వచ్చి ఆన్ చేస్తారంటూ జాప్యం చేయడమేంటని మండిపడ్డారు. ఎండిన పంటలకు ఎకరాకు రూ.25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని పేర్కొన్నారు.

# టెన్త్ పేపర్ లీక్‌లో కాంగ్రెస్ నేతల అనుచరులు.. ఓ ప్రైవేట్ స్కూల్‌తో డీల్!



**బాగోతం వెనుక కీలక ప్రజాప్రతినిధి ప్రైవేటు పీఏ**

**- ఓ ప్రజాప్రతినిధి పీఏనే కీలకమని ప్రచారం**

సత్యమేవ జయతే - నల్గొండ

నల్గొండ : నల్లగొండ జిల్లా నకిరేకల్‌లో పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ కేసులో పోలీసుల దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రశ్నాపత్రం సోషల్ మీడియాలో షేర్ చేయడం, దానికి సమాధానాలను తయారుచేసి, పంపిణీ చేయడం వెనుక పెద్ద తతంగమే నడిచినట్టు తెలుస్తున్నది. ఇందులో కీలకమైన ప్రశ్నాపత్రాన్ని ఫొటో తీసుకున్న వ్యక్తి చిట్ల ఆకాశ్‌ను పోలీసులు ఏ1గా గుర్తించి అతడితోపాటు మొత్తం 11 మందిపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు.

నిందితుల్లో ఎక్కువమంది అధికార పార్టీకి చెందిన స్థానిక నేతల అనుచరులే కావడం కలకలం రేపుతున్నది. నిందితుల్లో ఏ1 చిట్ల ఆకాశ్ ఓ ప్రజాప్రతినిధి వద్ద డ్రైవర్‌గా, ఏ3 బండి శ్రీను అధికార పార్టీకి చెందిన ఓ మాజీ సర్పంచ్‌కు డ్రైవర్‌గా ఉన్నట్టు తెలుస్తున్నది. ఏ4గా ఉన్న గుడుగుంట్ల శేఖర్ ఓ ప్రైవేట్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తూ అధికార పార్టీ నేతల వెంట తిరుగుతుంటాడని సమాచారం. వీరితోపాటు ఏ2గా చిట్ల శివ, ఏ5గా బ్రహ్మదేవర రవిశంకర్, ఏ6 పోగుల శ్రీరాములు, ఏ7 విద్యార్థి తలారి అఖిల్, ఏ8 విద్యార్థి ముత్యాల వంశీ, ఏ9 వ్యాపారి పల్సా అనిల్‌కుమార్, ఏ10 కార్మికుడు పల్లా మనోహర్‌ప్రసాద్, ఏ11గా రాహుల్ ఉన్నారు.

ఇందులో ప్రజాప్రతినిధికి ప్రైవేట్ పీఏగా చలామణి అవుతున్న వ్యక్తే ప్రశ్నాపత్రం లీకేజీకి ప్లాన్ వేసినట్టు స్థానికంగా ప్రచారం జరుగుతున్నది. తన పీఏను కేసు తప్పించేందుకు సదరు నేత పోలీసులపై ఒత్తిడి తెచ్చి సక్సెస్ అయినట్టు సమాచారం. కాగా, ఓ ప్రైవేటు స్కూల్‌తో భారీ డీల్ మాట్లాడినట్టు తెలుస్తున్నది.

– అనుమానాలెన్నో..

నల్లగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ గోపాల్, డీవో రామ్మోహన్‌రెడ్డి, ఇన్విజిలేటర్ సంధ్యారాణిని విధుల నుంచి తొలిగిస్తున్నట్టు ప్రకటించారు. ప్రశ్నాపత్రం ఫొటోలు తీసేందుకు సహకరించిందని విద్యార్థినిని డిబార్ చేశారు. నిందితులు పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించడం పోలీసుల వైఫల్యమేనని స్పష్టమవుతున్నది. ఈ ఘటనపై విద్యాశాఖ కమిటీ వేసి నివేదికను డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌కు పంపాలి. కానీ, కమిటీ వేసినట్టు డీఈవో ధ్రువీకరించడం లేదు. అధికార పార్టీ నేతల ఒత్తిడి వల్లే గోప్యత పాటిస్తున్నట్టు తెలుస్తున్నది.

# ముగ్గురికి ముకుతాడు
## ఇద్దరు దళిత మంత్రుల కుదింపునకు కసరత్తు



**- నం-2 నుంచి వెనుక వరుసలోకి మరో మంత్రి**

**- మంత్రివర్గ విస్తరణలో వారికి అప్రధాన్య శాఖలు అంటగట్టబోతున్నారంటూ పార్టీ శ్రేణుల్లో చర్చలు**

**- కూలుడు, కుంగుడు గోల శాఖ తనకు వద్దని పట్టుబడుతున్న మరో సీనియర్ మంత్రి**

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : ఆ ముగ్గురు మంత్రులు బలిపీఠానికి చేరువలో ఉన్నారా? మంత్రివర్గ విస్తరణలో వారికి అప్రధాన శాఖలు అంటగట్టబోతున్నారా? లేక అసలుకే ఎసరు వస్తుందా? అంటే 'అవును 'అనే అంటున్నాయి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. త్వరలో జరగబోతున్న మంత్రివర్గ విస్తరణలో ఖమ్మం జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు, ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన మరో మంత్రికి అప్రధాన శాఖలను అంటగట్టేందుకు రంగం సిద్ధమైనట్టు కాంగ్రెస్ శ్రేణులో ప్రచారం జరుగుతున్నది. వీరిలో ఇద్దరు మొదటినుంచీ కాంగ్రెస్ వాదులైన సీనియర్ దళి త మంత్రులు కాగా, మరొకరు మొన్నటి వరకు ముఖ్య నేతకు అత్యంత నమ్మకస్తుడిగా, రాష్ట్రంలో నంబర్ 2 మంత్రిగా చెప్పుకున్న రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారని గాంధీభవన్ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లుల చెల్లింపుల్లో కమీషన్లు, శాఖల్లో పైరవీలు, వివాదాస్పద భూముల సెటిల్‌మెంట్లు, కబ్జాలు తదితర ఆరోపణల నేపథ్యంలో వారిని కీలక శాఖల నుంచి తప్పించి, అప్రధాన శాఖలు అప్పగిస్తారని ప్రచారం జరుగుతున్నది.

ఖమ్మం జి ల్లాకు చెందిన ఇద్దరు మంత్రుల్లో ఒకరు 20% మంత్రిగా, మరొకరు 30% మంత్రిగా విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఇటీవల సెక్రటేరియట్‌లోనే ఒక మంత్రి చాంబర్ ఎదుట కాంట్రాక్టర్లు ధర్నా చేసిన నేపథ్యంలో ఢిల్లీ అధిష్ఠానం సీరియస్‌గా ఉన్నట్టు తెలిసింది. ఈ సంఘటనపై ఢిల్లీ దూత ఒకరు హైదరాబాద్‌కు వచ్చి విచారణ చేసి వెళ్లినట్టు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. భూముల వ్యవహారాలు చక్కబెట్టిన ఒక మంత్రి ప్రతి పనిలోనూ 30% వాటా తీసుకున్నట్టు అధిష్ఠానం వద్ద ఆధారాలు ఉన్నాయనే ప్రచారం జరుగుతున్నది. అతి తక్కువ కాలంలో బలమైన ఆర్థికశక్తిగా ఎదిగిన ఆ మంత్రిని పూర్తిగా తప్పించే ఆ లోచనతో అధిష్ఠానం ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. మెదక్ జిల్లాకు చెందిన సీనియర్ మంత్రిపై కూడా ఉద్యోగుల బదిలీలు, డిప్యూటేషన్లు, పరికరాల కొనుగోళ్లలో పర్సెంటేజ్ తీసుకుంటున్నారనే ఆరోపణలు ఢిల్లీ అధిష్ఠానానికి చేరినట్టు గాంధీభవన్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఈ ముగ్గురిపై వేటు తప్పదని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.

– కూలుడు..కుంగుడు గొడవలే..

సీనియర్ మంత్రి ఒకరు ప్రస్తుతం త నకున్న ఒక శాఖను వద్దంటే వద్దని చెప్తున్నట్టు కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక వెలుగు వెలిగిన ఆ శాఖ, ఇప్పుడు తనకు గుదిబండ తీరుగా ఉన్నదని నేరుగా ఢిల్లీ అధిష్ఠానానికే ఆయన చెప్పినట్టు కాం గ్రెస్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. తాను పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి కూలుడు, కుంగుడు, కేసులు, క మిషన్ల గొడవలు తప్ప మరో పనే లేదని ఆవేదన వ్యక్తంచేసినట్టు తెలిసింది. నిరుడు ఆ శాఖకు రూ.వేల కోట్లు కేటాయించి ప్రాజెక్టు పనులను పరుగులు పెట్టించారని, ఇప్పుడు ఆ శాఖకు అరకొర నిధులే కేటాయిస్తున్నారని, శాఖను తొలగించి మరో కీలకమైన శాఖ ఇవ్వాలని ఇప్పటికే ఆయన అధిష్ఠానాన్ని కోరినట్టు తెలిసింది. మొత్తానికి నలుగురు మంత్రుల శాఖల్లో మార్పులు చేర్పుల మీద కసరత్తు చేస్తున్నట్టు, ఇందులో ఇద్దరికి అసలుకే ఎసరు వచ్చే అవకాశాలు కూడా లేకపోలేదని కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నది.

# విద్యా సంస్థల్లో ర్యాగింగ్ భూతానికి 51 మంది బలి

సత్యమేవ జయతే - న్యూఢిలీ

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో ర్యాగింగ్ భూతానికి 2022-24 మధ్య కాలంలో 51 మంది బలైపోయారు. పోటీ పరీక్షల శిక్షణా కేంద్రం కోటాలో విద్యార్థుల ఆత్మహత్యలతో ఈ సంఖ్య దాదాపు సమానం. సొసైటీ ఎగెనెస్ట్ వయలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్ ప్రచురించిన 'భారత దేశంలో ర్యాగింగ్ పరిస్థితి, 2022-24' నివేదిక ఈ వివరాలను వెల్లడించింది. ర్యాగింగ్ ఘటనలపై ఫిర్యాదులు అత్యధికంగా వైద్య కళాశాలల నుంచి వస్తున్నాయని తెలిపింది. జాతీయ యాంటీ ర్యాగింగ్ హెల్ప్‌లైన్‌కు 1,946 కళాశాలల నుంచి 3,156 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో 38.6 శాతం వైద్య కళాశాలల నుంచి వచ్చాయి. ఈ ఫిర్యాదులు కేవలం హెల్ప్‌లైన్ ద్వారా నమోదైనవేనని, నేరుగా కళాశాలలు, పోలీసులకు బాధితులు చేసిన ఫిర్యాదులు ఇంకా ఎక్కువే ఉంటాయని ఈ నివేదిక రూపకర్తలు తెలిపారు. 2022-24 మధ్య రాజస్థాన్‌లోని కోటాలో 57 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. కళాశాలలు యాంటీ ర్యాగింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేయాలని ఈ నివేదిక సూచించింది. ఈ స్క్వాడ్‌ను సంప్రదించేందుకు ఫోన్ నంబరు తదితర వివరాలను కొత్త విద్యార్థులకు తెలియజేయాలని పేర్కొంది.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశం ముందుకెళ్తుంది : ఎమ్మెల్యే సబిత



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : మహిళలు అన్ని రంగాలలో రాణించినప్పుడే దేశం అన్ని రంగాలలో ముందుకెళ్తుందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. అష్టలక్ష్మి మహిళా మండలి స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వాసవి కాలనీ ఆధ్యాత్మిక కేంద్రంలో నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో మహిళలు, పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. ఒకప్పుడు మహిళలు వంటింటికే పరిమితమయ్యేవారని, కానీ నేడు మహిళలు సమాజంలో ముందుకెళ్తున్నారంటే వారి వెనకాల కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఉంటుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలు అన్ని రంగాలలో ముందుకు దూసుకెళ్తున్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చి ఐదు సంవత్సరాలు అయిందన్నారు. అష్టలక్ష్మి మహిళా మండలి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టడం గర్వించదగ్గ విషయం అన్నారు. రానున్న రోజుల్లో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని చేపట్టాలని ఆమె ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య చైర్మన్ కాల్వ సుజాత, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, స్థానిక కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు గౌరీ శెట్టి చంద్రశేఖర్, మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, సామాజిక సేవ వేత్త చిలుక మధుర ఉపేందర్ రెడ్డి, నాయకులు నేలకొండ శ్రీనివాస్ రెడ్డి, కొండ శ్రీనివాస్ , సిద్ధగోని వెంకటేష్ గౌడ్ ,రామ్ నరసింహ గౌడ్, పెంబర్తి శ్రీనివాస్, జగన్మోహన్ రెడ్డి, రమేష్ కురుమ తదితరులు ఉన్నారు.

# ట్యాక్స్ కట్టకపోతే ఆస్తులు సీజ్.. ఆస్తి పన్ను వసూలులో జీహెచ్ఎంసీ దూకుడుసీజ్



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ పరిధిలో ఆస్తి పన్ను వసూళ్లపై జీహెచ్ఎంసీ అధికారులు దూకుడును పెంచారు. వార్షిక ఏడాది మరో వారం రోజుల్లో ముగుస్తున్న నేపథ్యంలో వార్షిక ఏడాది లక్ష్యాన్ని సాధించే దిశగా జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీనిలో భాగంగా రోజువారి లక్ష్యాలతో ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే సర్కిల్ వారీగా మొండి బకాయిదారుల జాబితాలను సిద్ధం చేసిన అధికారులు%ౌ% రెవెన్యూ డాకెట్ల వారిగా బకాయిదారులను కలుస్తూ ఒత్తిడి పెంచుతున్నారు. పన్నులు చెల్లించని వారికి జీహెచ్ఎంసీ రెవెన్యూ చట్టం ప్రకారం రెడ్ నోటీసులను జారీ చేస్తున్నారు. ఇంటికి వెళ్లి పనులు చెల్లించాలని కోరడంతోపాటు తరచూ ఫోన్లు చేసి విజ్ఞప్తి చేస్తున్నారు. అయినప్పటికీ స్పందించని బకాయిదారుల ఆస్తులను జప్తు చేస్తున్నారు.

జంట సర్కిళ్ల టార్గెట్ రూ. 207 కోట్లు

కూకట్‌పల్లి, మూసాపేట సర్కిళ్ల పరిధిలో ఈ ఏడాది ఆస్తి పన్ను వసూళ్ల టార్గెట్‌ను రూ.207 కోట్లుగా నిర్ధారించగా, ఇప్పటికే రూ. 176 కోట్లు వసూళయ్యాయి. ఇంకా రూ.31 కోట్లు బకాయిలు వసూలు చేయాల్సి ఉంది. సర్కిళ్ల వారీగా పరిశీలిస్తే మూసాపేట సర్కిల్‌లో ఈ ఏడాది లక్ష్యం రూ.116 కోట్లు కాగా.. ఇప్పటికే రూ.91 కోట్లు వసూలు చేశారు. ఇంకా రూ.18 కోట్లు వసూలు చేయాల్సి ఉంది. అలాగే కూకట్‌పల్లి సర్కిల్ లక్ష్యం రూ.91 కోట్లు కాగా.. ఇప్పటికే రూ.78 కోట్లు వసూలు అయ్యాయి. ఇంకా రూ.13 కోట్లు వసూలు చేయాల్సి ఉంది.

ఆస్తులు సీజ్ అస్త్రం

కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో ఆస్తి పన్ను చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారి ఆస్తులను జప్తు చేస్తున్నారు. ఇప్పటికే మూసాపేట సర్కిల్‌లో పదికి పైగా.. కూకట్‌పల్లి సర్కిల్‌లో నాలుగు ఆస్తులను జప్తు చేశారు. అలాగే మొండి బకాయిదారులకు రెడ్ నోటీసులు జారీ చేస్తూ%ౌ% పలువురి ఆస్తులను సీజ్ చేస్తామని హెచ్చరికలు చేస్తున్నారు. మరోవైపు వన్ టైం సెటిల్మెంట్ (ఓటీఎస్) స్కీం పై బకాయిదారులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. ఆఫర్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు.

**మే నుంచి ఏటీఎం చార్జీల వాత.. ఇక విత్‌డ్రా చేసినా, బ్యాలెన్స్ ఎంక్వైరీ చేసినా బాదుడే**

**- విత్‌డ్రాయల్స్, బ్యాలెన్స్ ఎంక్వైరీపై పెరగనున్న చార్జీలు**



సత్యమేవ జయతే - న్యూఢిల్లీ

న్యూఢిల్లీ : ఏటీఎంలో నగదు ఉపసంహరణ, బ్యాలన్స్ చెక్ లావాదేవీలపై చార్జీలు మే 1 నుంచి పెరుగుతాయి. ఖాతా ఉన్న హెూం బ్యాంక్ నెట్‌వర్క్ ఏటీఎం నుంచి కాకుండా ఇతర బ్యాంక్ నెట్‌వర్క్‌లోని ఏటీఎం నుంచి లావాదేవీలను జరిపే వారిపై ఈ భారం పడుతుంది. ఇతర బ్యాంకుల ఏటీఎంల ద్వారా మెట్రో నగరాల్లో నెలకు 5 లావాదేవీలు, నాన్ మెట్రో ప్రాంతాల్లో నెలకు మూడు లావాదేవీలు ఉచితంగా జరుపుకోవచ్చు.

ఈ పరిమితి దాటిన తర్వాత జరిపే ప్రతి లావాదేవీపైనా అదనపు భారం పడుతుంది. నగదు ఉపసంహరణ రుసుము ప్రతి లావాదేవీకి రూ.17 నుంచి రూ.19కి పెరుగుతుంది. బ్యాలన్స్ ఎంక్వైరీ ఫీజు ప్రతి లావాదేవీకి రూ.6 నుంచి రూ.7కు పెరుగుతుంది. నిర్వహణ వ్యయాలు పెరుగుతున్నందు వల్ల ఈ రుసుములను పెంచాలని వైట్ లేబుల్ ఏటీఎం ఆపరేటర్లు చాలా కాలం నుంచి కోరుతున్నారు.

## తవుడును అంత తేలిగ్గా తీసిపారేయవద్దు.. ఎన్నో పోషకాలకు నెలవు ఇది..!



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు
పశువులకు దాణాగా తవుడు వేస్తుంటారన్న విషయం అందరికీ తెలిసిందే. తవుడులో ఎన్నో పోషకాలు ఉంటాయి. ధాన్యం పొట్టు కనుక ఇందులో అనేక పోషకాలు లభిస్తాయి. కాబట్టే ఆ తవుడును తినే పశువులు ఆరోగ్యంగా ఉంటున్నాయి. కానీ మనం పాలిష్ చేసిన బియ్యాన్ని తింటున్నాం. రోగాల బారిన పడుతున్నాం. అయితే తవుడును కూడా తినవచ్చని ప్రకృతి వైద్య నిపుణులు చెబుతున్నారు. తవుడును నేరుగా తినలేకున్నా దాంతో టీ డికాషన్ తయారు చేసి తాగవచ్చు. మీరు తినే ఆహారాలపై కాస్త చల్లి తినవచ్చు. ఎన్నో పోషకాలకు నెలవుగా ఉండే తవుడును తినడం వల్ల అనేక లాభాలు ఉంటాయని పోషకాహార నిపుణులు సైతం చెబుతున్నారు. తవుడులో ఫినోలిక్ సమ్మేళనాలు ఉంటాయి.

గుండె పోటు రాదు..

ముఖ్యంగా ఫెరూలిక్ యాసిడ్, పి-కౌమారిక్ యాసిడ్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ వల్ల శరీరానికి కలిగే నష్టాన్ని తగ్గిస్తాయి. దీంతో క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. తవుడులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు వాపులను తగ్గించడంలోనూ ముఖ్య పాత్ర పోషిస్తాయి. దీని వల్ల ఆర్థరైటిస్ నొప్పులు ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ముఖ్యంగా కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం తవుడును తినడం వల్ల శరీరంలోని అనేక కణాలు ఉత్తేజితం అవుతాయి. ఇవి రోగాల నుంచి మనల్ని రక్షిస్తాయి. ఇన్‌ఫెక్షన్లు రాకుండా చూస్తాయి.

జీర్ణ వ్యవస్థకు..

తవుడులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. దీంతో రోజూ సాఫీగా విరేచనం అవుతుంది. పేగుల్లో మలం సులభంగా కదులుతుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది జీర్ణ వ్యవస్థ ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం తవుడును తీసుకోవడం వల్ల లాక్టోబేసిల్లస్ బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తుంది. అలాగే మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకునేలా చేస్తుంది. కనుక తవుడును ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇక దీన్ని తింటే గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

కొలెస్ట్రాల్‌కు చెక్..

తవుడులో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి గుండె జబ్బులు వచ్చే ప్రమాదాలను నివారిస్తాయి. తవుడును ఆహారంలో భాగం చేసుకుంటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా నివారించవచ్చు. తవుడు నుంచి తయారు చేసే రైస్ బ్రాన్ ఆయిల్ మనకు మేలు చేస్తుంది. ఈ ఆయిల్ గుండెకు ఆరోగ్యాన్ని అందిస్తుంది. రైస్ బ్రాన్ ఆయిల్‌లో ఫైటో కెమికల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి గుండెను రక్షిస్తాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం తవుడును ఆహారంలో భాగం చేసుకుంటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. గుండె పోటు వచ్చే ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది. తవుడు వల్ల షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. క్యాన్సర్ కణాలు పెరగవు. అధిక బరువు తగ్గుతారు. ఇంకా ఎన్నో లాభాలు దీని వల్ల ఉంటాయి. కనుక తవుడును కచ్చితంగా తీసుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

## క్షయను జయిద్దాం

క్షయను యిద్దాం
సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు క్షయ%ొ% అనుక్షణం భయపెట్టించే అంటువ్యాధి. నాలుగు వేల సంవత్సరాలుగా మానవ మనుగడను శాసిస్తున్న మహమ్మారి. భూమ్మీద క్షయ వ్యాధిగ్రస్తులు అధికంగా ఉన్నది భారతదేశంలోనే. ప్రపంచవ్యాప్తంగా సుమారు కోటి ఎనభై లక్షల మంది టీబీతో బాధపడుతుండగా, అందులో నాలుగో వంతు మనదేశంలోనే ఉండటం ఆందోళనకరం. ప్రతి మూడు నిమిషాలకు ఒక రోగి క్షయతో మరణిస్తున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఈ దుస్థితికి కారణం ఈ వ్యాధి గురించి ప్రజల్లో అవగాహన లేకపోవడం. నిర్లక్ష్యం. క్షయ ప్రధానంగా ఊపిరితిత్తులకు సోకినప్పటికీ, ఇతర అవయవాలకు కూడా ప్రమాదం పొంచి ఉంటుంది. కాబట్టి, రోగులను దీర్ఘకాలం పాటు పీడించే ఈ ప్రాణాంతకమైన వ్యాధి పూర్వాపరాలను తెలుసుకోవడం తప్పనిసరి.
మనదేశంలో రోజుకు ఎంతోమంది క్షయతో మరణిస్తున్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) లెక్కలు వెల్లడిస్తున్నాయి. అందులోనూ ముఖ్యంగా హెచ్‌ఐవీ, క్యాన్సర్ రోగులు, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడే రోగులు ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తున్నది. ఇలా ఉంటే 1882 మార్చి 24న క్షయవ్యాధికి కారణమయ్యే సూక్ష్మజీవిని జర్మనీ శాస్త్రజ్ఞుడు రాబర్ట్ కోచ్ కనుక్కొన్నాడు. వ్యాధి నివారణకు శ్రీకారం చుట్టాడు. దీనికి గుర్తుగా వందేండ్ల తర్వాత నుంచి ఏటా మార్చి 24ను ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినంగా జరుపుకొంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ వ్యాధి గురించి అవగాహన చేసుకుందాం.

ఎలా వస్తుంది?

ఈ వ్యాధి 'మైకోబ్యాక్టీరియం ట్యూబర్‌క్యులోసిస్' అనే బ్యాక్టీరియా వల్ల వస్తుంది. దీన్ని ట్యూబర్‌క్యులోసిస్ (టీబీ) అని కూడా పిలుస్తారు. ఈ వ్యాధిగ్రస్తులు మాట్లాడినప్పుడు, దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, ఉమ్మివేసిన సందర్భాల్లో గాలిలోకి విడుదల అయ్యే తుంపర్ల వల్ల చుట్టుపక్కల వారికి క్షయ సోకుతుంది. ఈ వ్యాధి రెండు రకాలు. మొదటిది ఊపిరితిత్తుల క్షయ, రెండోది ఇతర అవయవాల క్షయ. ఒకరి నుంచి మరొకరికి వ్యాపించేది ఊపిరితిత్తుల క్షయ.
వ్యాధి లక్షణాలు2 వారాలు లేదా అంతకంటే ఎక్కువ రోజులు దగ్గు రావడం.సాయంత్రం, రాత్రి సమయాల్లో జ్వరం, చెమటలు పట్టడం.అవాంఛనీయంగా బరువు తగ్గడం.ఆకలి మందగించడం.ఆయాసం, నీరసించిపోవడం.దగ్గుతోపాటు తెమడలో రక్తం పడటం.ఎలా నిర్ధారిస్తారు?తెమడ పరీక్ష ద్వారా వ్యాధిని గుర్తిస్తారు. ప్రత్యేక సందర్భాల్లో డీఎన్‌ఏ పరీక్ష ద్వారా కూడా బ్యాక్టీరియాను గుర్తిస్తారు.క్షయను వందశాతం నివారించవచ్చు. అయితే, వ్యాధిని సకాలంలో గుర్తిస్తేనే ఇది సాధ్యమవుతుంది. ఈ దిశగా ముందుగా క్షయ వ్యాధిపై ప్రజల్లో పూర్తి అవగాహన ఉండాలి. వ్యాధి లక్షణాలు కనిపించగానే, లేదంటే రెండు వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు ఉంటే వెంటనే వైద్యులను సంప్రందించి క్షయ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి. వ్యాధి ఉన్నట్టు తేలితే వెంటనే మందులు వాడటం మొదలుపెట్టాలి. వైద్యులు సూచించిన మందులను రోగి తు.చ. తప్పకుండా ఆరు నెలలు వాడితే వ్యాధి పూర్తిగా నయమవుతుంది. కానీ, కొంతమంది దగ్గు, జ్వరం తగ్గగానే నెల రోజుల్లోనే మందులు మానేస్తుంటారు. ఇది చాలా ప్రమాదకరం. దీనివల్ల రెండో రకం క్షయ, అంటే మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ ఎండీఆర్ టీబీ వస్తుంది. దీని చికిత్స కాలం 9 నెలల నుంచి ఏడాది కాలం దాక ఉంటుంది. ఈ రకం క్షయకు చికిత్స వ్యయం కూడా ఎక్కువే. పైగా దుష్ప్రభావాలూ అధికంగా ఉంటాయి.ఈ దశలో కూడా మందులు వాడటం నిర్లక్ష్యం చేస్తే వ్యాధి మరింత ముదురుతుంది. ఎక్స్‌టెన్సివ్‌లీ డ్రగ్ రెసిస్టెంట్ ఎక్స్‌డీఆర్ టీబీగా రూపాంతరం చెందుతుంది. ఈ దశలో చికిత్స అందించినా పెద్దగా ప్రయోజనం ఉండదు! ఈ మధ్యకాలంలో ఎండీఆర్, ఎక్స్‌డీఆర్ కేసుల సంఖ్య పెరుగుతుండటం బాధాకరం. కాబట్టి, క్షయ గురించి అవగాహన కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ప్రజలు కూడా క్షయ పట్ల అప్రమత్తంగా ఉండాలి. దేశంలో 40 శాతం కన్నా ఎక్కువ మంది వరకు టీబీ ఇన్ఫెక్షన్‌కు లోనైన వాళ్లు ఉంటారు. అయితే, ఇన్ఫెక్షన్‌కు గురైన వాళ్లందరికీ క్షయ రాదు. వాళ్లలో రోగ నిరోధక శక్తి తగ్గడం, తగిన పోషకాహారం తీసుకోని సందర్భంలో ఇన్ఫెక్షన్ వ్యాధిగా మారే ప్రమాదం ఉంది. హ్యూమన్ ఇమ్యూనో వైరస్ (హెచ్‌ఐవీ), క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధి బాధితుల్లో టీబీ వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయి. సకాలంలో వ్యాధిని నిర్ధారించి, కచ్చితమైన మోతాదులో, పూర్తికాలం మందులు వాడితే టీబీని 6 నెలల్లో వంద శాతం నివారించవచ్చు.డ్రగ్ రెసిస్టెంట్ కేసులకూ మందులుడ్రగ్ రెసిస్టెంట్ కేసులకు అంటే మందులు వాడిన తర్వాత, వివిధ కారణాల వల్ల రెండోసారి టీబీ బారినపడిన రోగులకు ప్రస్తుతం మంచి మందులు అందుబాటులో ఉన్నాయి. గతంలో డ్రగ్ రెసిస్టెంట్ కేసుల్లో కేవలం 30 శాతం మాత్రమే ఫలితాలు ఉండేవి. ఇప్పుడు 60 నుంచి 65 శాతం వరకు ఫలితాలు

# రియల్ ధమాల్.. ఏడాదిన్నరగా పడిపోయిన క్రయవిక్రయాలు!

**హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ రంగం పతనం**

**- రియల్టీ కుప్పకూలింది.. హైడ్రాకు థాంక్స్: అక్బర్**

**- హైడ్రా పుణ్యంతో రియల్ కుదేలు: వివేకానంద**

**- ఏ మెట్రో నగరంలోనూ లేని ప్రతికూలత**

**- నిరుటితో పోలిస్తే 47% తగ్గిన ఇండ్ల అమ్మకం**

**- ప్రాప్ ఈక్విటీ సంస్థ సర్వేలో వెల్లడైన అంశం**



సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : అంతర్జాతీయ మౌలిక సదుపాయాలతో దేశంలోనే ఇతర అన్ని మెట్రో నగరాలకంటే హైదరాబాద్ మహానగరంలో రియల్ ఎస్టేట్ రంగం జెట్ స్పీడ్‌తో ఎదుగుతున్నది.. ఇది ఏడాదిన్నర క్రితం మాట. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా విధానాలతో హైదరాబాద్ సహా తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ రంగం కుదేలైంది.. ఇది నేటి మాట. దేశంలోని ఇతర మెట్రో నగరాలనే వెనక్కి నెట్టిన హైదరాబాద్ రియల్ రంగం, నేడు ఇతర నగరాల కంటే వెనుకబడి నేలచూపులు చూస్తున్నది. ఇదే విషయాన్ని ప్రాప్ ఈక్విటీ అనే సంస్థ తన సర్వే ద్వారా రుజువు చేసింది. హైడ్రా చర్యలతోనే హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలిందని సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లోనూ బీఆర్‌ఎస్, ఎంఐఎం సభ్యులు ప్రభుత్వంపై
ద , ́ ్వ జ ఎ ా ు త ా ్ ం ́ ు .
హైదరాబాద్ సహా రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయి. ఏడాదిన్నర కాలం దాకా దేశంలోనే ఇతర మెట్రో నగరాలను వెనక్కినెట్టి రియల్ రంగంలో దూసుకుపోయిన హైదరాబాద్ మార్కెట్ ఇప్పుడు వేగంగా పడిపోతున్నది. రాష్ట్రం ఆవిర్భావం అనంతరం అభివృద్ధి చెందుతూ రాగా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తీవ్ర నష్టాలను చవిచూస్తున్నది. గడిచిన ఏడాదిన్నర కాలంగా నగరంలో జరిగిన క్రయవిక్రయాలు, లీజు లావాదేవీలను పరిగణనలోకి తీసుకుని తాజాగా ప్రాప్‌ఈక్విటీ సంస్థ ఇదే విషయాన్ని కుండబద్దలు కొట్టింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలోని వాస్తవ పరిస్థితులను వెలుగులోకి తీసుకొస్తూ పలు అంశాలతో నివేదికను విడుదల చేసింది.

లోక్‌సభ ఎన్నికల నుంచి డౌన్‌ఫాల్

లోక్‌సభ ఎన్నికల తర్వాత రియల్ ఎస్టేట్ రంగం కుదేలవుతూ వచ్చింది. ఇప్పుడు మరింత ఊబిలోకి కూరుకుపోయింది. కొన్ని నెలల కిందట వచ్చిన సర్వేల్లో గరిష్ఠంగా మునుపటితో పోలిస్తే 22% క్రయ, విక్రయాలు తగ్గినట్టుగా తేలింది. కానీ తాజా సర్వేలో ఏకంగా 47% అమ్మకాలు పడిపోవడం గమనార్హం. నిరుడు తొలి త్రైమాసికంలో 20,835 యూనిట్లను విక్రయించగా, ఈ ఏడాదిలో అమ్మకాలు 11,114 యూనిట్లకు పడిపోయినట్టు తేలింది. పడిపోయిన యూనిట్ల విలువ కనీసం రూ. 6 వేల కోట్ల నుంచి రూ.7వేల కోట్ల మేర ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు ఏటా వచ్చే ఆదాయాన్ని చూస్తే నిరుడి కంటే దాదాపు రూ.6 వేల కోట్లకు పైగా తగ్గడం ఈ సర్వేకు అద్దం పట్టేలా ఉన్నది. ఇతర మెట్రో నగరాల్లో ము నుపటితో పోలిస్తే అమ్మకాలు తగ్గినా, హైదరాబాద్‌లో పెరిగిన దాఖలాలు ఉన్నాయి. రియల్ ధమాల్‌లో హైదరాబాద్ తర్వాత ముంబై, కోల్‌కతా, థానే ఉన్నప్పటికీ హైదరాబాద్ మార్కెట్‌కు సారూప్యత ఉండే బెంగళూరు, చెన్నైలో సానుకూల అమ్మకాలు నమోదైనట్టు నివేదికలో వెల్లడయ్యాయి.

**వివిధ నగరాల్లో అమ్మకాలు**

| నగరం | 2024 | 2025 | తేడా |
|---|---|---|---|
| హైదరాబాద్ | 20835 | 11114 | -47 % |
| ముంబై | 16204 | 10432 | -36 % |
| కోల్‌కతా | 5882 | 4219 | -28 % |
| థానే | 26234 | 19254 | -27 % |
| ఢిల్లీ | 10235 | 11221 | -10 % |
| చెన్నయ్ | 4962 | 4858 | -10 % |
| బెంగళూరు | 16768 | 18508 | 10 % |
| నవీముంబై | 9218 | 8551 | -7 % |

హైడ్రాతో హైదరాబాదీలు ఇక్కట్లపాలు : ఎమ్మెల్యే వివేకానంద

హైడ్రా పుణ్యమా అని హైదరాబాద్ పరిధిలో రియల్ ఎస్టేట్ కుదేలైందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద విమర్శించారు. హైడ్రాతో నగర ప్రజలతోపాటు బిల్డర్లు తీవ్రనష్టాలపాలై ఏకంగా తనువులే చాలిస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. అసెంబ్లీలో సోమవారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ ఇండస్ట్రీస్, ఎలక్ట్రానిక్స్, ఐటీ, కమ్యూనికేషన్స్ తదితర శాఖల బడ్జెట్ పద్దులపై జరిగిన చర్చలో ప్రభుత్వ వైఖరిపై నిప్పులు చెరిగారు. హెచ్‌ఎండీఏ ఆదాయం ఏటా రూ.120 నుంచి రూ.200 కోట్లు వరకు ఉండేదని, ఈ ఏడాదిలో రూ.50 కోట్ల కంటే తక్కువగా పడిపోయిందని తెలిపారు.

హైడ్రాతో కుప్పకూలిన రియల్ ఎస్టేట్: అక్బరుద్దీన్

హైడ్రాతో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని ఎంఐఎం శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ ఆందోళన వ్యక్తంచేశారు. అసెంబ్లీలో బడ్జెట్ పద్దులపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. 'హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోయింది.. మార్కెట్ దెబ్బతిన్నది. దీనికి కారణమైన హైడ్రాకు.. మూసీ కూల్చివేతలకు కృతజ్ఞతలు' అంటూ వ్యంగ్యాస్త్రాలను సంధించారు.

## వేసవిలో శరీరాన్ని కూల్ కూల్‌గా ఉంచాలంటే..




సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు
వేసవి కాలం వచ్చేసింది. ఉష్ణోగ్రతలను శరీరం తట్టుకోలేని పరిస్థితి నెలకొంది. అలాంటి వేళ.. శరీరం కూల్ కూల్‌గా ఉంచేందుకు టిప్స్ ఫాలో అవుతే సరిపోతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వేసవి కాలంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా.. ఆరోగ్య పరిస్థితి పూర్తిగా తలకిందులవుతోంది. కరోనా వచ్చి వెళ్లిన తర్వాత.. ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఈ విషయం అందరికి తెలిసిందే.వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి. దీంతో డీ హైడ్రేషన్, అలసట, సన్ స్ట్రోక్ తదితర సమస్యలను చుట్టుముడతాయి. అలాంటి వేళ.. శరీరానికి చలువ చేసే ఆహారం, పానీయాలను తీసుకోవాల్సి ఉంటుందని ఆరోగ్య నిపుణులు కీలక సూచినలు చేస్తున్నారు.
నీటి శాతం అధికంగా ఉండే పండ్లు.. పుచ్చకాయ, బత్తాయి, ద్రాక్ష వంటి ఆహార పదార్థాలు తీసుకోవాలి. ఇవి శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతాయి. పుచ్చకాయలో 92 శాతం నీరు ఉంటుంది. ద్రాక్ష కాయల్లో అధికంగా నీటితోపాటు విటమిన్ సీ ఉంటుంది. యాంటీఆక్సిడెంట్లను సైతం ఇవి అందిస్తాయి. ఇక బత్తాయి రసం శరీర ఉష్ణోగ్రతలను సమతుల్యంగా ఉంచడంలో సహాయ పడుతోంది.
ఇక కూరగాయా విషయానికి వస్తే.. క్యారెట్, టమాటాలోపాటు దోసకాయలు తీసుకోవాలి. వీటిలో నీటి శాతంతోపాటు విటమిన్ సీ సైతం అధికంగా ఉంటుంది. వీటిని సలాడ్‌లగా చేసుకొని తీసుకొంటే.. ఆరోగ్యానికి మంచిది.
పెరుగు లేదా మజ్జిగ తీసుకోవాల్సి. పెరగులో ప్రోబయోటిక్స్ ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరుస్తోంది. అలాగే శరీరాన్ని సైతం చల్లబరస్తోంది. ఇక మజ్జిగలో ఉప్పు, జలకర్ర వేసుకొని తాగడం వల్ల..ఎండ వేడి తీవ్ర వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గించుకోవచ్చు. ఆ క్రమంలో రోజుకు ఒక గ్లాస్ మజ్జిగ తీసుకోవడం వల్ల శరీరాన్ని కూల్ కూల్‌గా ఉంచుతోంది.
అలాగే కొబ్బరి నీళ్లు తీసుకోవచ్చు. వీటిలో ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. ఇవి శరీరంలో నీటి సమతుల్యతను కాపాడుతోంది. ఒక గ్లాసు కొబ్బరి నీళ్లు తాగడం వల్ల డీహైడ్రేషన్‌ను నివారించవచ్చు. దీంతో శరీరం తాజాగా ఉంటుంది.
బార్లీ, రాగి జావా వంటివి శరీరాన్ని చల్లబరుస్తాయి. రాగి జావాలో చిటికెడు పంచదార లేదా ఉప్పు కలిపి తాగితే శరీరంలోని వేడిని నియంత్రిస్తుంది. ఇవి శక్తిని తక్షణ శక్తిని ఇవ్వడంతో పాటు జీర్ణక్రియను సులభం చేస్తాయి.
వేసవి కాలం.. వీటిని తీసుకోక పోవడం ఉత్తమం.. మసాలాలు, నూనెతో చేసిన ఆహారం, మద్యం వంటివి తీసుకోకూడదు. ఎందుకంటే ఆయా ఆహార పదార్థాలు శరీరంలో వేడిని పెంచుతాయి. అందువల్ల వీటిని సాధ్యమైనంత దూరంగా ఉండాలి. అలాగే వేసవిలో కాటన్ దుస్తులు వాడుతూ.. తేలికగా జీర్ణమయ్యే అహారాన్ని తీసుకోవడం వల్ల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చు. వేసవిలో రోజుకు రెండు నుంచి మూడు లీటర్ల నీటిని తీసుకోవడం వల్ల శరీరంలోని వేడిని దూరం చేస్తుంది.
(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

## కేంద్ర మంత్రి బండి సంజయ్ పై నిరాధార ఆరోపణలు చేసినందుకు కేసు నమోదు, చట్టపరమైన చర్యలు కోరుతూ కాగజ్నగర్ రూరల్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నాయకులు

సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : తెలంగాణ రాష్ట్ర కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు మరియు కేంద్ర మంత్రి బండి సంజయ్ , భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్ ) పార్టీ అధ్యక్షులు మరియు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కెసిఆర్) గారిపై నిరాధారమైన, అప్రమాణికమైన ఆరోపణలు చేసారు. "కెసిఆర్ గారికి బీదర్ లో దొంగ నోట్ల ప్రింటింగ్ ప్రెస్ ఉంది, ఎన్నికల్లో ఆ నోట్లు ఓటర్లకు పంపిణీ చేశారు" అని పేర్కొన్నారు. ఈ ఆరోపణలు ఎలాంటి నిరూపిత ఆధారాలు లేకుండా, ప్రజల మనస్సులలో గందరగోళాన్ని సృష్టించే ఉద్దేశ్యంతో చేయబడ్డాయి. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, కెసిఆర్ గారి అనుచరులు మరియు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది ప్రజల భావాలు ఈ అసత్య వ్యాఖ్యలతో దెబ్బతిన్నాయి. బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు కెసిఆర్ గారి పరువు, ప్రతిష్ఠ మరియు బీఆర్ఎస్ పార్టీ యొక్క విలువలను దెబ్బతీస్తున్నాయి.
ఒక కేంద్ర మంత్రి అనే బాధ్యతాయుతమైన స్థానంలో ఉండి, నిరాధార ఆరోపణలు చేయడం చట్టరీత్యా తీవ్రమైన నేరం.



# దిగజారిన రక్షణ.. చేజారిన భద్రత

**రెండ్రోజుల్లో రెండు అత్యాచారయత్నాలు**

**- ఓ సహ నటిపై..ఎంఎంటీఎస్‌లో వెళ్తున్న యువతిపై..**

**- నగరంలో అతివలకు భద్రత కరువు**



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : హైదరాబాద్ నగరం రోజురోజుకూ భయానకంగా మారుతోంది. నిర్భయ లాంటి కఠిన చట్టాలు ఉన్నా మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు ఆగడం లేదు. కామాంధులు రోజురోజుకూ రెచ్చిపోతూ దారుణాలకు పాల్పడుతున్నారు. వరుస ఘటనలతో సిటీలో మహిళలు బెంబేలెత్తిపోతున్నారు. ప్రధానంగా రెండురోజుల్లో రెండు ఘటనలు జరగడం, అది కూడా నగరం నడిబొడ్డున ఒకరిపై, వేలాది మంది ప్రయాణించే ఎంఎంటీఎస్ ట్రైన్‌లో మరొకరిపై జరిగిన అత్యాచారయత్నాలతో దుండగులు పోలీసులకు సవాల్ విసురుతున్నారు.

సోమవారం సికింద్రాబాద్ నుంచి మేడ్చల్ వెళ్తున్న ఎంఎంటీఎస్ ట్రైన్‌లో యువతిపై అత్యాచారయత్నం జరిగింది. మేడ్చల్‌లోని హాస్టల్‌లో ఉంటున్న అనంతపురం జిల్లా ఉరవకొండకు చెందిన యువతి(23) సెల్‌ఫోన్ పాడవ్వడంతో రిపేర్ కోసం శనివారం రాత్రి సికింద్రాబాద్‌కు వచ్చింది. సెల్‌ఫోన్ బాగు చేయించుకున్న తర్వాత తిరిగి ఎంఎంటీఎస్‌లో మేడ్చల్ బయలుదేరింది. మహిళల కోచ్ అయితే సురక్షితమనుకున్న ఆ యువతి అందులో ఎక్కింది. కోచ్‌లో తనతో పాటు ఉన్న మరో ఇద్దరు మహిళలు అల్వాల్‌లో దిగిపోయారు. తాను మాత్రం ఒంటరిగా కూర్చుంది. నల్లచొక్కా వేసుకున్న ఓ దుండగుడు కొంపల్లి దగ్గర మహిళల కోచ్‌లోకి ఎక్కాడు.

యువతి దగ్గరకు వచ్చి టీజ్ చేశాడు. ఆ తర్వాత ఆ దుండగుడు ఆమెపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. అతడి నుంచి తప్పించుకునేందుకు ఆ యువతి కదులుతున్న ట్రైన్ నుంచి దూకేసింది. కొంపల్లి దాటిన తర్వాత వంతెన వద్ద పడిపోయిన ఆమెకు తీవ్రగాయాలు కావడంతో జీఆర్పీ పోలీసులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని పోలీసులు చెప్పారు.

అయితే యువతి చెబుతున్నదాని ప్రకారం దుండగుడు ఎప్పుడు ఆ బోగీలోకి వచ్చాడో గమనించలేదని, అల్వాల్‌లో ఇద్దరు మహిళలు దిగిపోయిన తర్వాత ట్రైన్ కదలగానే తనను గట్టిగా పట్టుకున్నట్లు యువతి పోలీసులకు తెలిపింది. దీంతో అతడిని ప్రతిఘటించి ట్రైన్ నుంచి దూకేసినట్లు ఆమె చెప్పినట్లు పోలీసులు తెలిపారు. రైల్వే ఎస్పీ చందనాదీప్తి ఈ కేసును చాలా సీరియస్‌గా పర్యవేక్షిస్తున్నారు.

సీసీ ఫుటేజీల ఆధారంగా దుండగుడి ఆచూకీ కోసం ప్రయత్నిస్తే అసలు సికింద్రాబాద్‌లో తప్ప.. మిగతా చోట్ల సీసీ కెమెరాలు లేవని, కొన్నిచోట్ల ఉన్నా అవి పనిచేయట్లేదని పోలీసులు చెప్పారు. నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. దవడ వద్ద తీవ్రగాయమైందని, పై పళ్లు ఊడిపోవడంతో మాట్లాడడం కష్టమవుతున్నదని బాధితురాలి సోదరుడు చెప్పారు.

పనిచేయని కెమెరాలు..

కెమెరాలు పనిచేయకపోవడంతో నిందితుడిని గుర్తించడం పోలీసులకు కష్టమవుతోంది. మరోవైపు పోలీసులకు నిందితుడికి తాలూకు ప్రయాణ వివరాలు కూడా తెలుసుకునే పరిస్థితి లేకుండా పోయిందని ఓ అధికారి చెప్పారు. ఇదిలాఉంటే నిందితుడు యువతికి ముందే తెలిసిన వాడా.. లేక ఆమెను వెంబడిస్తూ వచ్చాడా.. అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. యువతి చెప్పిన ఆనవాళ్ల ప్రకారం స్టేషన్‌తో కనెక్టివిటీ ఉన్న సీసీ ఫుటేజీ అంతా పరిశీలిస్తున్నట్లు సమాచారం.

నాలుగు బృందాలతో ..

అన్ని స్టేషన్లు, అన్ని బోగీల్లో సీసీ కెమెరాలు లేవని రైల్వే ఎస్పీ చందనాదీప్తి చెప్పారు. ఈ కేసులో నిందితుడిని పట్టుకోవడానికి నాలుగు బృందాలు వేసి గాలింపు చర్యలు చేపట్టామని చందనాదీప్తి చెప్పారు. ఈ కేసును ఛేదించడం తమకు పెద్ద సవాల్ అని.. అయినా త్వరలోనే కచ్చితంగా నిందితుడిని పట్టుకుంటామని చందనాదీప్తి చెప్పారు. ప్రధానంగా ప్రయాణికులు వారి భద్రత వారే చూసుకోవాలని, అందుకోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

బాలీవుడ్ సహ నటిపై అత్యాచారయత్నం..

ముంబైకి చెందిన ఓ బాలీవుడ్ సహ నటి హైదరాబాద్‌కు వచ్చిన మూడురోజుల తర్వాత తనపై అత్యాచారయత్నం చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేయడం, ఆ తర్వాత పోలీసులు కేసు ఛేదించే పనిలో అసలు ఈ ఫిర్యాదే తప్పుడు ఫిర్యాదంటూ ప్రెస్‌నోట్ విడుదల చేయడం సంచలనంగా మారింది. ఓ షాపు ప్రారంభోత్సవం పేరుతో ముంబై నటిని ఆహ్వానించి ఆపై ఆమెను బంధించి వ్యభిచారం చేయాలంటూ ఒత్తిడి చేసిన ఘటన హైదరాబాద్‌లో ఆలస్యంగా వెలుగుచూసింది.

బాలీవుడ్‌లో సినిమాలతో పాటు టీవీ సీరియల్స్‌లో నటిస్తున్న ఓ నటిని ఈనెల 17న హైదరాబాద్‌లోని ఆమె స్నేహితురాలు షాప్ ప్రారంభోత్సవానికి ఆహ్వానించింది. కార్యక్రమంలో పాల్గొన్నందుకు ప్రయాణ ఖర్చులు, పారితోషికం చెల్లిస్తారని చెప్పింది. ఆమె మాటలు నమ్మి ఈనెల 18న హైదరాబాద్‌కు వచ్చిన యువతిని మాసబ్ ట్యాంక్ శ్యామ్‌నగర్‌కాలనీలో ఉన్న ఓ అపార్ట్‌మెంట్‌లో బస ఏర్పాటు చేశారు.

ఆ ఇంట్లో ఉన్న వృద్ధురాలు నటికి అవసరమైన అన్ని సౌకర్యాలు సమకూర్చారు. అయితే 21న రాత్రి 9 గంటలకు ఇద్దరు మహిళలు నటి ఉన్న అపార్ట్‌మెంట్‌కు వెళ్లి ఆమెను వ్యభిచారం చేయాలని ఒత్తిడి చేశారు. అదేరోజు రాత్రి 11 గంటలకు ముగ్గురు పురుషులు ఆ నటి ఉన్న గదిలోకి ప్రవేశించి తమతో గడపాలని ఒత్తిడి చేశారు.ఆమె ఒప్పుకోకపోవడంతో ఆమెపై దాడికి పాల్పడ్డారు. దీంతో ఆమె గట్టిగా అరిచి పోలీసులకు చెబుతానని బెదిరించడంతో వారు పారిపోయారు. ఆ తర్వాత వృద్ధురాలితో పాటు ఇద్దరు మహిళలు వచ్చి ఆమెను కొట్టి తన వద్ద ఉన్న 50వేల రూపాయల నగదు తీసుకొని గదిలో బంధించి వెళ్లిపోయారు.

బాధితురాలు 100కు డయల్ చేయడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బాధితురాలిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసిన మాసబ్ ట్యాంక్ పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు. అయితే ముంబైకి చెందిన సహ నటి విషయంలో జరిగిన ఈ ఘటనతో హైదరాబాద్ ఇమేజ్ దెబ్బతినే అవకాశమున్నందున పోలీసు బాస్‌ల నుంచి స్థానిక పోలీసులకు పెద్ద ఎత్తున చీవాట్లు పడ్డాయి. ఈ కేసును సీరియస్‌గా తీసుకోవాలంటూ పోలీస్ బాస్ సూచించినట్లు సమాచారం.

అది తప్పుడు ఫిర్యాదు

అయితే బాలీవుడ్ సహ నటి కేసులో ఇది తప్పుడు ఫిర్యాదు అంటూ మసబ్ ట్యాంక్ పోలీసులు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఫిర్యాదుపై తాము దర్యాప్తు చేస్తున్నప్పుడు ఇది తప్పుడు ఫిర్యాదుగా తేలిందని సీఐ తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన మహిళ ఈనెల 18న బాలీవుడ్ సహ నటితో పాటు మరో ఇద్దరు యువతులను నగరానికి పిలిపించినట్లు తెలిపారు. తన తల్లి సహకారంతో వ్యభిచార గృహం నడుపుతున్న నరేశ్ అనే వ్యక్తి ఇంటికి ఆ ముగ్గురిని తీసుకెళ్లారని చెప్పారు.

ఆ తర్వాత శనివారం హైదరాబాద్‌కు చెందిన మహిళతో పాటు ముగ్గురు యువతులకు మధ్య డబ్బుల చెల్లింపులకు సంబంధించి గొడవ జరిగిందని, దీంతో బాలీవుడ్ సహ నటి వారిపై ఫిర్యాదు చేసి సొంతూరికి వెళ్లిపోయినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం పోలీసులు హైదరాబాద్‌కు చెందిన మహిళతో పాటు నరేశ్, బాలీవుడ్ సహ నటి, మరో ఇద్దరు యువతుల గురించి గాలిస్తున్నామని, మరో టీమ్‌ను పంకజ్ అనే ముంబై బ్రోకర్‌ను వెతకడానికి పంపించామని పేర్కొన్నారు.

%ళి5:24్రావీ, 3/25/2025ఠ% ం91 91213 73951: ఎండ్

# ఘనంగా శ్రీ పలుగు మీది నల్ల పోచమ్మ అమ్మవారి ఉత్సవాలు ...









సత్యమేవ జయతే/హత్నూర:మండలంలోని షేర్ ఖాన్ పల్లీ గ్రామ పరిధిలో కొలువు దీరిన శ్రీ పలుగు మీది నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయం భక్తులతో సందడి నెలకొంది, అమ్మవారి ఆలయ కార్యనిర్వాహణాధికారి దేవనాథం ఆలయ చైర్మన్ పి. మల్ల గౌడ్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వారు ఎప్పటికీ అప్పుడు పర్యవేక్షించారు. రంగు రంగుల పుష్పాలు ,పట్టు వస్త్రాలతో నల్ల పోచమ్మను ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు, మండలంతో పాటు ఇతర ప్రాంతాల నుండి గ్రామాల నుంచి వచ్చిన భక్తుల అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, ఉత్సవాల్లో భాగంగా బండ్లు ఊరేగింపు, మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు, భక్తులు, తమ మొక్కులు చెల్లించుకున్నారు, కోరిన కోరికలను తీర్చాలని అమ్మవారిని ఆలయ ప్రాంగణంలో ముడుపులు కట్టారు, ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మల్ల గౌడ్, కార్యనిర్వాహణాధికారి అధికారి దేవనాథం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో , పాడి పంటల తో ఎల్లవేళలా సళ్ళంగా ఉండాలని కోరుకున్నారు. తెలంగాణలో గల వన దేవతల్లో ఒకటైన శ్రీ పలుగు మీది పోచమ్మ వారు కూడా మహిమ కలా తల్లి అని అన్నారు,

ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గం సభ్యులు లక్ష్మ గౌడ్, స్వామి ,శంకరయ్య, దశరథ్, స్వరూప, శ్రీకాంత్, (ఎక్స్ అఫీషియ్) గ్రామస్తులు ఆశన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు,

## కె ఎం సి వైద్య అధికారులు పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం

## వైద్యాధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి

## బి.ఎస్.పి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్ కుమార్





వరంగల్, మార్చి 25 (సత్యమేవ జయతే)వరంగల్ కేఎంసి ఆస్పత్రి లో ఆపరేషన్ థియేటర్ లో ఉండే బిన్స్ సర్జికల్ ఇన్స్ట్రుమెంట్స్ ఇది హాస్పటల్ లోనే ఆటో గ్లవింగ్ స్టెర్లేషణ్ చేయాలి కానీ కె ఎం సి హాస్పిటల్ లో ఆటో గ్లావింగ్ స్టెర్లేషన్ మిషన్ గత నెల రోజుల నుండి పనిచేయడం లేదు ఈ నెల రోజుల నుండి కే ఎమ్ సి ఆపరేషన్ థియేటర్లో ఉండే బీన్స్ సర్జికల్ ఇన్స్ట్రుమెంట్స్ ఇవి 108 లో కే ఎమ్ సి నుండి ఎంజిఎంకు తీసుకువచ్చి ఎంజీఎం ఆపరేషన్ థియేటర్లో ఆటో గ్లావింగ్ స్టెర్లేషణ్ చేసి ఇక్కడ నుండి అక్కడికి తీసుకెళ్తున్నారు ఇది గత నెల రోజుల నుండి జరుగుతుంది 108 లో రోగాలతో ఉండే పేషెంట్స్ తో పాటు ఆపరేషన్ బిన్స్ తీసుకెళ్తున్నారు ఒక ఆపరేషన్ థియేటర్లో ఉండే బిన్స్ సర్జికల్ ఇన్స్ట్రుమెంట్స్ ఇంకో ఆసుపత్రికి తీసుకెళ్లకూడదు ఒకవేళ తీసుకెళ్లిన ఆపరేషన్ చేసుకునే వ్యక్తులు ఇన్ఫెక్షన్తో చనిపోయే ప్రమాదం ఉంది కె ఎం సి ఆపరేషన్ థియేటర్లో ఉండే బీన్స్ సర్జికల్ ఇన్స్ట్రుమెంట్స్ తో రోగులకు గుండె ఆపరేషన్లు కిడ్నీ ఆపరేషన్ చిన్నపిల్లలకు ఆపరేషన్స్ ఇలా ప్రతి ఒక్క ఆపరేషన్ చేస్తున్నారు ఇలాంటి వస్తువులను వేరే ఆసుపత్రికి తీసుకెళ్లి ఆపరేషన్ చేస్తున్నారు ఇలా ఆపరేషన్లు చేసే రూల్ అధికారులకు ఉందా తెలిసి కూడా డాక్టర్ల కు పట్టింపు లేదా కె ఎం సి ఆర్ ఎం ఓ మరియు ఎం జి మ్ సూపర్డెంట్ వీళ్లకు తెలవదా ఆపరేషన్ థియేటర్లో ఉండే బీన్స్ సర్జికల్ ఇన్స్ట్రుమెంట్స్ తో పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారులు ఒక ఆపరేషన్ థియేటర్ లో ఉండే బీన్స్ సర్జికల్ ఇన్స్ట్రుమెంట్స్ వేరే ఆసుపత్రిలో ఆపరేషన్ కు ఎలా వాడుతారు ఆపరేషన్ చేపించుకునే పేదవాళ్ల ప్రాణాల తో చెలగాటం ఆడుకునే అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి

## భగత్ సింగ్ ఆశయాలు అమలు చేద్దాము.... సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్..




సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. భగత్ సింగ్ బాటలో పాయనిద్ద%శీ% సిపిఎం పోరుబాట సందర్భంగా కొట్టం గుట్ట తండా, జంబపురం,గిరి గెట్ పల్లి గ్రామములో షహీద్ భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా నివాళ్లు అర్పించడం జరిగిందీ ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, గిరిజన సంఘం నాయకులు, అంబేధర్ సంఘాలు నాయకులు మాట్లాడుతూ... సిపిఎం పోరుబాట సందర్భంగా తండాల్లో గ్రామములో సమస్యలు తెలుసుకోవడం జరుగుతుంది తండాల్లో గ్రామంలో అనేక వార్డులలో సీసీ రోడ్స్ లేవు, అనేక మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలి. ఇండ్లు లేని పేదలకు200 ఇండ్లు మంజూరు చెయ్యాలి.ప్రభుత్వ ఫారెస్టు భూమి ఉంది ఎస్సీ ఎస్టి బీసీ మైనార్టీలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలిఇండ్లు నిర్మాణానికి 10లక్షలు ఇవ్వాలి. ప్రభుత్వ ఫారేస్తు భూములలో సర్వే నం 37,38,104,105,లలోసాగు చేసుకుంటున్న గిరిజనులకు పేదలకు అడవి హక్కుల చట్టం ప్రకారం ప్రభుత్వ%శీ% 60ఎకరాలు, 80కుటుంబాలకు వెంటనే పట్టాలు ఇవ్వాలనీ మెన్ రోడ్డు నుండి తండా వరకు జంబాపురం వరకు విదీలైట్స్ సీసీ రోడ్స్ సరిగా లేవ్, అన్ని వార్డులలో వెయ్యాలి. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది వెంటనే బాగు చెయ్యాలి. అందరికీ రసేన్ కార్డులు, ఇండ్లు ఇవ్వాలి. పెండింగ్లో ఉన్న మంచినీళ్ల బావి పుటికలు తియ్యాలి. ట్రాన్స ఫార్మర్స్ చుట్టూ ముళ్ళకంచ ఏర్పాటు చెయ్యాలి మిని వాటర్ ట్యాంకులు నాణ్యత లేకుండా నిర్మించారు వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం ఇచ్చిన హామీలు 6గ్యారంటీ లు అమలుచేయాలని ప్రభుత్వానికి, భారత కమ్యూనిస్ట్ పార్టీ మార్క్సిస్టు సిపిఎం గా డిమాండ్ చేస్తున్నాము. ఉపాధి హామీ పనులు పట్టణా ప్రాంతంలో అమలు చెయ్యాలి. గ్రామంలో కమ్యూనిటీ హాల్, లైబ్రరీలు నిర్మించాలి. లేని యెడల పోరాటాలు చేస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, బాలరాజు %ని% అనంతయ్య నరేందర్ రాజేష్ గణేష్ చిన్న రాజు శ్రీను తులసిరం,గోపాల్ రవి,బలు, బాబ్య చేంద్రమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు...

## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



సత్యమేవజయతేబినారాయణఖేడ్‌కల్హేర్ మండలం ఇంద్రానగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పరి నర్సింలు నూతనంగా నిర్మించిన ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు తాజా మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నాగనాథ్, సంగన్న తదితరులు.

## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



సత్యమేవజయతేబినారాయణఖేడ్‌కల్హేర్ మండలం ఇంద్రానగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పరి నర్సింలు నూతనంగా నిర్మించిన ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు తాజా మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నాగనాథ్, సంగన్న తదితరులు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే





సత్యమేవజయతేబినారాయణఖేడ్
శంకరంపేట్ (ఆ) మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ ఇస్మాయిల్ గారి ఆసుపత్రి వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 60,000 రూపాయల చెక్కును.మండల పరిధిలోని జుక్కల్ గ్రామానికి చెందిన సంగయ్య ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 33,000 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు వారి కూతురు శ్రేయ రెడ్డి, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మండల మాజీ రైతుబంధు సురేష్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ రమేష్, మాజీ ఎంపీటీసీ దత్తు, మాజీ కోఆప్షన్ యాదుల, మాజీ సర్పంచులు నర్సింలు సెట్, శంకర్ గౌడ్, విట్టల్ గౌడ్, కిషన్ పంతులు, నాయకులు వెంకటరెడ్డి, చాంద్ పాషా, నీలకంటి విట్టల్, భూమిరెడ్డి, లోక కిషన్, సంగ్రామ్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# దేవుళ్ళను మోసం చేసిన రేవంత్ కు రైతులు ఓ లేక్కా








**అన్ని వర్గాలను అడుగడుగునా దగా చేస్తుండ్రు**

**బయట ప్రశ్నిస్తే కేసులు.. అసెంబ్లీ లో ప్రశ్నిస్తే సస్పెన్షన్లు**

**రైతులకు రుణమాఫీ అయ్యేదాకా పోరాడుతాం**

**కాంగ్రెస్ లీడర్లను గ్రామాల్లో నిలదీయండి**

**మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు**

సత్యమేవ జయతే:మెదక్ ఎన్నికల సమయంలో దేవుళ్ళపై ఒట్లేసి అనేక వాగ్దానాలు చేసిన సీఎం రేవంత్ కు రైతులంటే లెక్కలేదు. రైతులందరికి రుణమాఫీ చేశామని నిరూపిస్తే తాను దేనికైనా సిద్దమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. మెదక్ లో ఇఫ్తార్ విందుకు హాజరై శాసన మండలి ఫ్లోర్ లీడర్ మధుసూదనాచారి తో కలిసి బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో అయన విలేకర్లతో మాట్లాడారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బయట ప్రశ్నిస్తే పోలీసు కేసులు, అసెంబ్లీలో ప్రశ్నిస్తే సస్పెన్షన్లు చేస్తున్నారని మండిపడ్డారు.మీ ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యం లేకుండా పోయిందని ఏద్దేవా చేశారు.ఇందిరా పార్కు దగ్గర ధర్నాలకు అనుమతించడం లేదని,ఆశా వర్కర్లను సొమ్మసిల్లేలా పోలీసులతో కొట్టిస్తున్నరని విమర్శించారు. రైతులకు రూ 2 లక్షల రుణమాఫీ మీద ప్రభుత్వం చేతులెత్తేసిందని ఆరోపించారు.రుణమాఫీ అయినవాళ్లు తక్కువ, కానివాళ్లు ఎక్కువగా ఉన్నారన్నారు.ప్రజలకు అడుగడుగునా దగా, అక్కా చెల్లెళ్లకు దగా, నిరుద్యోగులకు దగారైతులకు దగా, మహిళలకు దగా, ఆసరా పెన్షన్ దారులకు దగా చేస్తున్నారన్నారు.అసెంబ్లీలో మేం అడుగుతుంటే ప్రతిదాడులు చేస్తున్నరని ఆరోపించారు.అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయాన్ని ఎత్తివేశారన్నారు.రైతులు ఎక్కడికక్కడ కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. వానాకాలం రైతుబంధు ఎగ్గొట్టారని యాసంగి రైతుబంధును ఊరించి, ఊరించి వేస్తున్నరన్నారు.బడా బడా కాంట్రాక్టర్లకు రూ 14వేల కోట్ల బిల్లులు ఇచ్చారని,రైతుబందు ఇవ్వమంటే డబ్బులుండవనడం సరికాదన్నారు.రిటైరైన ఉద్యోగులకు డబ్బులివ్వమంటే లేవంటున్నారని 25వ తారీఖు వచ్చినా అంగన్ వాడీలకు జీతాలు పడలేదన్నారు.

1వ తారీకునే జీతాలిస్తామని చెబుతున్నది ఉత్తమటెనన్నారు.రూ 20 వేల కోట్లతో హెచ్ఎండీఏలో టెండర్లు ఎట్లా పిలుస్తున్నారని, రూ15 వేల కోట్లతో హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ టెంటర్లు ఎట్లా పిలుస్తున్నారని, రూ7 వేల కోట్లతో జీహెచ్ఎంసీలో టెండర్లు ఎలా పిలుస్తున్నారని ప్రశ్నించారు.నీ భూములున్న మీ అత్తగారిల్లు ఆమన్ గల్ కు రూ 5 వేల కోట్లతో 10 లైన్ల రోడ్డు ఎలా వేస్తున్నావని విమర్శించారు.ఫ్యూచర్ సిటీ పేరు మీద మా నిరుద్యోగులకు భృతి ఇవ్వమంటే డబ్బుల్లేవనటం తగదన్నారు.
ఉద్యోగులకు డీఏలు, పీఆర్సీ ఇవ్వమంటే,రిటైర్డు ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇవ్వమంటే ఇవ్వడం లేదన్నారు.రైతుబంధు, రుణమాఫీపైసంపూర్ణ రుణమాఫీ అయ్యేదాకా కాంగ్రెస్ పార్టీ వెంట పడుతూనే ఉంటామన్నారు.రైతుల పక్షాన ఈ కాంగ్రెస్ ను నిలదీస్తూనే ఉంటామన్నారు.అనంతరం శాసన మండలి ఫ్లోర్ లీడర్ మధుసూదనాచారి మాట్లాడుతూ15నెలల కాలంలో మాటలు తప్ప చేతల్లో చేసింది ఏమిలేదని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారి పనిచేస్తుందన్నారు.శానస సభ, శాసన మండలిలో సాంకేతిక అవసరాల కోసమే వాడుతున్నారని ఆరోపించారు.ప్రజా సమస్యలపై శాసన మండలి, శాసన సభల్లో మాట్లాడటం లేదన్నారు.ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ ల హక్కులు కాలారాస్తున్నారని విమర్శించారు.ప్రశ్నవాళి ని రద్దు చేయడం దుర్మార్గమన్నారు.రేవంత్ నాయకత్వన దుర్మార్గమైన పాలన సాగుతుందన్నారు.14ఏండ్లు పోరాటం చేసి తెలంగాణ ను సాదించామని,ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎండగడుతామన్నారు.ఈ సమావేశం లో ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీఫారుఖుస్సేన్,దేవేందర్ రెడ్డి, బట్టి జగపతి, లావణ్య రెడ్డి, మల్లికార్జున్ గౌడ్,తిరుపతి రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్స్ లో ప్రసవాలు పెంచేలా కృషి చేయాలి





**రోజూ వారి మెనూని పక్కాగా అమలు చేయాలి**

**మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్**

**శివ్వంపేట పీహెచ్సీ, కేజీబీవీ ల తనిఖీ**

సత్యమేవ జయతే:మెదక్ప్రభుత్వ హాస్పిటల్స్ లో ప్రసవాలు పెంచేందుకు వైద్యులు, వైద్య సిబ్బంది కృషి చేయాలని, రోజువారి మెనూను పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. మంగళవారంమెదక్ జిల్లా శివంపేట మండలం లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని మంగళవారం కలెక్టర్ పరిశీలించారు.
ఈ సందర్భంగా శివంపేట మండలంలో దవాఖానలోని ఓపీ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ప్రతి నెలా ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్ లలో అవుతున్న ప్రసవాల పై వివరాలు. కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు గర్భిణులు ప్రభుత్వ దవాఖానలకు వచ్చేలా అవగాహన కల్పించాలని వివరించారు.ఆసుపత్రిని ఎల్లవేళల పరిశుభ్రంగా ఉంచాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలన్నారు., పురుషుల వార్డ్ లను కలెక్టర్ సందర్శించి రోగులను పలకరించారు.
ఎలా ఉన్నారు, ఎక్కడినుండి వచ్చారు, వైద్యం అందుతున్నదా, డాక్టర్ లు వస్తున్నారా, రోజులో ఎన్ని సార్లు వస్తున్నారు,.ఆసుపత్రిని ఎల్లవేళల పరిశుభ్రంగా ఉంచాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలన్నారు.అనంతరం మండలంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు ముందుగా విద్యార్థులకు అందుతున్న మెనూ పరిశీలించి స్టోర్ రూమ్ లో పప్పు దినుసులు, కూరగాయలు నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలని, నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా అనుసరించాలని, సమయానుగుణంగా రుచికరమైన పోషకాహారాన్ని విద్యార్థినిలకు ఇవ్వాలని, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ లను తనిఖీ చేసి, సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు , అనంతరం తరగతి గదులలో విద్యార్థినిల విద్య సామర్థ్యాలను ప్రశ్నలతో జవాబులతో పరీక్షించారు.
విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్యకు ప్రాధాన్యత ఇవ్వడంతో సమాజం బాగుపడుతుందని తెలిపారు
ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు గుణాత్మక విద్యతోపాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. కస్తూరిబా గాంధీ విద్యాలయం పరిశుభ్రతకు, విద్యార్థుల భద్రతకు అధిక ప్రాధాన్యత పై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, కస్తూరిబా గాంధీ విద్యాలయం మున్సిపల్ సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాధులకు రక్షణ కల్పించాలి.



.సత్యమేవ జయతే..వికారాబాద్ జిల్లా. ఓ న్యాయవాది ని అతి దారుణంగా హత్య చేసిన ఘటన ను నిరసిస్తూ వికారాబాద్ జిల్లా కోర్టు న్యాయవాద సంఘము అధ్యక్షులు అశోక్ కుమార్ గారి అధ్వర్యంలో సీనియర్ మరియూ జూనియర్ న్యాయవాదులు పాల్గొని దారుణాన్ని ఖండించారు.... న్యాయవాదులు విధులను బహిష్కరించి పెద్ద ఎత్తున నిరసనలు చేశారు. న్యాయవాదుల పై దాడులను అరికట్టేందుకు ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల పరిరక్షణ కు పటిష్ట మైన చర్యలు తీసుకోవాలని అందులో భాగంగా న్యాయవాదుల కు రక్షణ కల్పించేలా ప్రత్యేక చట్టాలు తేవాలని వారు డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమం లో ఆనంద్ శుభ ప్రద్ పటేల్ రమేష్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కుమార్తె గడ్డం




ఇఫ్తార్ విందులో పాల్గొన్న తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కుమార్తె గడ్డ%శీ% అనన్య..సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..

రంజాన్ ఉపవాస దీక్షల విరమణ సందర్భంగా మంగళవారం బంట్వారం మండల కేంద్రంలోని సుధాకర్ గౌడ్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న గ్యాక్ ట్రస్టి, తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ గారి కుమార్తె గడ్డం అనన్య

ముందుగా జరిగిన ప్రార్ధనలలో పాల్గొన్న గడ్డం అనన్య గారు, అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేశారు.

స్థానిక ప్రజాప్రతినిధులు,మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి పార్టీ అధ్యక్షులు వెంకటేశ%శీ% నాయకులు, ముస్లిం సోదరులు ఈ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

# మన సంస్కృతిని మననే. కాపాడుకోవాలి : పట్టణ కాంగ్రెస్అధ్యక్షులు శ్రీ.అర్ధ. సుధాకర్ రెడ్డి.




.సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ మున్సిపల్ లోని మద్గుల్ చిట్టెంపల్లి గ్రామంలో శ్రీ శ్రీ దేవి రేణుక ఎల్లమ్మ వీధి నాటక కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నాటక కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు పల్లె వాతావరణంలో నేటి సమాజానికి సంస్కృతి సాంప్రదాయాలను ఇలాంటి నాటకాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆశ భావం వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# వెలుగులోకి పాశవిక ఘటన.. యువకుడి కన్ను పీకేసి.. ప్రైవేట్ భాగాలు ఛిద్రం..!




బీహార్‌లోని మధుబని జిల్లా ఫుల్వార్ గ్రామంలో ఒక యువకుడు అత్యంత దారుణ హత్యకు గురయ్యాడు. నిందితులు అతన్ని దారుణంగా కొట్టి, అతని కన్ను పీకి, అతని ప్రైవేట్ భాగాలను రాయితో ఛిద్రం చేశారు. సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు, ఫోరెన్సిక్ బృందం, డాగ్ స్క్వాడ్ సహాయంతో దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను కఠినంగా శిక్షించాలంటూ గ్రామస్తులు రోడ్డును దిగ్బంధించి నిరసన తెలిపారు.

%బీహార్‌లో హృదయ విదారక సంఘటన వెలుగులోకి వచ్చింది. ఒక యువకుడిని అరడజను మంది వ్యక్తులు అత్యంత దారుణంగా కొట్టి పాశవికంగా హతమార్చారు. యువకుడి కుడి కన్నును గాయపరిచారు. అతని ప్రైవేట్ భాగాలను రాయితో ఛిద్రం చేసి చంపేశారు. మధుబనిలోని ఫుల్వార్ గ్రామంలో నివసించే ఈ యువకుడు నాగాలాండ్‌లో కూలీగా పనిచేస్తున్నాడు. హోలీ పండగ సందర్భంగా తన సొంతూరుకు వచ్చి, ఇలా దారుణమైన స్థితిలో ప్రాణాలు కోల్పోయాడు.

ఈ సంఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు, సంఘటనా స్థలానికి చేరుకుని ఫోరెన్సిక్ నిపుణులు, డాగ్ స్క్వాడ్ సహాయంతో కేసు దర్యాప్తు ప్రారంభించారు. అయితే, ఇప్పటివరకు పోలీసులకు ఎలాంటి స్పష్టమైన ఆధారాలు లభించలేదు. ఇక్కడ, నేరస్థలాన్ని చూస్తుంటే, ఈ సంఘటన వెనుక ప్రేమ వ్యవహారం ఉండవచ్చు అనిపిస్తుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మరణించిన యువకుడిని ఫుల్వార్ గ్రామానికి చెందిన షానిచర్ ముఖియా కుమారుడు ధన్వీర్ ముఖియా(35) గా గుర్తించారు. పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. అతన్ని తీవ్రంగా కొట్టి చంపినట్లు నిర్ధారించారు.

ఆ యువకుడు బతికి ఉండగా అతని కన్ను పీకివేసి, అతని ప్రైవేట్ భాగాలను రాయితో ఛిద్రం చేశారు. దీని కారణంగా, అతను బాధతో మరణించి ఉండవచ్చని వైద్యులు తెలిపారు. మరోవైపు, పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించినప్పుడు, సంఘటనకు ముందు, ఆ యువకుడు నిందితుడితో చాలా ఇబ్బంది పడ్డాడని తేలింది. నిజానికి, ఆ యువకుడి మృతదేహం దొరికిన పొలంలో, అతనిపై దాడి చేసిన గుర్తులు నేలపై కనిపించాయి. సంఘటన స్థలం నుండి మృతుడి ప్యాంటు, టవల్, చెప్పులు, బెల్ట్, మొబైల్ బ్యాక్ కవర్ మొదలైన వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

మధుబనికి చెందిన బెనిపట్టి %ాణ్గూ% నిషికాంత్ భారతి ప్రకారం, పోలీసులు, ఫోరెన్సిక్, డాగ్ స్క్వాడ్ బృందంతో కలిసి ఈ కేసును నిశితంగా దర్యాప్తు ప్రారంభించారు. నేరం జరిగిన ప్రదేశం నుండి రక్త నమూనాలు, ఇతర ఆధారాలను సేకరించామని, ఈ ఆధారాలన్నింటినీ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దర్యాప్తు చేస్తున్నామని ఆయన చెప్పారు. ఈ విషయం త్వరలోనే వెల్లడయ్యే అవకాశం ఉందని ఆయన వ్యక్తం చేశారు. ఇక్కడ, ఈ సంఘటన కారణంగా గ్రామస్తులు కోపంగా ఉన్నారు. నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ, %చీఎ% 227ను దిగ్బంధించిన గ్రామస్తులు నిరసన తెలిపారు.

## గ్రామీణ ప్రాంతంలో నాణ్యమైన విద్యనందిస్తున్న శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యానికి అభినందనలు- పీసీసీ ప్రధాన కార్యదర్శి డా.పట్లోళ్ల రఘువీర్ రెడ్డి..





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..

ధారూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్ అన్యువల్ డే కార్యక్రమానికి పీసీసీ ప్రధాన కార్యదర్శి డా.పట్లోళ్ల రఘువీర్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పాఠశాల కరస్పాండెంట్ మధు పది సంవత్సరాల క్రితం 60 మంది విద్యార్థులతో పాఠశాలను ప్రారంభించి నేడు ఈ స్థాయికి రావడం చాలా గర్వకారణం అని ఆయన అన్నారు. మనం ఎదుగుతూ పలువురికి ఉపాధి కలిగించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులు పాఠశాల నుండి వచ్చిన తర్వాత కాసేపు వారికి సమయాన్ని కేటాయించాలని సెల్ ఫోన్ ల నుండి దూరంగా ఉంచాలని సూచించారు. అంతకుముందు చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకడుతున్నాయి

## నవోదయ విద్యాలయంకి ఎంపిక పట్ల ఈ తక్షిల యాజమాన్యం హర్షం






సత్యమేవజయతేబినారాయణఖేడ్దేశవ్యాప్తంగా నవోదయ విద్యాలయాల్లో ఆరో తరగతిలో ప్రవేశాల కోసం నిర్వహించిన పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి అందులో నారాయణఖేడ్ మండలం జుజాల్ పూర్ శివారులో గల ఈ తక్షిల విద్యార్థులు నవోదయ విద్యాలయంకి ఎంపిక కావడం జరిగింది. ఈ నవోదయ ఎంట్రన్స్ టెస్ట్ లో మంచి ర్యాంకులు సాధించిన ఈ తక్షిల విద్యార్థులు సంజయ్ కృష్ణ రెడ్డి, వినయ్,హరి ప్రసాద్ రెడ్డి,మణికంఠ నవోదయ ఎంపిక పట్ల పాఠశాల కరస్పాండెంట్ శరత్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. వీరిని అభినందిస్తూ ఉన్నత స్థాయిలో ఎదగాలని తెలుపుతూ మరియు ప్రధానోపాధ్యాయులు అవిక శెట్టి ఉపాధ్యాయులు, పిఈటీ శ్రీనాథ్ పిల్లల తల్లిదండ్రులు ఆనందము వ్యక్తం చేశారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు




సత్యమేవజయతేబినారాయణఖేడ్నారాయణఖేడ్ పట్టణంలోని రంజాన్ మాసంలో బిలాల్ మసీదులో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డివారితోపాటు మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, ముస్లిం సోదరులు తదితరులు ఉన్నారు.

## ఎడిటోరియల్

### ఆనందానికి మనం అందనంత దూరం



'మీరు ప్రపంచానికి చేయగలిగిన మహోపకారం ఏదైనా ఉందంటే అది మీరు ఆనందంగా ఉండటమే' అంటారు సద్గురు జగ్గీ వాసుదేవ్. నిజమే, కానీ ఆ ఆనందాన్ని ఒడిసి పట్టడమెలా అన్నదే అందరినీ వేధించే సమస్య. వాస్తవానికి సంతోషమనేది వచ్చిపోయే చుట్టం లాంటిది. అది శాశ్వతంగా ఏ ఒక్కరి వద్దో ఉండదు. అది ఒక మానసిక స్థితి. మనం చేసే కొన్ని పనులలో మనకు ఆనందం లభిస్తుంది. కానీ, అదే పనిని రోజూ చేస్తూ కూర్చోలేం కదా. వర్షం కురుస్తుంటే ఆ చినుకుల్ని చూస్తూ కూర్చోవడం కొందరికి ఆనందం. ఇంకొందరు రమణీయమైన ప్రకృతిని చూస్తూ పరవశించిపోతారు. ఇంకొందరు తమ ఆనందాన్ని మద్యపానంలో వెతుక్కుంటారు. మరికొందరు తాము చేసే పనిలోనే అపారమైన సంతోషాన్ని ఆస్వాదిస్తారు. ఇదంతా నాణేనికి ఒకవైపు. మన ప్రమేయం లేకుండా సమాజంలో చోటుచేసుకునే మార్పులు, పాలకులు అనుసరించే విధానాల వల్ల కూడా మనకు ఆనందం కలగవచ్చు. ఉదాహరణకు చోరభయం లేనిచోట, నేరాల తీవ్రత కనిపించనిచోట, స్నేహ సౌభ్రాతృత్వాలు వెల్లివిరిసే సమాజం ఉన్నచోట మనకు ఆనందం కలగవచ్చు. అలాంటి దేశాలను సంతోషానికి కేరాఫ్ అడ్రస్‌గా చెప్పుకోవచ్చు. ఆ కోవకు చెందిన దేశమే ఫిన్లాండ్. అంతర్జాతీయ ఆనంద దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీలోని వెల్ బీయింగ్ రీసర్చ్ సెంటర్ విడుదల చేసిన సంతోషకరమైన దేశాల జాబితాలో ఫిన్లాండ్ వరుసగా ఎనిమిదోసారి అగ్రస్థానంలో నిలిచింది. తలసరి ఆదాయం, విద్య, ఆరోగ్యం, ఆత్మసంతృప్తి, జీవనకాలం, అవినీతి, సామాజిక మద్దతు, స్వేచ్ఛ, సమానత్వం, వ్యక్తుల మధ్య సంబంధ బాంధవ్యాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని రూపొందించిన ఈ జాబితాలో ఇండియా 118వ స్థానంలో ఉండటం కలవరపరిచే విషయం. అయితే, గత ఏడాదితో పోలిస్తే ఇది కాస్త మెరుగైన స్థానమే అని చెప్పాలి. గత ఏడాది ఇండియా 126వ స్థానంలో నిలిచిందన్న సంగతి గమనార్హం. ఆర్థిక ప్రగతి సాధించినంత మాత్రాన ప్రజలు ఆనందంగా ఉన్నట్లు కాదన్న నగ్నసత్యం ఈ జాబితాను బట్టి విశదమవుతోంది. ఉగ్రవాదం, దిగజారిన ఆర్థిక వ్యవస్థ వంటి సమస్యలతో అతలాకుతలమవుతున్న పాకిస్తాన్, సైనిక పాలనతో అట్టుడుకుతున్న మయన్మార్, అతి చిన్న దేశమైన నేపాల్ వంటి పొరుగు దేశాలు సైతం మనకంటే ముందు ఉన్నాయి. విచిత్రమేమంటే 146 దేశాల ఈ జాబితాలో మొదటి పది ర్యాంకుల్లో పెద్ద దేశాలేవీ లేకపోవడం. డెన్మార్క్, ఐస్‌లాండ్, స్వీడన్, నెదర్లాండ్స్, కోస్టారికా వంటి చిన్న దేశాలే ఫిన్లాండ్ తరువాతి స్థానాలను ఆక్రమించాయి. మరో విశేషమేమిటంటే గాజాను సర్వనాశనం చేసేందుకు కంకణం కట్టుకుని, విధ్వంసం సృష్టిస్తున్న ఇజ్రాయెల్ ఎనిమిదో స్థానంలో ఉంది. తాలిబన్ల పాలనలో ఉన్న ఆఫ్ఘనిస్తాన్ అట్టడుగు స్థానంలో ఉండగా, సియర్రా లియోన్, లెబనాన్, మలావి, జింబాబ్వే వంటి దేశాలు ఆఫ్ఘనిస్తాన్ కంటే ముందున్నాయి. ఇక అమెరికాలో ప్రజలు కూడా అంతగా సంతోషంగా లేరనే విషయం ఈ జాబితాను చూస్తే అర్థమవుతుంది.

# కమలనాథుల ఎన్నికల బడ్జెట్

కమలనాథుల ఎన్నికల బడ్జెట్
%మీుతీఎష్ట 25, 2025 1:30ాపీ
25
-ాాంజవతీఅంవఎవత్ -

ాష్ట్ముతీవ
జుశ్రీవష్ఠీఅశీఅం దీబంస్రవ్ శీట దీభీూ ాముంవతీం
-ాాంజవతీఅంవఎవత్ -



%మన దేశంలో రాజకీయ పార్టీల ఎన్నికల ప్రణాళికల్లో సంక్షేమ పథకాలు, ఉచిత వరాలు ఎల్లప్పుడూ ఉంటుంటాయి. అయితే, అధికారంలోకి వచ్చిన తరువాత రాజకీయ పార్టీలు ఆ వాగ్దానాలను నెరవేర్చకపోయినప్పటికీ భారత్‌లో అవి ఎన్నికల ప్రచారంలో అంతర్భాగంగా మారిపోయాయి. గత ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ఉచితాల వాగ్దానాలు చేయడంలో ఒకదానిని మించి మరొకటి ముందుకు సాగాయి. 2020 నుంచి పిఎం గరీబ్ కల్యాణ్ యోజన ద్వారా 80 కోట్ల మందికి పైగా పౌరులు ఉచిత రేషన్లు అందుకుంటుండడం, పౌరుల బ్యాంక్ ఖాతాలకు నేరుగా రూ. 34 లక్షల కోట్లు బదలీ చేయడం, పిఎం ముద్ర యోజన కింద 46 కోట్ల మంది రూ. 27 లక్షల కోట్లు మేరకు రుణాలు పొందడం, 63 లక్షల మంది వర్తకులకు పిఎం స్వనిధి పథకం వర్తింపచేయడం వంటి అనేక ఉచిత వరాల పథకాల గురించి నిరుడు పార్లమెంటరీ ఎన్నికల్లో బిజెపి తన మేనిఫెస్టోలో ప్రధానంగా ప్రస్తావించింది.

ఎన్నికలు జరగనున్న అసోం రాష్ట్రంలో 2025-26 రాష్ట్ర బడ్జెట్ ఊహించినట్లుగానే పూర్వపు సంక్షేమ పథకాల కొనసాగింపుతో పాటు అసంఖ్యాకంగా కొత్త ఉచితాలు, పథకాలపై దృష్టి కేంద్రీకరించింది. మొత్తం రూ. 2.63 లక్షల కోట్ల పెట్టుబడిలో నెలకు రూ. 15 వేల వరకు ఆర్జిస్తున్న వ్యక్తులకు వృత్తి పన్ను మినహాయింపు, రాష్ట్ర విశ్వవిద్యాలయాల పట్టభద్రులకు నెలకు రూ. 2500 గ్రాంట్, నెలకు 120 యూనిట్ల లోపు విద్యుత్ వాడుతున్న వినియోగదారులకు విద్యుచ్ఛక్తి రేట్లలో రూ. 1 తగ్గింపు, రాష్ట్రంలోని 6.8 లక్షల మంది తాత్కాలిక, శాశ్వత తేయాకు తోట కార్మికులకు ఒక్కొక్కరికి రూ. 50 వేల వరకు ఏక విడత ఆర్థిక సహాయం, మహిళల స్వయం సహాయక బృందాల్లోని వ్యాపారవేత్తలకు మూలధనం సమకూర్చే పథకం వంటివి చేర్చారు.బిజెపి సారథ్యంలోని అసోం ప్రభుత్వం సాంఘిక సంక్షేమానికి గణనీయ ప్రాధాన్యం ఇవ్వడమే కాకుండా ఉచితాలు, ఆర్థిక సహాయం, లక్షిత బృందాలకు ప్రత్యక్ష ప్రయోజనాల ద్వారా తన ఓటర్ హితవిధానాలకు మరింత పుష్టి చేకూర్చింది.

తేయాకు తోటల కార్మికులకు వేతనాలను పెంచడంతో పాటు బడ్జెట్‌లో తేయాకు తోటల కార్మికుల సంక్షేమానికి రూ. 342 కోట్లు కేటాయించడం, 6.8 లక్షల మంది శాశ్వత, తాత్కాలిక తేయాకు తోటల కూలీలకు రూ. 5000 మేరకు ఏక విడత ఆర్థిక సహాయం సమకూర్చడం వంటివి ఉన్నాయి. 'అన్న సేవ సే జన్ సేవ' పథకం కింద, 2025 అక్టోబర్ నుంచి రూ. 25 ధరకు కిలో ఎర్ర కందిపప్పు, రూ. 20 ధరకు కిలో చక్కెర, రూ. 10 ధరకు కిలో ఉప్పు సహా సబ్సిడీ ధరలకు అత్యవసర ఆహార సరకులు సరఫరా చేస్తారు. అదనంగా, రూ. 300 కోట్ల లక్షిత సబ్సిడీ కార్యక్రమం గృహ కేటగిరీ, జీవన్ ధార వినియోగదారులకు యూనిట్‌కు రూ. 1 వంతున విద్యుత్ ఖర్చులు తగ్గిస్తారు. కొత్త స్మార్ట్ మీటర్ విధానం పట్ల జనంలో ఒకింత అసమ్మతి వ్యక్తం అయినందున ఎన్నికలకు ముందే దానిని అమలు చేస్తారు. రైతులు మార్కెట్ ధరలను మించి ధాన్యం, మొక్కజొన్న పంటలకు క్వింటాల్‌కు రూ. 250 మేరకు, ఆవాలకు క్వింటాల్‌కు రూ. 500 మేరకు బోనస్ పొందుతారు. అదనంగా 500 రైతు ఉత్పత్తిదారు సంస్థలు (ఎఫ్‌పిఒలు) ఒక్కొక్కటి వ్యవసాయ వాణిజ్యం, ఉమ్మడి సేద్యం ప్రోత్సాహం నిమిత్తం ముఖ్యమంత్రి ఉత్కర్ష్ యోజన కింద రూ. 10 లక్షలు అందుకుంటాయి.

తరతరాల సామూహిక సేద్యం నుంచి మళ్లడానికి రాష్ట్రం నిరాకరణకు ఇది మరొక సూచిక. ఉదాక్సిన్ భకత్స్ పథకం సాంప్రదాయక మత నాయకులకు నెలకు రూ. 1500 సమకూరుస్తుంది, ఇక అస్సాం దర్శన్ పథకం 17 వేలకు పైగా మత సంస్థలు, 25 వేల నామ్‌ఘర్‌లకు రూ. 3 లక్షలు మంజూరు చేస్తుంది. సాంఘిక భద్రతను విస్తరిస్తూ ఒరుణోదయ్ 3.0 ఇప్పుడు 37.2 లక్షల మంది లబ్ధిదారులకు వర్తిస్తుంది. కుటుంబం సుస్థిరత సాధనకు నెలవారీ ఆర్థిక సహాయాన్ని ఇది అందజేస్తుంది. జాతీయ వితంతు పింఛన్ పథకం కింద వితంతువులుకూడా ఒరుణోదయ్ లబ్ధిదారులతో సమానంగా ప్రయోజనాలు పొందుతారు.

ఇతర రాష్ట్రాల నుంచి అసోంకు మృతుల రవాణా ఖర్చులు భరించడం ద్వారా వారి గౌరవానికి భంగం వాటిల్లకుండా చూడాలని కూడా ప్రభుత్వం యోచిస్తోంది. అది పవిత్ర భావన అయినప్పటికీ ఆచరణ సాధ్యంకాని, ఆర్థికంగా ప్రశ్నార్థకమైన విధానం. అది అభివృద్ధి అవసరాల నుంచి సార్వత్రిక నిధులను మళ్లించడమే అవుతుంది. అయితే, అత్యంత అసంబద్ధ ప్రకటన ఏమిటంటే నిరుద్యోగులకు ఉచితాల కల్పన పథకం. 'ఉద్యోగ అన్వేషకులకు సాయం' నిమిత్తం ఒక సంవత్సరం వరకు ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు చెందిన 2025 పట్టభద్రులకు నెలకు రూ. 2500 వంతున సమకూర్చాలన్నది ముఖ్యమంత్రి జీవన్ ప్రేరణ పథకం లక్ష్యం.

గౌహతి హైకోర్టు నిరుడు అక్టోబర్‌లో ప్రభుత్వ ప్రాధాన్యతలను ప్రశ్నించింది. రెండు సంవత్సరాల క్రితం చేసిన పనికి ఒక కాంట్రాక్టర్‌కు బిల్లు చెల్లించకుండా ఉచితాలు అందజేస్తున్నందుకు అసోం ప్రభుత్వాన్ని హైకోర్టు విమర్శించింది. సుమారు రెండు సంవత్సరాల క్రితం పూర్తి చేసిన పనికి తనకు రావలసి ఉన్న బిల్లులను చెల్లించనందుకు పిటిషనర్ రిషి గుప్తా దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను కోర్టు విచారిస్తూ ఆ వ్యాఖ్య చేసింది. అంతకుముందు ఒక ఉత్తర్వులో కోర్టు 2024 సెప్టెంబర్ 30 నాటికల్లా పెండింగ్ బకాయిలు తీర్చాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. 'ఉచితాల' చెల్లింపునకు అసోం ప్రభుత్వ శక్తిపై న్యాయమూర్తి అపనమ్మకం వ్యక్తం చేస్తూనే కాంట్రాక్టర్‌కు చెల్లింపులు జరపకపోవడాన్ని నిలదీశారు. 25 వేల మంది తొలిసారి వ్యాపారవేత్తలకు రూ. 75 వేల గ్రాంట్ చెల్లింపునకు సంబంధించిన మీడియా వార్తలను ఆయన ఉటంకించారు. నిధుల కొరత గురించి ఒక వైపు మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం మరొక వైపు అటువంటి పథకాలను ఎలా అమలుపరుస్తోందని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల నిర్వహణ, ప్రాధాన్యతలలో వైరుధ్యాన్ని ఆయన ఎత్తిచూపారు.

నిరుద్యోగిత సమస్య పరిష్కారానికి ఏమాత్రం ప్రయత్నించకుండా ఎన్నికల ప్రాధాన్య ఉచితాల ప్రకటనకు ఇది ఒక మచ్చుతునక. ఉద్యోగార్థులకు అండగా నిలిచే పథకంగా పేర్కొంటూనే నైపుణ్యాభివృద్ధిని లేదా క్రియాశీలక ఉద్యోగాన్వేషణను ప్రోత్సహించడం కన్నా ఆధారపడడాన్ని ఇది పెంపొందిస్తోంది. తాత్కాలికంగా నగదు పంపిణీతో ఉద్యోగాల సృష్టికి గాని, ఉద్యోగార్హతకు గాని ఇది దోహదం చేయదు. దానికి బదులు సమస్యను మరింత ఆలస్యం చేస్తుంది. అదే సమయంలో రాష్ట్రంపై దుర్భరమైన ఆర్థిక భారాన్ని మోపుతుంది. అసోం బడ్జెట్ 202526 రాష్ట్ర ప్రభుత్వ విభజనవాద అజెండాను ప్రతిబింబిస్తోంది. 'స్వదేశీయుల పరిరక్షణ' పేరిట ముస్లింలను, ముఖ్యంగా బెంగాలీ మాట్లాడే ముస్లింలను అది లక్ష్యంగా చేసుకుంటున్నది. వారికి భూమి అమ్మకంపైన ఆంక్షలు విధించడం, ఖాళీ చేయించడం, పునరావాస విధానాలు రూపొందించడం వంటివి ప్రభుత్వం అనుసరిస్తోంది. హిమంత బిశ్వ శర్మ ప్రభుత్వం రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చే విధంగా హిందువుల ఓట్లు మరింతగా సమీకరించేందుకు రాష్ట్ర బిజెపి ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్‌ను ఉపయోగించుకున్నది. వ్యక్తుల మధ్య అంతర్ మత భూమి బదలీల కేసులు అన్నిటినీ 'రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం తరువాతే అమలులోకి తీసుకువస్తాం' అని ఆర్థిక శాఖ మంత్రి అజంత నియోగ్ ప్రకటించారు. బడ్జెట్ ప్రతిపాదన అనంతరం అసోం సిఎం శర్మ మీడియాతో మాట్లాడుతూ, అసోం అత్యంత సున్నిత రాష్ట్రం అయినందున అన్ని రకాల మత కల్లోలాల నివారణకు ప్రభుత్వం భూముల అంతర్ మత బదలీని నిరుడు నిషేధించిందని తెలియజేశారు. అటువంటి నిషేధాలు రాజ్యాంగం ప్రకారం కొనసాగజాలవని సిఎంకు తెలుసు. ప్రభుత్వం ఇప్పుడు అంతర్ మత భూముల క్రయవిక్రయాలను అనుమతించిందని, అయితే, ప్రతి ప్రతిపాదనను తాము నిశితంగా పరిశీలించడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వ ఆమోదంతోనే అవి జరుగుతాయని ఆయన వివరించారు. భారతీయ రాజ్యాంగం కింద అనుమతించని భూములు, ఆస్తుల కొనుగోలుకు ముస్లింల హక్కులను చేజిక్కించుకోవడం వంటి పథకాల అమలులో తన నేర్పరితనాన్ని అసోం సిఎం ప్రదర్శిస్తున్నారు. బడ్జెట్‌లో చేసిన మరొక ప్రకటన ప్రస్తుతం గౌహతిలో ఉన్న పదవ అసోం పోలీస్ బెటాలియన్‌ను నిరుడు హింసాత్మక రీతిలో ఖాళీ చేయించిన ప్రదేశానికి మార్చడం. నిరుడు సెప్టెంబర్‌లో ప్రకటిత ఆదివాసీ ప్రాంతం దక్షిణ కామరూప్ పరిధిలో సోనాపూర్‌లోని కచుతాలి గ్రామంలో ఖాళీ చేయించే కార్యక్రమంలో 500 పైచిలుకు బెంగాలీ సంతతి ముస్లింల ఇళ్లను కూల్చివేశారు. ఆ సంఘటనల్లో ఇద్దరు వ్యక్తులు మరణించారు. బెంగాలీ మాట్లాడే ఆ ముస్లింలు స్వాతంత్ర్యానికి పూర్వమే సోనాపూర్‌లో స్థిరపడ్డారు. ఆ తరువాత బ్రహ్మపుత్ర నది కోతకు వారు భూములు కోల్పోయారు. ఆ నిర్వాసిత పౌరులనకు పునరావాసం కల్పించడానికి బదులు రాష్ట్ర ప్రభుత్వం వారిని సందేహాస్పద పౌరులుగా పేర్కొంటూ ఖాళీ చేయించింది.

బెంగాలీ సంతతి ముస్లింలు ప్రాథమిక నివాసులుగా ఉన్న మిసింగ్‌ల, దేవ్‌రీలు, నేపాలీలు, కొచారీలు వంటి ఇతర సమాజాలు కూడా నివసిస్తున్న పల్లపు వరద ప్రమాదానికి గురయ్యే నదీతీరాలైన చార్ ప్రాంతాల సర్వేను ప్రభుత్వం ప్రారంభిస్తుందని ఆర్థిక శాఖ మంత్రి ప్రకటించారు. చార్ భూమిలో దేని పరిష్కారాన్నైనా 'భాగస్వాములతో చర్చించిన తరువాతే, కాలక్రమేణా చేపడతాం' అని నియోగ్ తెలియజేశారు. ప్రభుత్వం అటువంటి విధానాన్ని ప్రకటించడం ద్వారా స్థానిక హిందు స్వదేశీ సమాజాలను బెంగాలీ మాట్లాడే ముస్లింలకు వ్యతిరేకంగా నిలుపుతోంది. ఆ ముస్లింలు సాంప్రదాయకంగా అసోంలోని చార్ ప్రాంతాల్లో నివసిస్తూ ఆ భూములను సాగుకోసం, నివాసంకోసం అభివృద్ధి చేసుకున్నారు. అసోం బడ్జెట్ 202526 రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి ఓటర్లను ప్రలోభానికి గురి చేసే, మతపరంగా విభజించే అజెండాతో కూడిన ఎన్నికల ప్రచార పత్రమే తప్ప మరేమీ కాదు. ఈ బోలు వాగ్దానాలను, మతపరమైన విభజనవాద మనోభావాలను రాష్ట్ర ప్రజలు ఎంత వరకు అంగీకరిస్తారనేది వేచి చూడవలసి ఉంటుంది.

# భయం నుంచే కోపం!

%కోపం, క్రోధం, ఆగ్రహం%ఔ% భయం-అన్నీ ఒక్కటే. కోపం తాటాకు మంటలా క్షణికం అయితే, క్రోధం చింతనిప్పులా తీవ్రతరం%ఔ% దీర్ఘకాలికం అని చెబుతారు. మనిషన్న తర్వాత కోపం సహజం. కానీ, అది క్రోధంగా మారకూడదు. ఈ క్రోధం ఎదుటివారిని ఎంతవరకూ కాలుస్తుందో తెలియదు కానీ, తనను మాత్రం తక్షణం కాలుస్తుంది. విచక్షణ కోల్పోయేలా చేస్తుంది. ఓ సింహం తన కంటబడిన కోతిని వెంటాడుతుంది. అది ప్రాణ భీతితో ఎత్తైన చెట్టు ఎక్కింది. కోతి తప్పించుకుందన్న అక్కసు, ఆక్రోశంతో ఊగిపోయిన సింహం%ఔ%పట్టలేని క్రోధంతో ఆ చెట్టును కూల్చేస్తుంది. అది కాస్తా తనమీదే పడటంతో%ఔ% ఆ చెట్టుకింద పడి సింహం చచ్చిపోతుంది. అందుకే 'తన కోపమే తన శత్రువు' అంటారు. 'విచక్షణా జ్యోతి%ఔ%కోపమనే సుడిగాలికి కొండెక్కుతుంది' అన్న అమెరికన్ తత్వవేత్త రాబర్ట్ ఇంగర్ సాల్ మాట అక్షర సత్యం. ఎర్రగా కాలిన నిప్పు కణికలను ఎవరిపైనైనా విసరాలనుకుంటే%ఔ%ముందు మన చెయ్యి కాలుతుందన్న విషయం మర్చిపోకూడదు. కోపం భయం మధ్య సంబంధం చాలా సంక్లిష్టమైనది%ఔ%సహజమైనది. అది లింగవివక్షనూ వదిలిపెట్టలేదు. తత్వవేత్త మార్తా నస్బామ్ 'యాంగర్ అండ్ ఫర్గివ్‌నెస్'లో రాసినట్లుగా%ఔ% 'మగ' అనే లేబుల్ వేయబడిన శిశువు ఏడుపు సాధారణంగా కోపంగా వున్నట్లు అర్థం చేసుకుంటారు. కానీ ఏడుస్తున్న ఆడపిల్ల 'భయం'తో ఏడుస్తున్నట్లుగా పరిగణించబడుతుంది. ఇక్కడ ఏడుస్తున్న చర్య ఒక్కటే. వివరణ మాత్రం లింగపరమైనది. కోపంగా వున్న స్త్రీ ఉన్మాదంగా వుంటుంది. ఆమెలో ఏదో తప్పు వుంది. అదే



కోపంగా వున్న పురుషుడు వీరుడు. ఈ వివక్ష సమాజ దృక్కోణంలోనే కాదు, కోపం వ్యక్తీకరణలోనూ వేళ్లూనుకుంది.

కోపం, పగ, ద్వేషం%ఔ%వంటి వాటిని బలమైన అంశాలుగా సినిమాల్లో, కథలు, పురాణాల్లో చూస్తాం. అన్యాయాన్ని సరిచేయడం, న్యాయాన్ని పరిరక్షించడం ఒక భాగం. అయితే, పగ తీర్చుకోవడం అనేది ధైర్యానికి సూచిక అనుకుంటారుగానీ, వాస్తవానికది భయానికి ప్రతీక. తన సోదరికి జరిగిన అవమానానికి ప్రతీకారం తీర్చుకోవాలన్న రావణుడి ప్రయత్నం లంక నాశనానికి కారణమైంది. 'ప్రతి మనిషిలోనూ 160 రకాల భయాలుంటాయి' అంటాడు మనస్తత్వ శాస్త్ర పితామహుడు సిగ్మండ్ ఫ్రాయిడ్. ఏదోక విషయంలో అతిగా భయపడేవాళ్లే ఎక్కువ కోప్పడతారన్నది నిరూపితమైన అంశం. ఔరంగజేబు అప్పుడెప్పుడో ఏదో చేశాడని, ఇప్పుడు పగ తీర్చుకోవాలనుకోవడం, ఆతని సమాధి తవ్వేయాలనుకోవడం అంటే%ఔ% భయం వల్ల కాక మరేమిటి? దేశ జనాభాలో మైనారిటీగా వున్న ముస్లిం, మైనారిటీల పట్ల అంత భయం ఎందుకు? చేతగానితనాన్ని, అసమర్థతని కప్పిపుచ్చుకోడానికి ప్రజల దృష్టి మళ్లించడానికి భయంతో చేస్తున్న ఎదురుదాడి తప్ప మరోటి కాదు.

నెల్సన్ మండేలా తన జీవితమంతా నిర్బంధంలోనే గడిపారు. ఆయన బయటికి వచ్చిన తర్వాత దీనికి కారణమైన వారిపై తప్పుడు కేసులు పెట్టి, పగ తీర్చుకునే ప్రయత్నం చేయలేదు. దానికి ప్రత్యామ్నాయంగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం, దాని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టారు. అందువల్లే ఆయన ప్రపంచ ప్రఖ్యాతి పొందారు. నోబెల్ శాంతి పురస్కారం అందుకున్నారు. గాంధీ హిందూ మతానికి ఏదో ద్రోహం చేశాడన్న పేరుతో గాడ్సే ఆయన్ని కాల్చి చంపాడు. నిజానికి మత ఘర్షణల చిచ్చు నుంచి భారతదేశాన్ని కాపాడినందుకు ఆయనంటే వాళ్లకి భయం. కోపం, పగ, ద్వేషం నుంచి మానవత్వ విలువలు పెరగవు. కోపం మానవత్వాన్ని హరిస్తుంది. విచక్షణ మందగిస్తుంది. అప్పుడిక మనిషి పశుప్రాయుడే. ఇదొక ఆటవిక లక్షణం మాత్రమే. ఈ తరహా జంతు లక్షణాలను గొప్పగా చిత్రీకరించుకొని సినిమాల్లోనే కాకుండా జీవితంలో కూడా ఆ కోపం ప్రదర్శించకపోతే నువ్వేదో చేతగాని వాడనుకుంటారేమోనన్న భయం. కోపం యొక్క గుండె తరచుగా ప్రతీకారాన్ని కోరుకుంటుంది' అంటారు నస్బామ్. ఈ మానవ బలహీనతను తమ రాజకీయ ప్రయోజనాలకు రెచ్చగొట్టి వాడుకోజూసే వారిలో మానవత్వం వుంటుందా? వారిని నాగరికులుగా పరిగణించగలమా?

# తాజా ఫ్రూట్స్‌తోనే ఆరోగ్యం..

## - పండ్లు,పండ్ల రసాలతో శరీరానికి పోషకాలు



మరి ఈ పండ్లలో ఉన్న పోషకాలు ఏంటో తెలుసా..?వేసవి నుంచి ఈ పండ్ల ద్వారా ఎలా రక్షణ పొందవచ్చో తెలుసా..?ఫిట్‌నెస్ కోసం యోగా, వాకింగ్, జాగింగ్, జిమ్ చేయడం, ఫిట్‌నెస్ సెంటర్లకు పరుగులు తీయడం మాత్రమే కాదు. మరి ఈ పండ్లలో ఉన్న పోషకాలు ఏంటో తెలుసా..?ఈ పండ్ల ద్వారా ఎలా రక్షణ పొందవచ్చో తెలుసా..?

ఫిట్‌నెస్ కోసం యోగా, వాకింగ్, జాగింగ్, జిమ్ చేయడం, ఫిట్‌నెస్ సెంటర్లకు పరుగులు తీయడం మాత్రమే కాదు.. ఆయా కాలాల్లో విరివిగా లభించే పండ్లను, పండ్ల రసాలనూ తీసుకోవడంతో ఆరోగ్యాన్ని ఫిట్‌గా ఉంచుకోవచ్చు. అంతేకాదు ఈ ఎండాకాలంలో 'పండంటి' ఆరోగ్యాన్ని మీ సొంతం చేసుకోవాలంటే 'మండే ఎండకు పండే రక్ష' అని మీరు తెలుసుకోక తప్పదు. అందుకే ఈ వేసవిలో లభించే పండ్లను, వాటిలో ఉండే పోషకాలను మీ కోసం అందిస్తున్నాం..

### పుచ్చకాయతో ఎంతో చలువ..

వేసవిలో లభ్యమయ్యే పుచ్చకాయ శరీరాన్ని చల్లబరచడంలో బాగా ఉపకరిస్తుంది. అత్యధిక శాతం నీరు కలిగి ఉండే పుచ్చ ప్రధానంగా వేసవిలో ఎంతో మేలు చేస్తుంది. ముదురు ఎరుపు లేక గులాబీ రంగు పుచ్చకాయ గుజ్జులో కెరోటినాయిడ్స్, బీటా కెరోటిన్లు పుష్కలంగా ఉంటాయి. వీటిని శరీరం 'ఏ' విటమిన్‌గా మార్చుకుంటుంది. ఇంకా పుచ్చకాయలో బీ6, 'సీ', పీచు పదార్థాలు బాగా లభిస్తాయి. నీటి శాతం ఎక్కువగా ఉండటంతో శరీర ఉష్ణోగ్రతను తొందరగా తగ్గించి చల్లబరచడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. సుక్రోజ్, గ్లూకోజ్, ఫ్రక్టోజ్‌లు పుచ్చకాయలో ఎక్కువగా లభిస్తాయి.

### పోషకాల సపోట..

సపోట మంచి పౌష్టికరమైనదని వైద్యులు చెబుతారు. కాల్షియం, ఐరన్‌లు ఈ పండు లో సమృద్ధిగా లభిస్తాయి. బీ1, బీ6, బీ12తో పాటు విటమిన్ ఈ విటమిన్ కూడా సపోటలో లభిస్తుంది. ఈ పండులో నీటి నిల్వ ఎక్కువగా ఉండటంతో వేసవి తాపం తీర్చడంలో బాగా ఉపకరిస్తుంది. జీర్ణం అయ్యేందుకు కాస్త ఎక్కువ సమయం తీసుకున్నా శరీరానికి ఎంతో మేలు చేసే పండుగా సపోటకు పేరుంది.

### దానిమ్మతో రక్తహీనత దూరం..

దానిమ్మ పండు రక్తహీనతను దూరం చేస్తుంది. రక్తం సరిపడ లేక ఇబ్బంది పడుతున్న వారు దానిమ్మ రసాన్ని ప్రతి రోజూ ఓగ్లాసు తాగితే రక్త హీనత నుంచి బయటపడొచ్చు. అలాగే ఈ పండు వేసవిలో వడ దెబ్బ నుంచి రక్షణ కల్పిస్తుంది. ఈ పండులో పొటాషియం 666 మిల్లీ గ్రాములు, పాస్ఫరస్ 102 మిల్లీగ్రా, మెగ్నీషియం 34 మిల్లీ గ్రా, కాల్షియం 28 మిల్లీ గ్రా ఉంటాయి.

### అరటితో జీర్ణం..

అరటి పండు సులభంగా జీర్ణమై రక్తంలో కలుస్తుంది. ఇది మలబద్ధకాన్ని నివారించడంలో బాగా పని చేస్తుంది. శరీరంలోని కొలెస్ట్రాల్ తగ్గించి అధిక రక్తపోటును కంట్రోల్‌లో ఉంచుతుంది. మినరల్స్, పొటాషియం అరటిలో ఎక్కువగా లభిస్తాయి. ఈ పండులో 70.1 గ్రాముల నీరు ఉంటుంది. ప్రోటీన్లు 1.2 గ్రాములు, కొవ్వు 0.3 గ్రాములు, పిండిపదార్థాలు 27.2 గ్రాములు, కాల్షియం 17 మిల్లీ గ్రాములు, ఇనుము 0.4 మిల్లీ గ్రాములు, సోడియం 37 మిల్లీ గ్రాములు, పొటాషియం 88మిల్లీ గ్రాములు, జింక్ 0.15 మి.గ్రాలు, క్రోమియం 0.004 మి.గ్రాలు, కెరోటిన్ 78 మైక్రోగ్రాములు, థయామిన్ 0.0.5 మిల్లీ గ్రాములు, శక్తి 116 కిలో కాలరీలు ఉంటాయి.

### పైనాపిల్‌లో ఎన్నో విలువలు..

పైనాపిల్‌లో బోలెడన్ని విలువలున్నాయి. 100 గ్రాముల పైనాపిల్(అనాస) పండులో 87.8 శాతం నీరు ఉంటుంది. 0.4 గ్రాముల ప్రోటీన్లుంటాయి. కొవ్వు 0.1 గ్రాము మాత్రమే ఉంటుంది. పిండి పదార్థాలు 10.8 గ్రాములు, కాల్షియం 20 మిల్లీ గ్రాములు వంద గ్రాముల పైనాపిల్‌లో లభిస్తాయి. అలాగే పాస్ఫరస్ 9 మిల్లీ గ్రాములు, ఇనుము 2.4 మిల్లీగ్రాములు, సోడియం 34.7 మిల్లీ గ్రాములు, పొటాషియం 37 మిల్లీ గ్రాములు, మాంగనీస్ 0.56 మిల్లీ గ్రాములు, కెరోటిన్ 18 మైక్రో గ్రాములు, శక్తి 46 కిలో కాలరీలు ఉంటాయి. వేసవి కాలంలో చల్లదనాన్ని చేకూర్చే ఈ పండును ఎక్కువగా జ్యూస్ రూపంలోనే సేవిస్తారు.

### జామతో జీవకణాల వృద్ధి..

జామ పండులో యాంటీ యాక్సిడెంట్లు చాలా ఎక్కువగా ఉంటాయి. జామ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇవి ఎంత ఎక్కువగా తింటే అంతమంచిదని వైద్యులు చెబుతున్నారు. మనిషి వయసుతోపాటే శరీరంలో ఉండే కొన్నిరకాల జీవ కణాలు పొడిబారిపోతాయి. జామలో ఉండే యాంటీ యాక్సిడెంట్లు ఈ ప్రత్యేకమైన కణాలను పాడవకుండా కాపాడుతాయి. వయసు పెరుగుతున్న కొద్దీ ఏర్పడే డీ-జనరేటివ్ వ్యాధులను, క్యాన్సర్ వ్యాధిని, ముసలితనాన్ని దరిచేరకుండా చేస్తుంది. బాగా ఎక్కువగా యాంటీ యాక్సిడెంట్లు లభించే 100 గ్రాముల పండులో 496 మిల్లీ గ్రాముల యాంటీయాంటీ యాక్సిడెంట్లు లభిస్తాయి.

### శరీర వేడి తగ్గించే కర్బూజ..

దోస జాతికి చెందిన ఈ పండు తినడం వల్ల వేసవిలో ఎంతో చలువ చేస్తుంది. శరీరంలో వేడిని గణనీయంగా తగ్గించడంలో కర్బూజ దిట్ట. కేలరీలు లేని తీపిదనం కర్బూజలో లభిస్తుంది.

ఆకలి మందగించడం, బరువు తగ్గడం, మలబద్ధకం, మూత్రనాళ సమస్యలు, ఎసిడిటీ, అల్సర్‌లాంటి సమస్యలున్నవారు ఈ పండు గుజ్జును తగిన నీళ్లలో కలుపుకుని తాగితే ఎంతో మేలు చేస్తుంది.

ఆకలి పెంచడంతో పాటు అలసటా తీరుస్తుంది. రక్తపోటు, గుండె పనితనం పెంచడంలో బాగా సహకరిస్తుంది. కిడ్నీల్లో రాళ్లు ఏర్పడకుండా నివారిస్తుంది. ఎముకలకు బలం చేకూర్చడంతో పాటు శరీరానికి విటమిన్ 'సీ', ఫోలిక్ ఆమ్లం ఎక్కువగా అందుతాయి.

### యాపిల్‌కు సాటిలేదు..

రోజుకో యాపిల్ తింటే అసలు డాక్టర్‌తో పనే ఉండదు. పెక్టిన్ అనే రసాయనం దండిగా లభించే ఈ పండు పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. క్రమం తప్పకుండా ఎక్కువ కాలం తింటే బ్యాక్టీరియా ఎక్కువగా వృద్ధి చెంది కొన్ని రకాల కొవ్వు ఆమ్లాల ఉత్పత్తిలో సాయం చేస్తుంది. యాపిల్ తినడం ద్వారా పేగులకు హాని చేసే సూక్ష్మక్రిముల నియంత్రణ జరుగుతుంది.

అంతేకాదు దేహాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు అవసరమైన బ్యూటీరేట్ రసాయనాన్ని యాపిల్ పండు ఉత్పత్తి చేస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. రక్తాన్ని వృద్ధి చేయడంలో ఈ పండుకు మరేదీ సాటిరాదని వైద్యులు సూచిస్తున్నారు. వేసవిలోనూ చాలా ఉపయోగకరం.

### నిమ్మకు తిరుగులేదు..

రోగ నిరోధక శక్తిని ఇనుమడింపజేయడంలో నిమ్మకు మరే పండూ సాటిరాదని వైద్యులు చెబుతున్నారు. ఇందులో ఉండే యాంటీ యాక్సిడెంట్ గుణాలు వ్యాధికారక క్రిములతో పోరాడే శక్తిని పెంచుతాయి. జీర్ణక్రియను వృద్ధి చేయడంతో పాటు చర్మ సౌందర్యాన్ని పెంచుతుంది.

ఇందులో పిండి పదార్థాలు 9 గ్రా, చక్కెర 2.5 గ్రా, పీచు పదార్థాలు 2.8 గ్రా, కొవ్వు పదార్థాలు 0.3 గ్రా, మాంసకృత్తులు 1.1 గ్రా, నీరు 89 గ్రా, విటమిన్ సి 53 మిల్లీ గ్రాములు, సిట్రస్ యాసిడ్ 5 గ్రాములు ఉంటాయి.

ఎండా కాలంలో ప్రతీవ్యక్తికి నిమ్మ రసం ఎంతో ఉపశమనం ఇస్తుంది. శరీర ఉత్తేజానికి సహకరిస్తుంది.

### రక్త ప్రసరణ పెంచే ద్రాక్ష..

ద్రాక్ష పండ్లలో రక్త ప్రసరణను పెంచే గుణముంది. శరీర వ్యవస్థల్లో కీలకమైన పాత్ర పోషించే మూత్ర పిండాల పనితనాన్ని పెంచడంతో పాటు కిడ్నీల్లో రాళ్లు రాకుండా ఈ పండ్లు కాపాడతాయి. అజీర్తి, మలబద్ధకం తగ్గించడంలో ద్రాక్ష పండ్లకు ఏవీ సాటిరావు. నోరు, గొంతు భాగాలకు ఈ పండ్లలో ఉండే అనేక విటమిన్లు, ఖనిజాలు రక్షణ కల్పిస్తాయి. వీటిలో ఉండే పాలిఫినాల్‌లు కొలెస్ట్రాల్‌ని అదుపు చేయడంలో, క్యాన్సర్‌ను ఎదుర్కోవడంలో సహకరిస్తాయి. సోడియం, ఉప్పు పదార్థాలు ద్రాక్షలో చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ ద్రాక్ష పండ్ల ద్వారా శరీరానికి విటమిన్ 'సీ'తోపాటు విటమిన్ 'కే' కూడా అందుతుంది.

### బొప్పాయిలో 'ఏ' విటమిన్ పుష్కలం..

బొప్పాయిలో 'ఏ' విటమిన్ పుష్కలంగా లభిస్తుంది.

కెరోటిన్, ఏ, బీ, సీ, ఈ విటమిన్లు కూడా ఇందులో బాగానే లభిస్తాయి. ఇక ఖనిజాలు, ఫ్లేవోనాయిడ్లు, ఫొలేట్లు, పాంథోనిక్ ఆమ్లాలు, పీచు పదార్థాలు వంటి పోషకాలు బొప్పాయిలో దొరుకుతాయి. మామిడి తర్వాత అధికంగా 'ఏ' విటమిన్ బొప్పాయిలోనే లభిస్తుంది. బీ1, బీ2, బీ3, సీ విటమిన్, కాల్షియం, ఇనుము, భాస్వరంవంటి ఖనిజాలు బొప్పాయిలో సమృద్ధిగా ఉంటాయి. ఇందులో ఉండే బిటాకెరోటిన్ కంటి సంబంధిత వ్యాధులు రాకుండా తోడ్పడుతుంది. అస్తమా, కీళ్ల వ్యాధులు రాకుండా కాపాడుతుంది.

### మామిడితో మజా..

మామిడిలో క్యాన్సర్ కణాలను అరికట్టే గుణం ఉంది. ఇందులో ఉండే పాలీఫినోల్ ఇందుకు ఉపకరిస్తుంది. తాజా మామిడిలో 15శాతం చక్కెర, ఒక శాతం మాంసకృత్తులు, ఏ,బీ,సీ విటమిన్లు ఉంటాయి. పిండి పదార్థాలు 17.00 గ్రాములు, చక్కెర 14.8 గ్రాములు, పీచు పదార్థాలు 1.8 గ్రాములు, కొవ్వు పదార్థాలు 0.27 గ్రా, మాంసకృత్తులు 51 గ్రా, థయామిన్ 0.058 గ్రా, సియాసిన్ 0.584 గ్రా, పాంటోథినిక్ ఆమ్లం 0.160 మిల్లీ గ్రా, విటమిన్ బీ6 0.134 మిల్లీ గ్రా, సీ విటమిన్ 27.7 మిల్లీ గ్రా, కాల్షియం 10 మిల్లీ గ్రా, ఇనుము 0.13 గ్రా, మెగ్నీషియం 9 గ్రా, బాస్వరం 11 మిల్లీ గ్రా, పొటాషియం 156 మిల్లీ మామిడి పండులో ఉంటాయి.

# మీ పిల్లలకు టీకాలు వేయిస్తున్నారా? అయితే ఈ విషయాలు తప్పకుండా గుర్తుంచుకోండి



పుట్టినప్పటి నుంచి బిడ్డకు ఎప్పటికప్పుడు ఎన్ని టీకాలు వేయాలో తల్లిదండ్రులకు తప్పనిసరిగా తెలిసే ఉంటుంది. ప్రతి బిడ్డకు సకాలంలో టీకాలు వేయడం చాలా అవసరం. పిల్లవాడు ఆరోగ్యంగా ఉండాలంటే పీడియాట్రిక్ వైద్యుడు సూచించిన టీకాలు వేయాలి. పిల్లలకు టీకాలు వేయడంలో తల్లిదండ్రుల పాత్ర కీలకం. అయితే పిల్లలకు టీకాలు వేయించే ముందు తల్లిదండ్రులు తప్పకుండా ఈ విషయాలు గుర్తుపెట్టుకోవాలి. అవేంటో తెలుసుకుందాం.

### రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది:

ప్రస్తుత కాలంలో టీకాలు కూడా ఖరీదైనవి. ముఖ్యంగా, నొప్పిలేని టీకాలు అందుబాటులో ఉన్నాయి. అంటు వ్యాధులతో పోరాడే ప్రయత్నంలో, మానవ రోగనిరోధక శక్తిని సున్నితం చేయడం ద్వారా టీకా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వ్యాక్సినేషన్ అనేది వ్యాధికారక లేదా వ్యాధికారక ప్రేరిత ప్రోటీన్‌లలో కొంత భాగాన్ని బహిర్గతం చేసిన తర్వాత మానవ రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది. రోగనిరోధక వ్యవస్థ వ్యాధికారక కారకాలకు వ్యతిరేకంగా ప్రతిరోధకాలను, జ్ఞాపకశక్తి కణాలను ఉత్పత్తి చేస్తుంది. వ్యాధిని కలిగించే సూక్ష్మజీవులతో పోరాడటానికి సహాయపడుతుంది. పిల్లలు అనేక వ్యాధులకు గురవుతారు. బాల్యంలో రోగనిరోధకత బలమైన రక్షణ ప్రతిస్పందన, సమర్థత, రక్షణ వ్యవధిని అందిస్తుంది.

### టీకాల విషయంలో వీటిని గుర్తుంచుకోండి:

- మీ శిశువైద్యునితో రోగనిరోధకత షెడ్యూల్ గురించి తెలుసుకోని వాటి గురించి చర్చించండి
- మునుపటి టీకాల రికార్డును డాక్టరుకు చూపించండి.
- మునుపటి టీకా దుష్ప్రభావాల గురించి చెప్పండి
- పిల్లల గురించి ముందుగా ఉన్న ఏవైనా వైద్య పరిస్థితులను తెలియజేయండి
- టీకాలు వేయడానికి ముందు పిల్లవాడు ఆరోగ్యంగా ఉన్నాడా లేదా పరీక్షించండి.
- నొప్పిని తగ్గించడానికి ఇంజెక్షన్ సైట్‌పై గట్టిగా నొక్కండి.
- టీకా నుండి ఏవైనా దుష్ప్రభావాల కోసం చెక్ చేయండి.

### టీకా విషయంలో ఇలా చేయకూడదు:

- టీకాలు వేయించే విషయంలో తల్లిదండ్రులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. అర్హత ఉన్న వైద్యుడి దగ్గర మాత్రమే టీకాలు వేయించాలి.
- టీకా షెడ్యూల్‌ను మిస్ చేయవద్దు
- ఇంజెక్షన్ సైట్‌ను తీవ్రంగా రుద్దవద్దు
- టీకాకు ముందు డాక్టర్ సూచించని మందులు, యాంటీబయాటిక్స్ ఇవ్వవద్దు.





# హార్ట్ అటాక్‌కి ప్రధాన కారణాలివే..

## వీటికి దూరంగా ఉన్నారంటే మీ చిట్టి గుండె సురక్షితం..

ప్రస్తుత కాలంలో మానవాళిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యలలో గుండెపోటు ప్రథమ స్థానంలో ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఈ రోజుల్లో మనం పాటిస్తున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలి నేపథ్యంలో గుండె సంబంధిత సమస్యలు అనేవి సర్వసాధారణమని నిపుణులు.. ప్రస్తుత కాలంలో మానవాళిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యలలో గుండెపోటు ప్రథమ స్థానంలో ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఈ రోజుల్లో మనం పాటిస్తున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలి నేపథ్యంలో గుండె సంబంధిత సమస్యలు అనేవి సర్వసాధారణమని నిపుణులు పేర్కొంటున్నారు. ఇంకా గుండెపోటు ప్రాణాంతకమని అయితే దాని నుంచి తప్పించుకోవడం చాలా తేలిక అని వారు సూచిస్తున్నారు. అయితే అంతకంటే ముందు గుండెపోటుకు కారణాలేమిటో తెలుసుకుని, దానికి మూలమైన కారకాలకు దూరంగా ఉంటే చాలని చెబుతున్నారు. ఈ క్రమంలో గుండెపోటుకు కారణాలేమిటో ఇప్పుడు తెలుసుకుందా..

### గుండెపోటుకు కారణాలు

**హైబీపీ:** గుండెపోటు వంటి హృదయ సంబంధిత సమస్యలకు అధిక రక్తపోటు ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు. రక్త నాళాల్లో ప్రవహించే రక్తం ఒత్తిడి చాలా ఎక్కువగా ఉన్నప్పుడు గుండె పోటు వస్తుంది. అలాగే ఈ విధమైన రక్తపోటు గుండె ఆరోగ్యంతో పాటు కిడ్నీలు, బ్రెయిన్, కాలేయం వంటి ఇతర అవయవాల పనితీరు, ఆరోగ్యాన్నికూడా ప్రభావితం చేస్తుంది. ఈ నేపథ్యంలో రక్తపోటుకు కారణమయ్యే ఆహారాలకు దూరంగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. **జీవనశైలి:** శారీరక శ్రమ లేకపోవడం, ఎక్కువ సమయం కూర్చొని పనిచేయడం వంటి జీవనశైలి అలవాట్ల కారణంగా కూడా గుండెపోటు సంభవించే ప్రమాదం ఉందని కార్డియాలజిస్ట్‌లు పేర్కొంటున్నారు. ఈ మేరకు ప్రతిరోజు భోజనం తర్వాత కనీసం 10 నిముషాలు లేదా 400 మీటర్లు అయినా నడవడం మంచిదని వారు సూచిస్తున్నారు.

### ప్రకృతి సంరక్షణ కోసం ప్రధాని మోదీ పిలుపు..

**ఆహారపు అలవాట్లు:** తినే ఆహారమే ప్రధానంగా మన ఆరోగ్యంపై ప్రధానంగా ప్రభావం చూపుతుంది. ఎలా అంటే ఉప్పు, కొవ్వు, చక్కెర ఎక్కువగా ఉన్న ఆహారాలను తినడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి పెరుగుతుంది. ఫలితంగా అది గుండె పోటుకు దారితీస్తుంది. కాబట్టి ఆహారం విషయంలో కూడా జాగ్రత్త వహించాలని నిపుణులు చెబుతున్నారు.

**మద్యపానం:** పరిమితమైన మోతాదులో మద్యం తాగితే ఆరోగ్యానికే ప్రయోజనం, కానీ మితిమీరితే ప్రాణాలకే ప్రమాదమని వైద్య నిపుణులు చెబుతున్నారు. గుండెపోటుకు కూడా అధిక మోతాదులో మద్యం తాగడమే కారణమని వారు అంటున్నారు.

**ధూమపానం:** పొగ తాగడం ఆరోగ్యానికి ఏ మాత్రం మంచిది కాదు.

ఎందుకంటే సిగరెట్లు, పొగాకు నుంచి వచ్చే పొగ రక్తనాళాల్లో ఫలకం ఏర్పడేలా చేసి గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతాయి. కాబట్టి పొగ తాగకపోవడమే మీ గుండెకు, ఆరోగ్యానికి శ్రేయస్కరం.

## మారుతీ హ్యుండాయ్ అంతంతే.. అదరగొట్టిన మహీంద్రా..

# పండుగల సీజన్‌లో కార్ల సేల్స్ ఇలా..



అక్టోబర్ నెలలో కార్ల విక్రయాలు అంతంత మాత్రంగానే సాగాయి. మారుతి సుజుకి మినహా మిగతా సంస్థల కార్ల సేల్స్ పర్వాలేదనిపించాయి. బతుకమ్మ, నవరాత్రి ఉత్సవాలు, విజయదశమి, దీపావళి పండుగల నేపథ్యంలో కార్ల విక్రయాలు పుంజుకుంటాయని ఆటోమొబైల్ కంపెనీలు పెట్టుకున్న ఆశలు అడియాసలయ్యాయి.
ఆటోమొబైల్ దిగ్గజాలు మారుతి సుజుకి కార్ల విక్రయాలు 2023తో పోలిస్తే గత నెలలో ఐదు శాతం తగ్గితే, హ్యుండాయ్ సేల్స్ స్వల్పంగా పెరిగాయి. 2023 అక్టోబర్ నెలలో 1,68,047 కార్లు విక్రయించిన మారుతి సుజుకి గత నెలలో 1,59,591 యూనిట్లకు పరిమితమైంది. విదేశాలకు ఎగుమతులతో కలుపుకుని 2,06,434 కార్లు విక్రయించామని మారుతి సుజుకి తెలిపింది.
గత నెల కార్ల విక్రయాల్లో నాలుగు శాతం వృద్ధి సాధించామని వెల్లడించింది. మినీ సెగ్మెంట్ లో ఆల్టో, ఎస్-ప్రెస్సో మోడల్ కార్ల విక్రయాలు 14,568 నుంచి 10,687 యూనిట్లకు పడిపోయాయి. ఇక కంపాక్ట్ కార్లు బాలెనో, సెలేరియో, డిజైర్, ఇగ్నీస్, స్విఫ్ట్, టూర్ ఎస్, వ్యాగన్‌ఆర్ వంటి కార్ల విక్రయాలూ 80,662 నుంచి 65,948 యూనిట్లతో సరిపెట్టుకున్నది.
మరోవైపు యుటిలిటీ వెహికల్స్ %-% బ్రెజా, గ్రాండ్ విటారా, ఎర్టిగా, ఎక్స్ఎల్6 కార్లు మాత్రం 59,147 యూనిట్ల నుంచి 70,644 యూనిట్లకు పెంచుకున్నది మారుతి సుజుకి.
హ్యుండాయ్ గతేడాది 55,128 కార్లు విక్రయిస్తే గత నెలలో 55,568 యూనిట్లు అమ్ముడయ్యాయి. ఫెస్టివ్ సీజన్ లో తమ ఎస్ యూవీ పోర్ట్ ఫోలియో కార్లకు మంచి గిరాకీ ఏర్పడిందని హ్యుండాయ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ తరుణ్ గార్గ్ తెలిపారు.
హ్యుండాయ్ క్రెటా కార్లు 17,497 యూనిట్లతోపాటు ఎస్‌యూవీ కార్లు 37,902 యూనిట్లు విక్రయించామని, ఒక నెలలో ఇదే గరిష్టం అని అన్నారు. హ్యుండాయ్ కార్లలో 68 శాతం ఎస్‌యూవీలే ఉండటం ఆసక్తికర పరిణామం.
ఇక దేశీయ ఆటోమొబైల్ దిగ్గజం మహీంద్రా అండ్ మహీంద్రా విక్రయాలు 25 శాతం పుంజుకున్నది. 2023 అక్టోబర్ నెలతో పోలిస్తే 43,708 కార్ల నుంచి గత నెలలో 54,504 యుటిలిటీ వెహికల్స్ విక్రయించినట్లు మహీంద్రా అండ్ మహీంద్రా ఆటోమోటివ్ డివిజన్ ప్రెసిడెంట్ విజయ్ నక్రా తెలిపారు. మొత్తం కార్ల విక్రయాలు 96,648 యూనిట్లలో ఎస్ యూవీ కార్ల విక్రయాలు 54,504 కార్లు ఉన్నాయి.
ఇది 25 శాతం ఎక్కువ. ఫెస్టివ్ సీజన్ లో తొలి 60 నిమిషాల్లో 5-డోర్ ఆఫ్ రోడ్ ఎస్‌యూవీ థార్ రాక్స్ 1.7 లక్షల బుకింగ్స్ నమోదు కావడం పాజిటివ్ సంకేతం అని విజయ్ నక్రా పేర్కొన్నారు.
ఒక మరో దేశీయ కార్ల తయారీ సంస్థ టాటా మోటార్స్ సేల్స్ మాత్రం 48,337 యూనిట్ల నుంచి 48,131 యూనిట్లకు పడిపోయింది. టయోటా కిర్లోస్కర్ కార్ల విక్రయాలు 20,542 నుంచి 28,138 యూనిట్లకు పెంచుకున్నది.
జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్స్ సేల్స్ 31 శాతం పెరిగాయి. ద్విచక్ర వాహనాల్లో రాయల్ ఎన్ ఫీల్డ్ ఫెస్టివ్ సీజన్ నేపథ్యంలో గత నెలలో లక్ష పై చిలుకు మోటారు సైకిళ్ల విక్రయంతో సరికొత్త రికార్డు నెలకొల్పింది.

# వ్యాపారం

## పాజిటివ్‌గా మూరత్ ట్రేడింగ్..

## గతేడాది ఇన్వెస్టర్ల సంపద ఎంత పెరిగిందంటే..?!




సంవత్ 2081 స్పెషల్ మూరత్ ట్రేడింగ్ లాభాలతో ముగిసింది. ప్రతియేటా దీపావళి మరుసటి రోజు మాదిరిగానే శుక్రవారం సాయంత్రం ఆరు గంటల నుంచి ఏడు గంటల వరకూ బీఎస్ఈ, ఎన్ఎస్ఈ మూరత్ ట్రేడింగ్ నిర్వహించాయి. ఈ ట్రేడింగ్ లో బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 335.06 పాయింట్ల లబ్ధితో 79,724.12 పాయింట్ల వద్ద స్థిర పడింది.
ఇంట్రా ట్రేడింగ్ లో బీఎస్ఈ సెన్సెక్స్ 80,023.75 పాయింట్ల నుంచి 79,655.55 పాయింట్ల మధ్య ట్రేడయింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 99 పాయింట్లు పుంజుకుని 24,304.35 పాయింట్ల వరకూ దూసుకెళ్లింది. నిఫ్టీ -50లోని 42 స్టాక్స్ లాభాలతో ముగిస్తే ఎనిమిది స్టాక్స్ నష్టాలతో సరి పెట్టుకున్నాయి.
బీఎస్ఈ సెన్సెక్స్‌లో మహీంద్రా అండ్ మహీంద్రా 3.29 శాతం, అదానీ పోర్ట్స్ 1.26 శాతం, టాటా మోటార్స్ 1.14 శాతం, యాక్సిస్ బ్యాంక్ 0.92 శాతం లాభ పడ్డాయి. ఇంకా నెస్లే, ఎన్టీపీసీ, రిలయన్స్, ఐటీసీ, టైటాన్, కొటక్ మహీంద్రా బ్యాంక్, ఇన్ఫోసిస్, టీసీఎస్ లాభాలతో ముగిశాయి. హెచ్ సీఎల్ టెక్, టెక్ మహీంద్రా, ఐసీఐసీఐ స్టాక్స్ నష్టాలతో ముగిశాయి. బీఎస్ఈ మిడ్ క్యాప్ 0.69 శాతం, స్మాల్ క్యాప్ 1.16 శాతం లబ్ధి పొందాయి. బీఎస్ఈలో ఆటో ఇండెక్స్ 1.15 శాతం, కన్జ్యూమర్ డిస్క్రిషనరీ 1.10 శాతం, ఆయిల్ అండ్ గ్యాస్ 0.91 శాతం లాభ పడ్డాయి.
గురువారం ముగిసిన సంవత్ 2080లో బీఎస్ఈ సెన్సెక్స్ 14,484.38 పాయింట్లు, ఎన్ఎస్ఈ నిఫ్టీ 4,780 పాయింట్లు పుంజుకున్నాయి.
ఏడాది కాలంలో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల్లో ఇన్వెస్టర్ల సంపద రూ.124.42 లక్షల కోట్లు పెరిగి రూ.4,44,71,429.92 కోట్ల (5.29 లక్షల కోట్ల డాలర్లు) కు పెరిగింది. దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు గురువారం రూ.5,813.30 కోట్ల విలువైన షేర్లు విక్రయించారు.

# కోచ్‌గా మెస్సీ.. ఆనవాయితీ కొనసాగిస్తాడా..?



ఏ ఆటలో అయినా వీడ్కోలు అనంతరం చాలామంది ఆటగాళ్లు కోచ్‌గా అవతారం ఎత్తుతారు. జాతీయ జట్టుకు లేదా ఇతర దేశాల జట్లుకు కోచ్‌గా సేవలందిస్తూ తమ అనుభవాన్ని యువకులతో పంచుకుంటారు. ఆయా జట్ల విజయాలను చూసి తామే గెలిచినంతగా సంబురపడిపోతారు. క్రికెట్, టెన్నిస్, ఫుట్‌బాల్ .. ఇలా ప్రతి ఆటలో దిగ్గజ ఆటగాళ్ల సెకండ్ ఇన్నింగ్స్ దాదాపు ఇలానే ఉంటుంది. ఫుట్‌బాల్ లెజెండ్ లియోనల్ మెస్సీ సైతం రిటైర్మెంట్ తర్వాత కోచ్ అవతారం ఎత్తడం పక్కా అంటున్నారు కొందరు. అయితే.. మెస్సీ మాత్రం అందరిలా తాను కోచ్ అవ్వను అంటూ పెద్ద షాకిచ్చాడు.
ప్రస్తుతం ప్రపంచ ఫుట్‌బాల్‌లో మేరునగధీరుడిగా పేరొందిన మెస్సీ ఇటలీకి చెందిన స్పోర్ట్స్ జర్నలిస్ట్ ఫాబ్రిజియో రొమనో తో మాట్లాడాడు. మాటల మధ్యలో ఫాబ్రిజియో వీడ్కోలు అనంతరం మీరు కోచ్ అవుతారా? అని మెస్సీని అడిగాడు. అందుకు స్టార్ ఫుట్‌బాలర్ ఆసక్తికర సమాధానం చెప్పాడు. 'రిటైర్మెంట్ తర్వాత కోచ్ అవ్వడం నాకు ఇష్టం లేదు. వీడ్కోలు పలికాక ఏం చేయాలనే విషయం గురించి నాకు ఇప్పటికైతే ఐడియా లేదు. అయితే.. భవిష్యత్ గురించి ఆందోళన చెందకుండా.. రోజువారీ జీవితాన్ని ఆస్వాదిస్తాను. అందుకని ఫుట్‌బాల్ ఆడడం, సాధన చేయడం, జట్టు సభ్యులతో నవ్వుతూ ఉండడం.. ప్రస్తుతానికి ఇవే నా ప్రాధమ్యాలు' అని మెస్సీ వెల్లడించాడు. నిరుడు సంచలన ప్రదర్శన చేసిన మెస్సీ పలు అవార్డులు కొల్లగొట్టాడు. 'బెస్ట్ ఫిఫా మెన్స్ ఫుట్‌బాలర్' అవార్డుతో పాటు రికార్డు స్థాయిలో ఎనిమిదోసారి 'బాలెన్ డిఓర్' అవార్డును గెలుచుకున్నాడు. ఖతార్‌లో జరిగిన ఫిఫా వరల్డ్ కప్‌లో మెస్సీ అదరగొట్టాడు. లూసెయిల్ స్టేడియంలో జరిగిన ఫైనల్లో షూటౌట్‌లో 4-2తో ఫ్రాన్స్‌ను ఓడించింది. తన మార్క్ కెప్టెన్సీతో రెండోసారి అర్జెంటీనాను ఫైనల్‌కు తీసుకెళ్లాడు. టైటిల్ పోరులో మెస్సీ రెండు గోల్స్‌తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. దాంతో, 36 ఏళ్ల తర్వాత మళ్లీ అర్జెంటీనా ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించింది. ఆ క్షణంతో 35 ఏండ్ల మెస్సీ వరల్డ్ కప్ కల కూడా నెరవేరింది. మెగా టోర్నీ అనంతరం మెస్సీ పారిస్ సెయింట్ జర్మనీని వీడి మియామి క్లబ్‌తో ఒప్పందం కుదుర్చుకున్నాడు.

# క్రీడలు

## టెస్టు గదకోసం కాచుకున్న శ్రీలంక, ఆస్ట్రేలియా.. టెస్టు సిరీస్ ఎప్పుడంటే..?





ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ రేసులో ఉన్న శ్రీలంక, ఆస్ట్రేలియాల మధ్య కీలకమైన టెస్ట్ సిరీస్ జరుగనుంది. వచ్చే ఏడాది లంక పర్యటనలో ఆసీస్ రెండు టెస్టులతో పాట ఒక వన్డే ఆడనుంది. ప్రస్తుతం డబ్ల్యూటీసీ 2023-25 పాయింట్ల పట్టికలో వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్న ఆస్ట్రేలియా, శ్రీలంకలకు ఇది చాలా ముఖ్యమైన సిరీస్. అందుకని శ్రీలంక బోర్డు శుక్రవారం సిరీస్ షెడ్యూల్ విడుదల చేసింది.
రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా ప్యాట్ కమిన్స్ సారథ్యంలోని ఆస్ట్రేలియాను ధనంజయ డిసిల్వా నేతృత్వంలోని లంక ఢీ కొట్టనుంది. ఇరుజట్ల మధ్య గాలే వేదిగా జనవరి 29వ తేదీన తొలి మ్యాచ్ జరుగనుంది.
అనంతరం అదే మైదానంలో ఫిబ్రవరి 6వ తేదీన ఆసీస్, లంక జట్లు రెండో టెస్టులో ఢీకొట్టనున్నాయి. టెస్టు సిరీస్ ముగిశాక ఫిబ్రవరి 13న ఏకైక వన్డే నిర్వహించనున్నారు. మొన్నటిదాకా డబ్ల్యూటీసీ పట్టికలో వెనకబడిన శ్రీలంక అనూహ్యంగా మూడో స్థానానికి దూసుకొచ్చింది. స్వదేశంలో న్యూజిలాండ్‌ను 2-0తో వైట్‌వాష్ చేసి పోటీలో నిలిచింది. ఇక మొదటి నుంచి రెండో స్థానంలో ఉన్న ఆసీస్ వరుసగా రెండోసారి ఫైనల్‌పై గురి పెట్టింది. భారత జట్టుతో జరగనున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కమిన్స్ సేన చెలరేగితే మళ్లీ టెస్టు గద పోరులో ఆస్ట్రేలియా ఆడడం ఖాయం. ఒకవేళ కంగారు జట్టు చేతిలో లంక ఓడితే.. నాలుగో స్థానంలో ఉన్న దక్షిణాఫ్రికాకు చాన్స్ ఉంటుంది.

### నాలుగు గెలిచి.. ఒక్కటి డ్రా

స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో టెస్టు సిరీస్ కోల్పోయిన భారత జట్టు హ్యాట్రిక్ ఫైనల్ అవకాశాల్ని సంక్లిష్టం చేసుకుంది. ప్రస్తుత పరిస్థితుల్లో రోహిత్ సేన డబ్ల్యూటీసీ ఫైనల్ చేరాలంటే ఆఖరిదైన ముంబై టెస్టులో కివీస్‌ను చిత్తు చేయాలి. అదీ కాకుండా నవంబర్‌లో ఆస్ట్రేలియా గడ్డమీద జరుగబోయే ఐదు మ్యాచ్‌ల బోర్డర్ %-% గవాస్కర్ ట్రోఫీలో జయకేతనం ఎగురువేయాలి. లేదంటే.. ముంబై టెస్టుతో కలిపి కనీసం నాలుగు మ్యాచులు గెలిచి.. ఒక్కటి డ్రా చేసుకోవాలి. అప్పుడే ఫైనల్ అవకాశాలు మెరుగుపడుతాయి.



## వయసును మరిపించి.. దీర్ఘాయువుకు బాటలు పరిచి..!

శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, పోషకాల గనిగా పేరొందిన మష్రూమ్స్ ఆరోగ్యానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. మష్రూమ్స్‌లో ఔషధ గుణాలు పుష్కలంగా లభిస్తుండటంతో ఇవి ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన ఆహారంగా పేరొందాయి. వయసు మీదపడటం ద్వారా వచ్చే లక్షణాలను దీటుగా నిలువరించి వృద్ధాప్యాన్ని జాప్యం చేయడంలో మష్రూమ్స్ కీలకంగా పనిచేస్తాయని చెబుతున్నారు.ఏజింగ్‌కు అడ్డుకట్ట వేసి ఆరోగ్యానికి మేలు చేకూర్చే యాంటీఆక్సిడెంట్స్ వీటిలో లభిస్తాయి. వీటిని తరచూ తీసుకుంటే దీర్ఘాయువు చేకూరడంతో పాటు ఆరోగ్యంగా వయసు మీరే ప్రక్రియకు తోడ్పాటు అందిస్తాయి. రీషి మష్రూమ్స్ అనే వెరైటీ పుట్టగొడుగులు ఆరోగ్యం, దీర్ఘాయువును అందిస్తుంది. అందుకే వీటిని దశాబ్ధాలుగా చైనా వైద్య ప్రక్రియల్లో వినియోగిస్తున్నారు.మష్రూమ్స్‌లో దీర్ఘాయువును ప్రేరేపించే ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని, వాపు ప్రక్రియను నివారిస్తాయని 2021లో న్యూట్రిషన్ జర్నల్‌లో ప్రచురితమైన పరిశోధన వెల్లడించింది. మష్రూమ్స్ బీపీని తగ్గించడంతో పాటు మధుమేహ నియంత్రణ, కొవ్వును తగ్గించడం, మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, ప్రేవుల ఆరోగ్యాన్ని కాపాడటం వంటి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలకు ఉపకరిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

# చిన్న పిల్లల్లో ఇమ్యూనిటీ పెరగాలంటే ఏం చేయాలి?

పెద్దలైనా, పిల్లలైనా వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే రోగ నిరోధక శక్తి మెరుగ్గా ఉండాలి. అప్పుడే ఇన్ఫెక్షన్లకు దూరంగా ఉంటారు. అయితే, పసిపిల్లలకు ఇమ్యూన్ సెల్స్ తల్లి పాల ద్వారా వస్తాయి. అలాగే, వయసుకు తగిన వ్యాక్సిన్లు వేయిస్తుంటే, చాలా రకాల ఇన్ఫెక్షన్ల నుంచి పిల్లలను కాపాడుకోవచ్చు. అలాగే పోషకాహారం అందించడం ద్వారా కూడా ఇమ్యూనిటీ పెరుగుతుంది. తల్లి పాలలోని కొలోస్ట్రమ్ పిల్లల్లో ఇమ్యూనిటీని పెంచుతుంది. పుట్టినప్పటి నుంచీ కనీసం ఆరు నెలలపాటు తల్లి పాలు తాగితే వాళ్ల రోగ నిరోధక వ్యవస్థ బలంగా ఉంటుందని ఎన్నో అధ్యయనాలు చెప్తున్నాయి.ఖనిజ లవణాలన్నిటిలోకి జింక్ పిల్లల ఇమ్యూనిటీ సిస్టమ్‌పై ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. ఇది బీన్స్, నట్స్ వంటి ప్రొటీన్ ఫుడ్స్‌లో పుష్కలం.తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరల్లోని యాంటీ ఆక్సిడెంట్స్ కణాలను పాడవకుండా కాపాడుతాయి. వ్యాధుల బారినుంచి రక్షిస్తాయి. బెర్రీస్, బ్రొకోలీ, పాలకూర, ఆవాల ఆకులు (మస్టర్డ్ లీవ్స్) మొదలైన వాటిలో యాంటీ ఆక్సిడెంట్స్ చాలా ఉంటాయి.గట్ హెల్త్ కూడా చాలా ముఖ్యం. జీర్ణ వ్యవస్థ పనితీరు బాగుంటేనే ఇన్ఫెక్షన్లు రాకుండా ఉంటాయి. శరీరంలో మంచి బ్యాక్టీరియా పెరగాలన్నా, పేగు మార్గాలు దృఢంగా ఉండాలన్నా ప్రోబయాటిక్స్ పుష్కలంగా ఉండే ఆహారం పిల్లలకు ఇవ్వాలి. రోజూ పెరుగుతోపాటు ఒక పండు కచ్చితంగా పెట్టాలి. కొంచెం పెద్ద పిల్లలైతే పెరుగులో క్యారెట్, కీరా తరుగు వేసి ఇస్తే ఇష్టంగా తింటారు. పిల్లలకు రోజూ 10 నుంచి 14 గంటల నిద్ర అవసరం. అది కూడా మధ్యలో ఎలాంటి ఆటంకం లేకుండా



ఉండాలి. రాత్రి నిద్ర పుచ్చే ముందు గోరు వెచ్చని నీళ్లతో స్నానం చేయించడం, లైట్‌గా మసాజ్ చేయడం, కొంతసేపు పుస్తకం చదివించడం వంటివి చేయాలి. సరిపడా నిద్రపోయే పిల్లలు అంత త్వరగా ఇన్ఫెక్షన్ల బారిన పడరు. యాంటీ బయాటిక్స్ త్వరగా పని చేస్తాయన్న మాట నిజమే. అయినా సరే, వాటికి దూరంగా ఉండాలి. ఎందుకంటే, అవి శరీరంలోని మంచి బ్యాక్టీరియాను పూర్తిగా తొలగిస్తాయి. దానివల్ల పిల్లల్లో రోగ నిరోధక శక్తి తగ్గుతుంది.

# నైట్ షిఫ్ట్ చేస్తున్నారా? ఆరోగ్యం కోసం కచ్చితంగా పాటించాల్సిన రూల్స్ ఇవే!!



**చాలామంది ఐటీ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు రాత్రిళ్లు పని చేస్తూ ఉంటారు. ఇక నైట్ షిఫ్ట్ డ్యూటీ చేసే వాళ్ళు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంటుంది. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు ఏం చేయాలి? ఏం చేయకూడదు? ఇప్పుడు తెలుసుకుందాం. నైట్ షిఫ్ట్ డ్యూటీ చేసే వాళ్ళు నిద్ర ఆపుకోవటానికి ఏది పడితే అది తినటం, తాగటం చేస్తుంటారు. కానీ అది మంచిది కాదు. అర్ధరాత్రి దాటిన తర్వాత నిద్ర వస్తుందని కాఫీలు, టీలు తాగకూడదు . దీంతో ఉదయం నిద్ర పోవడానికి చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంటుంది. అంతేకాదు అనేక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు శరీరం డీహైడ్రేట్ కాకుండా నీరు ఎక్కువగా తాగాలి . మజ్జిగ, జావా ఇలాంటివి తీసుకోవాలి. దీంతో శరీరం అలసి పోకుండా ఉంటుంది. నైట్ డ్యూటీ చేసే వాళ్ళు రాత్రివేళ మసాలాలు, కొవ్వు అధికంగా ఉండే ఆహారాలు, కార్బోహైడ్రేడ్స్ ఎక్కువగా ఉండే ఆహారాలు తినకూడదు. ఒకవేళ రాత్రి సమయంలో తినాలి అనుకుంటే డ్రై ఫ్రూట్స్, ఫ్రూట్స్, సలాడ్స్ వంటివి తీసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.**

హరిహర వీరమల్లు షూటింగ్ లో భారీ అగ్నిప్రమాదం...

ఉదయం, సాయంత్రం కాసేపైనా వ్యాయామం యోగా వంటివి చేస్తే శారీరక, మానసిక సమస్యలు వచ్చే అవకాశం ఉండదు.మద్యపానం అస్సలు మంచిది కాదు. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు మద్యం సేవిస్తే పని సరిగా చేయలేక ఒత్తిడితో ఇబ్బంది పడతారు.కాబట్టి జాగ్రత్త. ప్రతిరోజూ కాసేపు ఎండ తగిలేలా చూసుకోవాలి. శరీరానికి ఎండ తగలకుండా ఉంటే ఆరోగ్యం పాడవుతుంది. ఇక నైట్ డ్యూటీ చేసే వాళ్ళు నిద్రపోయే సమయాన్ని విభజించుకోవాలి. వాళ్ళు నిద్ర పోవాలి ఉదయం పూట నాలుగు గంటలు, మళ్లీ డ్యూటీ సమయానికి ముందు మరో రెండు మూడు గంటలు నిద్ర పోవాలి. నిద్ర పోవడానికి వీలుగా ఇంట్లో బెడ్ రూమ్ సిద్ధం చేసుకొని, కుటుంబ సభ్యులకు సహకరించవలసిందిగా ముందే చెప్పి పెట్టుకోవాలి. నిద్ర సమయంలో సెల్ ఫోన్ మ్యూట్ పెట్టుకుంటే మంచిది. రాత్రివేళ డ్యూటీ చేసే వాళ్ళు ఇంట్లో పనులు చేయడానికి కూడా నిర్దిష్టమైన సమయాన్ని కేటాయించుకోవాలి. పక్కాగా షెడ్యూల్ చేసుకోవాలి.మధుమేహం, హైబీపీ ఉన్నవారు ఆరోగ్య విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. వైద్యుల సలహా మేరకు మందులు వేసుకోవాలి. శరీరంలో ఏ చిన్న మార్పు కనిపించినా వైద్యుల్ని సంప్రదించి వైద్యుల సూచన ప్రకారం మందులు వాడాలి.

# సైనసైటిస్‌కు స్వస్తి




**వాన చినుకులకు కొందరు మురిసిపోతారు. కానీ మరికొందరు భయపడతారు. వర్షంలో తడిస్తే ఆరోగ్య సమస్యలు ఎక్కడ వస్తాయోనని వారి బాధ. చలికి.. చల్లగాలికి.. వర్షానికి అలా వేధించే సమస్యే సైనసైటిస్. చూడడానికి చిన్న సమస్యగానే కనిపించినా ఇది ప్రమాదకరమైంది. దీనినెలా గుర్తించాలి? చికిత్స ఏంటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? తెలుసుకొని సైనస్‌కు స్వస్తి పలుకుదాం.ఆధునిక జీవనశైలి సైనసైటిస్ సమస్యను తీవ్రతరం చేస్తున్నది. ప్రతి పదిమందిలో ఐదుగురు సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. వ్యాధి నిరోధక శక్తి లోపించడం కూడా దీనికి కారణం అవుతున్నది. వాతావరణంలో మార్పులు వస్తే కొందరు ఎక్కడ తమకు సైనసైటిస్ సమస్య వస్తుందేమోనని భయపడుతున్నారని చెప్తున్నారు సౌత్ కొరియాలోని యూనివర్సిటీ ఆఫ్ ఉల్సాన్ నిపుణులు. జీవనశైలి మార్చుకుంటే ఈ సమస్యను ప్రారంభంలోనే అధిగమించవచ్చు అని చెప్తున్నారు.**



సైనసైటిస్ అంటే?: కపాలంలో గాలితో నిండిన కుహరాన్ని సైనస్ అంటారు. మ్యూకస్ మెంబ్రేన్ అనే మెత్తటి పొరతో సైనస్ కప్పబడి పలుచటి ద్రవపదార్థాన్ని తయారుచేస్తుంది. ఇది మనం ఊపిరి పీల్చినప్పుడు శరీరంలోకి ప్రవేశించిన గాలికి సరైన ఉష్ణోగ్రత, తేమ కల్పిస్తుంది. కపాలంలోని ఎముకల్లో గాలి ఉండడం వల్ల వాటి బరువు తగ్గించడంలో క్రియాశీలకంగా పనిచేస్తుంది. అంతేకాదు.. మనం మాట్లాడినప్పుడు శబ్దం రావడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. కొన్నిసార్లు ఎలాంటి పొర అడ్డులేకుండా సైనస్ నేరుగా ముక్కు రంధ్రంలోకి తెరుచుకుంటుంది. ఆ సమయంలో స్రవించిన స్రావాలు వాటి మార్గంలో అడ్డుపడటం వల్ల శ్వాస సమస్యలు ఏర్పడుతాయి. దీనినే సైనసైటిస్ అంటారు.

**లక్షణాలు** : తలనొప్పి, ముక్కు దిబ్బడ, నీరు కారడం, దగ్గు, జలుబు సైనసైటిస్ లక్షణాలు. వాతావరణం మారినప్పుడల్లా వైరస్, బాక్టీరియా, ఇన్ఫెక్షన్ల వల్ల సైనసైటిస్ వస్తుంటుంది.

ఎన్ని రకాలు? : సింపుల్‌గా చెప్పాలంటే కళ్లు, ముక్కు, పక్కభాగం ఎముకల్లో ఉండే సన్నని గాలితో నిండిన సైనస్ భాగం ఇన్ఫెక్షన్లతో వాచిపోవడాన్ని సైనసైటిస్ అంటారు. దీనిలో ఫ్రాంటల్, పారానాసల్, ఎత్మియిటల్, యాగ్జిలరీ, స్ఫినాయిడల్ వంటి రకాలు ఉన్నాయి. కానీ ముఖ్యంగా వీటిని మూడు రకాలుగా చెప్తారు. ఒక్కో దశలో ఒక్కో రకమైన తీవ్రతతో ఉంటుంది.

1. **అక్యూట్ సైనసైటిస్**
2. **సబ్ అక్యూట్ సైనసైటిస్**
3. **క్రానిక్ సైనసైటిస్**

అక్యూట్ సైనసైటిస్ వారం రోజులుంటుంది. సబ్ అక్యూట్ 4-8 వారాలుంటుంది. క్రానిక్‌ను దీర్ఘకాలిక సైనసైటిస్ అంటారు. ఇది 8-10 వారాలు బాధిస్తుంది. ఇండియాలో కన్నా అమెరికాలో సైనసైటిస్ సమస్యలు ఎక్కువ అని సర్వేలు చెప్తున్నాయి. 2.4 లక్షల మంది అమెరికన్లు సైనసైటిస్‌తో బాధపడుతున్నారట. వ్యాధిని తేలికగా తీసుకోవడమే వ్యాధి తీవ్రతకు కారణంగా చెప్పుకోవచ్చు. ఆపరేషన్ చేసినా కూడా సరైన జీవనశైలి లేకపోతే ఈ సమస్య మళ్లీ వచ్చే ప్రమాదం ఉంది.

ఎలాంటి సమస్యలు?: సైనసైటిస్ వల్ల సైనస్ భాగంలో తీవ్రమైన ఒత్తిడి, నొప్పి కలుగుతాయి. చీముతో కూడిన స్రావాలు ముక్కు నుంచి బయటకు వస్తాయి. ముక్కు దిబ్బడగా ఉంటుంది. ముక్కులో ఇన్ఫెక్షన్లు మొదలవుతాయి. కొన్నిసార్లు సూక్ష్మజీవులు ఎక్కువగా ఉన్న నీళ్లలో ఈత కొట్టడం వల్ల అవి సైనస్‌లోకి ప్రవేశించి వ్యాధిని కలిగిస్తాయి. స్విమ్మింగ్ పూల్స్‌లో క్లోరిన్ ఎక్కువగా ఉంటే కూడా ఆ గాలి ముక్కు రంధ్రాల ద్వారా సైనస్‌లోకి చేరి మ్యూకస్ మెంబ్రేన్ వాచిపోతుంది. దంతాలలో వచ్చే ఇన్‌ఫెక్షన్ వల్ల కూడా సైనస్ సమస్యలు వస్తాయి. దీర్ఘకాలికంగా సైనసైటిస్ వ్యాధితో బాధపడే వారు కనురెప్పల వాపు, కనుగుడ్లు పక్కకు జరిగి ఉండటం, కన్ను నరం దెబ్బతిన్నపుడు చూపు కోల్పోవడం, వాసన తెలియక పోవడం, తరచూ జ్వరం రావడం, ఎదుగుదల లోపాలు వంటి సమస్యలు వస్తాయి.

ఇతర సమస్యలూ కారణమే: వేరే ఇతర ఆరోగ్య సమస్యలు ఉంటే వాటి వల్ల కూడా సైనసైటిస్ సోకుతుంది. పుష్టికరమైన ఆహారం తీసుకోకపోవడం, చికెన్ పాక్స్, కోరింత దగ్గు, డయాబెటీస్ సమస్యలు ఉన్నట్లయితే సైనసైటిస్ వస్తుంది. చాలా కేసుల్లో సైనసైటిస్ వైరల్ ఇన్‌ఫెక్షన్‌గా మారుతుంది. తర్వాత బాక్టీరియా చేరి సైనస్ సమస్యగా మారుతుంది. ఈ హానికర సూక్ష్మజీవుల్లో స్ట్రెప్టోకోకస్ న్యుమోనియా, హీమోఫిలస్ ఇన్‌ఫ్లూయెంజా, స్టెఫైలోకోకస్ ఆర్‌ఈయస్ వంటి వాటివల్ల కూడా సైనసైటిస్ సమస్య వస్తుంది. మ్యూకోసల్ మెంబ్రేన్, సైనస్ ఎముకల మీద కూడా ప్రభావం వల్ల.. దంతాలకు ఉన్న అంటు సైనస్‌లకు వ్యాపించడం వల్ల సైనసైటిస్ సమస్య వస్తుంది.వ్యాధి నిర్ధారణ: ముఖం భారంగా ఉండటం, తలనొప్పి, గొంతులోకి ద్రవం కారటం, చెవిలో చీము పట్టడం, కోపం, మానసిక స్థైర్యం కోల్పోవటం, అలసట, విసుగు, పనిపై శ్రద్ధ లేకపోవటం వంటి లక్షణాలు వరుస క్రమంలో ఉంటే సైనసైటిస్‌గా గుర్తించాలి. దీనిని సీటీ స్కానింగ్, ఎక్స్‌రే ద్వారా నిర్ధారిస్తారు.

**కారణమేంటి?**

సైనస్‌లో సరైన వెంటిలేషన్ లేకపోవడం ముఖ్య కారణం. సాధారణంగా సైనస్‌లో మ్యూకస్ ద్రవాలు సీలియరీ మూమెంట్ వల్ల ఆస్టియాను చేరి అక్కడ నుంచి ముక్కు రంధ్రాల్లోకి చేరుతాయి. ఇది జరుగకుండా సైనస్‌లో తయారయ్యే పదార్థాలు నిల్వ ఉండి విధులకు ఆటంకం కలిగిస్తాయి. ముఖ్యంగా నాసికా కవచం, స్ఫుటం నిర్మాణంలో తేడాలు ఏర్పడతాయి. కొందరికి ముక్కులోని ద్రవాల చిక్కదనం వల్ల కూడా ఈ సమస్య వస్తుంది. ఒకసారి సైనసైటిస్ వచ్చి మ్యూకోసా దెబ్బతింటే పదే పదే వచ్చే అవకాశాలు ఉన్నాయి. వాతావరణం తేమగా, చల్లగా ఉన్నప్పుడు వాటి ప్రభావం వల్ల సైనసైటిస్ వస్తుంది.

**చికిత్స:** అమాక్సిసిల్లిన్ లేదా ఆంపిసిల్లీన్ మందులు ఇవ్వవచ్చు. ఓరల్ డ్రిక్సోరాల్, డిమెటాప్ మందులతో కూడా తగ్గుతుంది. స్టీమ్‌ను పీల్చుకొనుట ద్వారా హీట్‌ను కలిగించుట ద్వారా ముక్కు నుంచి స్రావాలు బయటకు రప్పించి ఉపశమనం కలిగించవచ్చు. నాసల్ స్ప్రేలు కొంతవరకు ఉపశమనాన్ని కలిగిస్తాయి. మందులకు తగ్గకపోతే మాత్రం శస్త్రచికిత్స ద్వారా సైనస్‌కు కారణమైన దుర్మాంసాన్ని తొలగించవచ్చు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

- ఎలర్జీ కలిగించే వస్తువులను దూరంగా ఉంచాలి.
- తగిన పోషకాహారం తీసుకోవాలి. వ్యాయామం చేయాలి. తగినంత విశ్రాంతి తీసుకోవాలి. వ్యాధి నిరోధక శక్తి పెంపొందించుకోవాలి.
- శ్వాసకోశ అంటువ్యాధులతో బాధపడుతూ ఉన్న వ్యక్తులకు దూరంగా ఉండాలి.
- శ్వాసకోశ వెలుపలి భాగాల్లో అంటు 7- 10 రోజుల కంటే ఎక్కువ ఉండకుండా చూసుకోవాలి.
- ముక్కు నుండి వచ్చే స్రావాల రంగు మారినా లేదా చెడు వాసన వస్తున్నా డాక్టర్‌ను సంప్రదించాలి.
- టాన్సిలైటిస్‌తో బాదపడుతున్నవారు వెంటనే ఈఎన్‌టీ నిపుణులను సంప్రదించాలి.